# ARTHA SASTHRA & NITI SASHTRA

## M.A. Sanskrit, Semester-II

### PAPER-I

CENTRE FOR DISTANCE EDUCATION



CENTRE FOR DISTANCE EDUCATION
ACHARYA NAGARJUNA UNIVERSITY
NAGARJUNA NAGAR-522510

# ARTHA SASTHRA & NITI SASHTRA

## M.A. Sanskrit, Semester-II

### PAPER-I


**Director**

**Dr.Nagaraju Battu**

M.H.R.M., M.B.A., L.L.M., M.A. (Psy), M.A., (Soc), M.Ed., M.Phil., Ph.D.

Centre for Distance Education

Acharya Nagarjuna University

Nagarjuna Nagar-522510

Phone No.0863-2346208, 0863-2346222,

0863-2346259 (Study Material)

Website: www.anucde.info

e-mail: anucdedirector@gmail.com

Sem-II Paper-I

# శుక్రనీతి సారము

## తెలుగు అనువాదము

అనువాదకులు

డా॥ కండ్లకుంట అళహ సింగరాచార్యులు
M.A., Ph.d.,

సాహితీ సన్మాన సమితి
రిజిష్టర్డు నెం. 91/1988
నల్లగొండ జిల్లా (ఆం.ప్ర.)

110/-

చాలా ప్రస్తావించబడ్డాయి. మహాభారతం ఉద్యోగపర్వంలో విదురనీతి, శాంతి ఆనుశాసనిక పర్వాలలో భీష్ముడు ధర్మరాజుకు చేసిన ధర్మబోధ కూడా అనేక రాజ ధర్మాలను, లోకధర్మాలను ప్రతిపాదించాయి. భర్తృహరి నీతి శతకం వంటివి కేవలం సాంఘిక నీతికి సంబంధించినవి.

**గ్రంథకర్త-అతని కాలము**

ప్రస్తుత శుక్రనీతి సారము శుక్రాచార్యులు స్వయముగా రచించింది కాదని, అందులోని విషయాలను సంగ్రహించి తరువాత మరొకరు రచించారని విమర్శకుల అభిప్రాయం. ఎందుకంటే దీనిలో మొత్తం 2,500ల శ్లోకాలు ఉన్నాయి. శుక్రాచార్యుల మూల గ్రంథంలో వేయి అధ్యాయాలు ఉన్నట్లు భారతంలో స్పష్టంగా ఉన్నది. వేయి అధ్యాయాల గ్రంథంలో 2,500ల శ్లోకాలు ఉండటం సంభవము కాదు కదా! అంతేకాక ప్రస్తుత గ్రంథంలో మహాభారత కాలపు శ్రీకృష్ణుని ప్రసక్తి ఉన్నది. శ్రీకృష్ణుని వంటి కూటనీతి చతురుడైన మరొక రాజు లేడని 'న కూట నీతిరభవ చ్ఛ్రీకృష్ణ సదృశోనృపః' (శుక్రనీతి 5 - 52) అనే శ్లోకంలో చెప్పబడింది. కనుక ఇది నిశ్చయముగా దైత్యగురువు శుక్రాచార్యుని రచన మాత్రం కాదు. అతడు చెప్పిన విషయాలను సంగ్రహంగా ప్రతిపాదించిన మరొకరి రచన అని, ఆ కవి ఎవరో నిశ్చయముగా చెప్పలేమని విమర్శకులు భావించారు.

కృతికర్త విషయంలోవలె గ్రంథరచనా కాలాన్ని గురించి కూడా స్పష్టమైన ప్రమాణాలు లభించటం లేదు. మన ప్రాచీనులకు తమను గూర్చి, తమ కాలాన్ని గూర్చి చెప్పుకోవాలన్న చారిత్రక స్పృహ లేకపోవడమే దీని అసలు కారణం.

ఆధునిక సాహిత్య విమర్శకులు కొందరు దీని రచనాకాలం క్రీ.శ. ఎనిమిదో శతాబ్ది చివరి భాగమని, మరికొందరు 16వ శతాబ్దమని అభిప్రాయపడ్డారు. పై రెండు వాదాల ముఖ్య ఆధారము ఏమనగా ఈ గ్రంథంలో తోపులు, తుపాకీ మందులను గురించిన వర్ణన ఉండటమే. తుపాకీ మందు యూరప్‌లో 13వ శతాబ్దంలో కనిపెట్టారనీ పోర్చుగీసు వారు భారత్‌పై దాడి చేసినప్పుడు క్రీ.శ. 15వ శతాబ్దంలో తోపులను ప్రయోగించారనీ, కనుక ఆ తరువాతి కాలంలో ఎవరో వాటి ప్రస్తావంతో దీన్ని రచించారని వారి అభిప్రాయం. కానీ, ఇది పూర్తిగా భ్రాంతి పూర్వక నిర్ణయము. ఎందుకనగా ఈ విషయంలో కొందరు పాశ్చాత్య ముఖ్యుల అభిప్రాయాలను మనం గమనించాలి.

1. నెపోలియన్ బోనపార్టే "Aid memory to military sciences" అనే గ్రంథంలో ఇలా అన్నాడు. "Gun powder was known to India and China, and was used for the purpose of war many centuries before Christian era".
2. మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గస్టావ్ ఆఫర్ట్ తన "Weapons army organisation and political maxims of the ancient Hindus" అనే గ్రంథంలో ఇలా వ్రాశాడు. (ఈయన ఆంగ్లేయుడు)

1. Explosive powder for discharging projectiles was known in India from the earliest date.
2. Gun powder has been known in China as well as in Hindustan for beyond all period of Investigation.

మన వారిపై చిన్నచూపు, విదేశీయుల మాటలపై ప్రామాణిక బుద్ధి మన లక్షణము కనుక అటువంటివారి నమ్మకం కోసం పై ఆధారాలు చూపించబడ్డాయి. ఈ ఆధారాలు శ్రీ పాద దామోదర సాత్వలేకర్ పండితుడు తమ వాల్మీకి రామాయణ సంపాదక పీఠికలో చూపించారు.

అందువల్ల పై కారణాలతో ఇది 16వ శతాబ్ది రచన కాజాలదని, అంతకు చాలా ప్రాచీన రచన అని మనం విశ్వసించవచ్చును. నిశ్చయముగా ఏ కాలపు రచన అని మాత్రం చెప్పజాలము.

**శుక్రాచార్య ప్రశస్తి**

నీతిశాస్త్ర కర్తలలో శుక్రాచార్యునికి ప్రముఖ స్థానమున్నది. మహాభారతంలో, అమిత ప్రజ్ఞుడు, గొప్ప కీర్తి కలవాడు అని ఇతడు కీర్తింపబడ్డాడు. కౌటిల్యుని అర్థశాస్త్రంలో మొదట "ఓం నమః శుక్ర బృహస్పతిభ్యాం" అనే వాక్యంతో ప్రారంభించబడింది. దండి దశకుమార చరిత్రలో, కాళిదాస, అశ్వఘోష రచనల్లో శుక్రాచార్యుల ప్రశంస కనిపిస్తుంది. 'న కవేః సదృశీ నీతిస్త్రిషులోకేషు విద్యతే' (4-7-406) శుక్రనీతితో సమానమైనది మరొకటి ముల్లోకాలలో లేదని స్వయంగా ప్రస్తుత గ్రంథంలోనే చెప్పబడింది. భారత ప్రథమ ప్రధాని కీ.శే. జవహర్‌లాల్ నెహ్రూ తమ కుమార్తె ఇందిరకు వ్రాసిన లేఖలలో శుక్రనీతిలోని విషయాలు కొన్ని తెలిపాడు.

**దీనిలోని ముఖ్య విషయాలు**

రాజు, అతని కర్తవ్యాలు, వారసత్వం, సామ దానాది ఉపాయాలు, సప్తాంగాలు, మంత్రి పరిషత్తు, కోశ సంచయము, పన్నుల విధానం, సైనిక వ్యవస్థ, వేతన విధానం, వ్యవహార విచారణ, దండన పద్ధతులు, రాజోద్యోగ నియామకాలు, రాజకీయ పత్ర లక్షణాలు, అశ్వగజాది లక్షణాలు, సంధి విగ్రహాది షడంగాలే కాక ప్రభుత్వ సంబంధి ఇతర విషయాలు రత్న పరీక్ష, వాటి మూల్యము ప్రతిమా నిర్మాణ విధి, విద్యలు కళల భేదాలు, దేవాలయాది నిర్మాణ పద్ధతి, దాయవిభాగ నియమాలు, వాణిజ్య ధర్మాలు, గురు శిష్య, పితాపుత్ర సంబంధాలు ఇత్యాదిగా సాధారణ నీతి విషయాలు ఎన్నో ప్రతిపాదించబడ్డాయి.

ఇంకొక ముఖ్య విశేషము: రాజోద్యోగులకు, సైనికులకు వారి వారి సేవాకాలాన్ని బట్టి పదవీ విరమణ తరువాత ఇవ్వవలసిన సేవాభృతి(పెన్షన్), వార్షిక ఉపకార వేతనం(బోనస్) మొదలగు ఆధునిక సర్వీస్ నిబంధనల వంటివి దీనిలో చెప్పపడ్డాయి.

ఇటువంటి విషయాలు విదేశీయ పాలకులు వచ్చేంతవరకు మనవారికి తెలియవనుకోవడం అపోహ మాత్రమే. క్రీస్తుపూర్వపు చాణక్యుని అర్థశాస్త్రంలో పాలనా సంబంధి విషయాలు చాలావరకు మనకు కనిపిస్తాయి.

ఇంత గొప్ప గ్రంథానికి మూలముతో కలిపి అనువాదము ఇంతకు పూర్వము ఉన్నట్లు కనిపించదు. ప్రస్తుతము అటువంటిది ఎక్కడా లభ్యం కాదు. అందువలన తెలుగువారికి మన

ప్రాచీనుల రాజనీతి పరిజ్ఞానాన్ని అవగాహన చేసుకోవడానికి ఇటువంటి గ్రంథాలు వెలువడటం చాలా అవసరము. ఈ విషయాన్ని గుర్తించి శ్రీ కె. యాదగిరాచార్యులు సాహితీ సన్మాన సమితి అనే సంస్థ ద్వారా ఈ పుస్తకాన్ని ముద్రించుటకు పూనుకోవడం అభినందించదగినది. ఆకాశవాణి అమరవాణి కార్యక్రమంలో ప్రసంగించవలసి వచ్చినప్పుడు షుమారు రెండు దశాబ్దాల కిందట ఈ పుస్తకంతో నాకు పరిచయం ఏర్పడింది. అప్పుడే దీనిపై నాకొక మంచి అభిప్రాయం కలిగింది. తరువాత మా అన్నగారి కుమారుడు కె.యాదగిరాచార్యులు ఎమ్.ఏ.పరీక్షలో ఒక పాఠ్యాంశంగా శుక్రనీతి సారాన్ని ఆంగ్లంద్వారా చదివి దీనిని తెలుగులో అనువదిస్తే బాగుంటుందని నన్ను కోరినాడు. అతని ప్రోద్బలం వలన ఒక సంవత్సర కాలము పూర్తిగా శ్రమించి దీని అనువాదం పూర్తి చేసినాను. గ్రంథ విస్తర భయము వలన వివరణ విపులముగా వ్రాయక శ్లోకాలకు తాత్పర్యం మాత్రం రాయడం జరిగింది.

విదేశీయుల నాగరికత చాలా గొప్పది. భారతీయుల పూర్వ నాగరికతలో గొప్పతనమేమీ లేదని భావించే మన కుహనా మేధావులకు ఇటువంటి పుస్తకాలు బయటికి రావటంవలన కొంతైనా కనువిప్పు కలిగే అవకాశమున్నది. కానీ ఇంతటి గ్రంథాన్ని ప్రచురించడం నావంటివానికి సాధ్యమయ్యే పని కాదు.

**దీనిలోని కొన్ని భావాలు:** ముఖ్యంగా స్త్రీ, శూద్రుల విషయంలో వెల్లడించినవి ఆనాటి సాంఘిక విశ్వాసాలను బట్టి రాయబడ్డవి. దేశ, కాల స్థితుల మార్పును బట్టి అవి మనకు ఈనాడు ఆమోదయోగ్యాలు కాకున్నా, వాటిని విడిచి ఈ నాటికీ ఆదర్శంగా స్వీకరించదగిన బహు విషయాలను బట్టి కూడా శుక్రనీతి సారము అవశ్య పఠనీయమే. ఇతర భాషల ప్రాచీన సాహిత్యాల్లో కూడా అటువంటి వివాదాస్పద విషయాలు వుండటం ప్రసిద్ధమే.

ఈ గ్రంథపు తాత్పర్య రచనలో శ్రీ స్వామి జగదీశ్వరానంద సరస్వతిగారి హిందీ వ్యాఖ్యను ఆధారంగా చేసుకున్నాను. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

ఇటువంటి గొప్ప నీతి గ్రంథాన్ని అనువదించే భారాన్ని నాకప్పగించి, దానిద్వారా సాహిత్యసేవ చేసే అవకాశం కల్పించినందుకు శ్రీ కె. యాదగిరాచార్యులకు, ఈ పుస్తకమును తమ సంస్థ ద్వారా ప్రచురించినందుకు సాహితీ సన్మాన సమితి అను నల్లగొండ జిల్లా సాహిత్య సంస్థకు ప్రింటర్స్ "యదుగ్రాఫిక్స్"వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. పండితులు, సహృదయులు ఈ గ్రంథాన్ని అభిమానంతో స్వీకరిస్తారనీ, పొరపాటేమయినా వుంటే మన్నించి నా ఈ కృషికి సార్థకత కల్పిస్తారనీ ఆశిస్తూ...........

నల్లకుంట, హైదరాబాద్
ఫిబ్రవరి, 2002

**డా॥ కండ్లకుంట అళహ సింగరాచార్యులు**

## అథ తృతీయో ఒధ్యాయః

**అథ సాధారణం నీతిశాస్త్రం సర్వేషు చో చ్యతే।**
**సుఖార్థాః సర్వభూతానాం మతాః సర్వాః ప్రవృత్తయః॥** 1

**సుఖం చ న వినా ధర్మా త్తస్మా ద్ధర్మపరో భవేత్।**

ఇక సర్వజన సాధారణమైన నీతిశాస్త్రము వివరింపబడుతున్నది. ప్రపంచంలో సమస్త ప్రాణుల ప్రవృత్తి సుఖం కొరకే జరుగుతుంది. ఆ సుఖము ధర్మం లేకుండా సంభవించదు. అందువలన మనిషి ధర్మపరుడు కావలెను.

**త్రివర్గశూన్యం నారంభం భజేత్తం చా విరోధయన్॥** 2
**అనుయాయా త్తతిపదం సర్వధర్మేషు మధ్యమః।**

ధర్మార్థ కామాలతో సంబంధించని ఏ పనినీ ఆరంభించకూడదు. వాటితో విరోధం కలుగకుండా మధ్యమ మార్గంలో అన్ని విషయాల్లో త్రివర్గాల ననుసరించి వ్యవహరించాలి.



**నీచరోమనఖశ్మశ్రునిర్మలాంఘ్రిమలాయనః॥** 3

**స్నానశీలః సుసురభిః సువేశో ఒనుల్బణోజ్జ్వలః।**
**ధారయే త్సతతం రత్నసిద్ధమంత్రమహౌషధీః॥** 4

కేశాలను, గోళ్లను, మీసాలను తక్కువ పరిమాణంలో ఉంచుతూ, కాళ్లు, చేతులు, కండ్లు, చెవులు, ముక్కు మొదలగు వాటిని శుభ్రంగా ఉంచుకోవాలి. స్నానం చేస్తూ, సుగంధ ద్రవ్యాలను వాడుతూ మంచివేషముతో, సౌమ్యస్వభావుడై, మణులు, మంత్రాలు, ఓషధులను ఎల్లప్పుడు ధరించాలి.

**సాతపత్రపదత్రాణో విచరే ద్యుగమాత్రదృక్।**
**నిశి చాత్యయికే కార్యే దండీ మౌళీ సహాయవాన్॥** 5

మనుష్యుడు బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు, పాదరక్షలు ధరించి, రెండు హస్తాల దూరంపై చూపునిలిపి, నడవాలి. రాత్రిపూట అత్యవసరంగా బయటికి వెళ్లవలసివస్తే చేతికర్ర ధరించి తలపాగాతో, ఒకరిని తోడు తీసుకుని వెళ్లాలి.

**న వేగితో ఒన్యకార్యే స్యా న్నవేగా న్నీరయే ద్బలాత్।**
**భక్త్యా కల్యాణమిత్రాణి సేవేతే తరదూరగః॥** 6

మలమూత్రాలను నిరోధించి ఇతర కార్యాల్లో వేగంతో ప్రవర్తించవద్దు. బలవంతంగా మలాది విసర్జనను ఆపకూడదు. దుష్టులకు దూరంగా ఉంటూ, మంచి మిత్రులను, మంచి కార్యాలను భక్తితో సేవించాలి.

**హింసాస్తేయాన్యథాకామపైశున్యం పరుషానృతమ్।**
**సంభిన్నాలాపవ్యాపాద మమిథ్యా దృగ్విపర్యయమ్॥** 7

హింస, దొంగతనము, అధర్మకామన, చాడీకోరుతనము, కఠినవాక్కు, అసత్యపుమాట, పరస్పరవిరుద్ధవచనము, అవినయము, నాస్తికత్వము, శాస్త్రవిరుద్ధా చరణము అనే 10 విధాల పాపకర్మలను మనోవాక్కాయాలతో పరిత్యజించాలి.

**ధర్మకార్యం యతన్ శక్త్యా నోచే త్ప్రాప్నోతి మానవః ॥** 8
**ప్రాప్తో భవతి తత్పుణ్య మత్ర వై నాస్తి సంశయః ।**

పురుషుడు ప్రయత్నించి ధర్మ కార్యం చేసినా అది ఫలవంతం కాకపోతే, ఈ జన్మలోనే మరొక సమయంలో ఆఫలాన్ని తప్పక పొందుతాడు. సందేహములేదు.

**మనసా చింతయ న్పాపం కర్మణా నాభిరోచయేత్ ॥** 9
**త త్ప్రాప్నోతి ఫలం తస్యేత్యేవం ధర్మవిదో విదుః ।**

మనస్సులో పాపపు ఆలోచన కలిగినప్పటికి, కార్యరూపంలో ఆభావనను ఆచరించవద్దు. ఎందుకనగా ఆపాపకర్మ యొక్క ఫలాన్ని అవశ్యమనుభవించవలసి ఉంటుందని ధర్మవేత్తలు చెప్పుతారు.

**అవృత్తివ్యాధిశోకార్తా ననువర్తేత శక్తితః ॥** 10
**ఆత్మవ త్సతతం పశ్యే దపి కీటపిపీలికమ్ ।**

జీవనోపాధిలేనివారిని, రోగపీడితులను, దుఃఖంలో ఉన్నవారిని వీలయినంత సహాయంతో కాపాడాలి. చీమలు, క్రిమికీటకాలతో సహ అన్నిటి సుఖదుఃఖాలను తనవిగా భావించాలి.

**ఉపకారప్రధానః స్యా దపకారపరే ఽ ప్యరౌ ॥** 11

**సంపద్విపత్స్వేకమనా హేతౌ వీర్ష్యేత్ ఫలే నతు ।**

తనకు అపకారంచేసే శత్రువువిషయంలో కూడ ఉపకారబుద్ధి కలిగిఉండాలి. ఆపదలో, సంపదలోకూడ ఒకే విధమైన మనస్సుకలిగి కారణంపైనే ఈర్ష్యకలిగి ఉండాలి కాని ఫలితం విషయంలో ఈర్ష్యపడవద్దు.

**కాలే హితం మితం బ్రూయా దవిసంవాది పేశలమ్ ॥** 12

**పూర్వాభిభాషీ సుముఖః సుశీలః కరుణామృదుః ।**
**నైకః సుఖీ న సర్వత్ర విస్రబ్ధో నచ శంకితః ॥** 13



తగిన సమయంలో అవసరమైనంత హితకరమైన మాటపలకాలి. ముందుగా పలకరించేవాడుగా, ప్రసన్నమైన ముఖంకలవాడై, మంచిశీలంకలవాడై, దయతోకోమల హృదయం కలిగిఉండాలి. ఒంటరిగా సుఖాన్ని అనుభవించకూడదు. అందరినీ నమ్మటంకాని, అనుమానించటంకాని పనికిరాదు.

**న కంచి దాత్మనః శత్రుం నాత్మానం కస్యచి ద్రిపుమ్ ।**
**ప్రకాశయే న్నాపమానం నచ నిఃస్నేహతాం ప్రభోః ॥** 14

ఎవరినీ తనకు శత్రువుగా చేసుకోదగదు. తాను ఎవరికీ శత్రువునని ప్రకటించుకోవద్దు. ప్రభువు తన విషయంలో స్నేహం చూపకపోవటంకాని, తనకు చేసిన అవమానంకాని ఎవరికీ వెల్లడించకూడదు.

**జనస్యాశయ మాలక్ష్య యో యథా పరితుష్యతి ।**
**తం తథైవానువర్తేత పరారాధనపండి తః ॥** 15

ఇతరులను ప్రసన్నులను చేసుకోవటంలో నిపుణుడైన వ్యక్తి, జనుల అభిప్రాయాలను గుర్తించి ఎవరు ఏవిధంగా సంతోషిస్తారో వారితో ఆ విధంగానే ప్రవర్తించాలి.

**న పీడయే దింద్రియాణి నచైతా న్యతిలాలయేత్ ।**
**ఇంద్రియాణి ప్రమాథీని హరన్తి ప్రసభం మనః ॥** 16

ఇంద్రియాలను మరీ ఎక్కువగా పీడించకూడదు. అతిగా లాలించకూడదు. ఇంద్రియాలు బలవంతాలు అవిమనస్సును మధించి తమవైపు లాక్కుంటాయి. వాటికి లొంగకుండా అవసరమైనంతవరకు ఇంద్రియ భోగాల ననుభవించాలి.

**ఏణో గజః పతంగ శ్చ భృంగో మీనస్తు పంచమః ।**
**శబ్దస్పర్శరూపగన్ధ రసై రేతే హతాః ఖలు ॥** 17

జింక, ఏనుగు, మిడుత, తుమ్మెద, చేప అనే అయిదు ప్రాణులు క్రమంగా శబ్దము, స్పర్శ, రూపము, గంధము, రసము అనే విషయాలచేత నష్టాన్ని పొందుతున్నాయి.

**ఏషు స్పర్శో వరస్త్రీణాం స్వాన్తహారీ మునేరపి ।**
**అతోఽప్రమత్తః సేవేత విషయాంస్తు యథోచితాన్ ॥** 18
**మాత్రా స్వస్రా దుహిత్రా వా నాత్యంతైకాన్తికం వసేత్ ।**

ఈ శబ్దాది విషయాలలో అందమైన స్త్రీల యొక్క స్పర్శ మునుల చిత్తాన్ని కూడ హరిస్తుంది. అందువలన సావధానుడై విషయానుభవాలను తగినంతవరకు పొందాలి. తల్లి, సోదరి, కూతురు - వీరితోకూడ ఏకాంతంగా నివసించరాదు.

**యథా సంబన్ధ మాహూయాదాభాష్యాశ్వాస్య వై స్త్రియమ్ ॥** 19
**స్వీయాం తు పరకీయాం వా సుభగే భగినీతి చ ।**

తనకు లేక ఇతరులకు సంబంధించిన స్త్రీలను వారివారి బంధుత్వ సంబంధాన్ని బట్టి సుభగులారా! సోదరీ! మొదలయిన తీరులో సంబోధించి సంభాషించాలి.

**సహవాసోఽన్యపురుషైః ప్రకాశ మపి భాషణమ్ ॥** 20
**స్వాతంత్ర్యం న క్షణ మపి హ్యవాసోఽన్యగృహే తథా ।**

ఇతర పురుషులతో కలిసి వసించటం, ఎక్కువగా వారితో మాట్లాడటం, క్షణకాలం కూడ స్వతంత్రంగా వ్యవహరించటం, ఇతరుల ఇండ్లల్లో నివసించటం - ఇవి స్త్రీలవిషయంలో పనికిరావు.

**భర్త్రా పిత్రాఽథవా రాజ్ఞా పుత్రశ్వశురబాన్ధవైః ॥** 21
**స్త్రీణాంనైవ తు దేయం స్యాద్గృహకృత్యైర్వినా క్షణమ్ ।**

భర్త, తండ్రి, రాజు, కుమారుడు, మామ, బంధువులు, వీరందరు కూడ స్త్రీలకు గృహకార్య నిర్వహణ తప్ప ఇతర కార్యాలకు సమయాన్ని అవకాశంగా ఇవ్వరాదు.

**చండం షండం దండశీల మకామం సుప్రవాసినమ్ ॥** 22
**సుదరిద్రం రోగిణం చ హ్యన్యస్త్రీనిరతం సదా ।**
**పతిం దృష్ట్వా విరక్తా స్యాన్నారీ వాఽన్యం సమాశ్రయేత్ ॥** 23



**త్యక్త్వైతా న్దుర్గుణా న్యత్నాత్తతో రక్ష్యాః స్త్రియో నరైః ।**

అతి కోపంకలవాడు, నపుంసకుడు, ఎల్లప్పుడూ దండించేవాడు, అనురాగం లేనివాడు, ఎక్కువగా విదేశాల్లో సంచరిస్తూ భార్యకు దూరంగా ఉండేవాడు, మిక్కిలిపేదవాడు, రోగగ్రస్తుడు, ఇతర స్త్రీల యందాసక్తికలవాడు అయిన భర్తవిషయంలో విరక్తురాలై భార్య ఇతర పురుషుణ్ణి కోరుకొనవచ్చును. అందువలన పురుషులు అటువంటి దోషాలులేకుండా ఉండి స్త్రీలను కాపాడుకోవాలి.

**వస్త్రాన్నభూషణప్రేమమృదువాగ్భిశ్చ శక్తితః ॥** 24
**స్వాత్యన్తసన్నికర్షేణ స్త్రియం పుత్రం చ రక్షయేత్ ।**

బట్టలు, ఆహారము, నగలతోపాటు అనురాగము, మృదువైన మాటలతో, ఎక్కువసేపు వారికి సన్నిహితంగా ఉంటూ భార్యను, పుత్రుణ్ణి రక్షించుకోవాలి.

**చైత్యపూజ్యధ్వజాశస్తచ్ఛాయాభస్మతుషాశుచీన్ ॥** 25
**నాక్రామే చ్ఛర్కరాలోష్టబలిస్నానభువోఽపి చ ।**

చైత్యాలు (పూజాస్థలాలు), గౌరవించదగిన వారు, జెండాలు, అప్రశస్తవస్తువుల నీడ, బూడిద, ధాన్యపుపొట్టు, అశుద్ధ వస్తువులు, రాళ్లతోకూడిననేల, మట్టిపెడ్డలు, పూజాద్రవ్యాలు, స్నానభూమి అనేవాటిని దాటి పోకూడదు.

**నదీం తరే న్న బాహుభ్యాం నాగ్నిం స్కన్న మభివ్రజేత్ ॥** 26
**సన్దిగ్ధనావం వృక్షం చ నారోహే ద్దుష్టయానవత్ ।**

- చేతులతో నదిని దాటకూడదు. మండుతున్న అగ్నికి ఎదురుగా ప్రయాణించవద్దు. దుష్టవాహనాన్ని వదలినట్లు అనుమానించదగిన పడవనుకాని, చెట్టునుగాని ఎక్కకూడదు.

**నాసికాం న వికృష్ణీయా న్నాకస్మా ద్విలిఖే ద్భువమ్ ॥** 27
**న సంహతాభ్యాం పాణిభ్యాం కండూయే దాత్మనః శిరః ॥**

చేతివ్రేళ్లతో ముక్కును నలపవద్దు. భూమిని అనవసరంగా కాళ్లతో రాయకూడదు. రెండు చేతులు కలిపి తలను రాపిడి చేయకూడదు.

**నాంగై ర్శ్చేష్టేత విగుణం నాశ్నీయా త్కటుకం చిరమ్ ॥** 28
**దేహవాక్చేతసాం చేష్టాః ప్రాక్శ్రమా ద్వినివర్తయేత్ ।**

అవయవాలతో నిరర్థకమైన పనులు చేయకూడదు. కారపు పదార్థాలను చాలసేపు తినకూడదు. శరీరము, మాట, మనస్సుల పనులను అలసట రాకముందే ముగించాలి.

**నోర్ధ్వజాను శ్చిరం తిష్ఠే న్నక్తం సేవేత న ద్రుమమ్ ॥** 29

**తథా చత్వరచైత్యం న చతుష్పథసురాలయాన్ ।**
**శూన్యాటవీశూన్యగృహశ్మశానాని దివాపి న ॥** 30

మోకాళ్లు పైకిపెట్టి చాలసేపు కూర్చోవద్దు. రాత్రిపూట చెట్టు దగ్గర విశ్రమించవద్దు. అట్లే యజ్ఞమంటపం, ప్రార్థనాలయాలు, నాలుగు మార్గాలకూడళ్లు కూడ రాత్రులందు విశ్రమించదగనివి. అడవి, శూన్యగృహం, శ్మశానం పగలు కూడ నివసించదగనివి.

**సర్వథేక్షేత నాదిత్యం న భారం శిరసా వహేత్ ।**
**నేక్షేత సతతం సూక్ష్మం దీప్తామేధ్యాప్రియాణి చ ॥** 31

సూర్యునివైపు ఎక్కువసేపు చూడవద్దు. బరువును తలపై మోయకూడదు. మిక్కిలి సన్నని, బాగా వెలుగుతున్న వస్తువులను, అపవిత్ర, అప్రియవస్తువులను కూడ చాలసేపు చూడరాదు.

**సంధ్యా స్వభ్యవహారస్త్రీస్వప్నాధ్యయనచిన్తనమ్ ।**
**మద్యవిక్రయసంధానదానాదానాని నా చరేత్ ॥** 32

సంధ్యాకాలంలో భుజించటం, స్త్రీలతో కలయిక, నిద్రించటం, చదవటం, ఆలోచించటం, మద్యాన్ని అమ్మటం, తయారు చేయటం, దానం ఇవ్వటం, పుచ్చుకోవటం ఇవన్నీ చేయదగనివి.



**ఆచార్యః సర్వచేష్టాసు లోక ఏవ హి ధీమతః ।**
**అనుకుర్యా త్త మేవాతో లౌకికార్థే పరీక్షకః ॥** 33

బుద్ధిమంతునికి అన్నికార్యాలలో లోకాచారమే గురువు. అందువలన వివేకశాలి లౌకికవిషయాల్లో లోకాన్నే అనుకరించి ప్రవర్తించాలి.

**రాజదేశకులజ్ఞాతిసద్ధర్మా న్నైవ దూషయేత్ ।**
**శక్తో ఽపి లౌకికాచారం మనసాపి న లంఘయేత్ ॥** 34

రాజు, దేశము, వంశము, బంధువులు, సజ్జనులు. వీరి యొక్క ధర్మాలను దూషించకూడదు. సామర్థ్యమున్నప్పుడు లోకాచారపాలనను మనసులో కూడ అతిక్రమించరాదు.

**అయుక్తం యత్కృతం చోక్తం న బలాద్ధేతు నోద్ధరేత్ ।**
**దుర్గుణస్య చ వక్తారః ప్రత్యక్షం విరలా జనాః ॥** 35

**లోకతః శాస్త్రతో జ్ఞాత్వా హ్యత స్త్యాజ్యం స్త్యజే త్సుధీః ।**
**అనయం నయసంకాశం మనసాపి న చింతయేత్ ॥** 36

ఎవరైనా చేసిన చెడ్డపని, పలికిన చెడ్డమాటను పట్టుదలతో, అసత్యాకారణంతో నిరూపించవద్దు. మనుష్యుల దుర్గుణాలను వారి ఎదురుగా చెప్పేవారు అరుదుగా ఉంటారు. అందువలన బుద్ధిమంతుడు లోకం వలన, శాస్త్రం వలన తెలిసికొని విడువదగిన వాటిని విడువాలి. న్యాయంవలె తోచే అన్యాయ మార్గాన్ని మనస్సులోగూడ తలచుకోవద్దు.

**అహం సహస్రాపరాధీ కిమేకేన భవేన్మమ ।**
**మత్వా నాఘం స్మరే దీష ద్బిందునా పూర్యతే ఘటః ॥** 37

వేయి తప్పులు చేసిన నాకు ఈ ఒక్కతప్పుతో ఏమవుతుంది? అనితలచి పాపానికి పూనుకోవద్దు. బిందువులతో క్రమంగా కుండ నిండుతుంది కదా!

**నక్తం దినాని మే యాన్తి కథంభూతస్య సంప్రతి ।**
**దుఃఖభా జ్ఞభవే దేవం నిత్యం సన్నిహితస్మృతిః ॥** 38

ఇప్పుడు నాకు రాత్రింబవళ్లు ఏవిధంగా గడుస్తున్నాయి? అని ఆత్మపరిశీలన జరుపుకునేవాడు, స్మృతి జ్ఞానంకలవాడై ఎప్పటికీ దుఃఖాలను పొందకుండా జీవిస్తాడు.

**సమాసవ్యూహహేత్వాదికృతేచ్ఛార్థం విహాయ చ।**
**స్తుత్యర్థవాదా న్సంత్యజ్య సారం సంగృహ్య యత్నతః॥** 39

**ధర్మతత్త్వం హి గహన మతః సత్సేవితం నరః।**
**శ్రుతిస్మృతిపురాణానాం కర్మ కుర్యా ద్విచక్షణః॥** 40

పండితుడు వేదాలు, స్మృతులు, పురాణాలు, ఇతిహాసాల వాక్కులలో స్వపక్షసమర్థన కొరకుచెప్పిన సంక్షేప, విస్తార, కారణనిరూపణ రూపాలైన అర్థవాదాలను, స్తోత్రాలను వదలి, సారాంశాన్ని గ్రహించాలి. ధర్మతత్త్వము తెలియరానిది కనుక సజ్జనులైన పెద్దల ఆచరణ ననుసరించి కర్మలను చెయ్యాలి.

**న గోపయే ద్వాసయే చ్చ రాజా మిత్రం సుతం గురుమ్।**
**అధర్మనిరతం స్తేన మాతతాయిన మప్యుత॥** 41

రాజు అధర్మపరుడు, దొంగ, దౌర్జన్యపరుడు అయిన తన మిత్రుణ్ణి, కుమారుణ్ణి, గురువును అయినాసరే తనరాజ్యంలో ఉండనీయరాదు. వారిని కాపాడకూడదు.

**అగ్నిదో గరద శ్చైవ శస్త్రోన్మత్తో ధనాపహః।**
**క్షేత్రదారహర శ్చైతాన్ షడ్విద్యా దాతతాయినః॥** 42

ఇండ్లకునిప్పుపెట్టేవాడు, విషంపెట్టేవాడు, ఆయుధం ధరించి మత్తుగా తిరిగేవాడు, ఇతరుల సొమ్ముదొంగిలించేవాడు, పొలాలను, భార్యలను హరించేవాడు. ఈ ఆరుగురిని ఆతతాయులని తెలియవలెను.

**నోపేక్షత స్త్రియం బాలం రోగం దాసం పశుం ధనమ్।**
**విద్యాభ్యాసం క్షణ మపి సత్సేవాం బుద్ధిమా న్నరః॥** 43



తెలివికల మనుష్యుడు స్త్రీని, బాలుణ్ణి, రోగాన్ని, సేవకుణ్ణి, పశువును, ధనాన్ని, విద్యాభ్యాసాన్ని, మంచివారిసేవను క్షణకాలంకూడ అశ్రద్ధ చేయకుండా జాగరూకుడై ఉండాలి.

**విరుద్ధో యత్ర నృపతి ర్ధనికః శ్రోత్రియో భిషక్।**
**ఆచారశ్చ తథా దేశో న తత్ర దివసం వసేత్॥** 44

ఎక్కడైతే ప్రభువు, ధనవంతుడు, పండితుడు, వైద్యుడు, ఆచారము, ప్రదేశము కూడ తన స్థితికి విరుద్ధంగా ఉంటాయో, అక్కడ ఒక్కరోజు కూడ నివసించకూడదు.

**నపుంసక శ్చ స్త్రీ బాల శ్చం దో మూర్ఖశ్చ సాహసీ।**
**యత్రాధికారిణ శ్చైతే న తత్ర దివసం వసేత్॥** 45

ఏ రాజ్యంలో నపుంసకుడు, స్త్రీ, బాలుడు, తీక్ష్ణకోపంకలవాడు, మూర్ఖుడు, విచారించక తొందరపడి పనులుచేసేవాడు ప్రభువుగా ఉంటాడో అక్కడ ఒకరోజు కూడ వసించరాదు.

**అవివేకీ యత్ర రాజా సభ్యా యత్ర తు పాక్షికాః।**
**సన్మార్గోజ్ఝిత విద్వాంసః సాక్షిణో ఉన్నృతవాదినః॥** 46

**దురాత్మనాం చ ప్రాబల్యం స్త్రీణాం నీచజనస్య చ।**
**తత్ర నేచ్ఛే ద్ధనం మానం వసతిం చాపి జీవితమ్॥** 47

ఎక్కడ అవివేకి రాజుగా ఉంటాడో, సభ్యులు పక్షపాతం కలవారై ఉంటారో, పండితులు సన్మార్గాన్ని విడిచి పెడతారో, అబద్ధమాడేసాక్షులుంటారో, దుర్మార్గుల, స్త్రీల, నీచజనుల ప్రాబల్యముంటుందో, అక్కడ ధనాన్నిగాని, గౌరవాన్ని, నివాసాన్ని, జీవనోపాధినిగాని కోరకూడదు.

**మాతా న పాలయే ద్బాల్యే పితా సాధు న శిక్షయేత్।**
**రాజా యది హరే ద్విత్తం కా తత్ర పరిదేవనా॥** 48

ఎక్కడ బాల్యంలో తల్లి పోషించదో, తండ్రి మంచి శిక్షణనీయడో, రాజు ప్రజల ధనాన్ని దోచుకుంటాడో అక్కడ నివసించి దుఃఖించినందు వల్ల లాభమేమి?

**సుసేవితాః ప్రకుప్యంతి మిత్రస్వజనపార్థివాః।**
**గృహ మగ్న్యశనిహతం కా తత్ర పరిదేవనా॥** 49

చక్కగా సేవించినప్పటికి మిత్రులు, తమవారు, బంధువులు కోపంతో ఉండేయెడల, ఇల్లు నిప్పుచేతకాని పిడుగుతోకాని కాలిపోతే ఆవిషయంలో విచారించి ప్రయోజనముండదు.

**ఆప్తవాక్య మనాదృత్య దర్పేణాచరితం యది।**
**ఫలితం విపరీతం తత్ కా తత్ర పరిదేవనా॥** 50

ఆప్తులమాటను లెక్కచేయక గర్వంతో ఏదైనా పనిచేస్తే ఫలితం వ్యతిరేకంగా ఉంటుంది. అది స్వయంకృతాపరాధం కనుక ఆ విషయంలో దుఃఖించి లాభమేమి?

**సావధానమనా నిత్యం రాజానం దే వతాం గురుమ్।**
**అగ్నిం తపస్వినం ధర్మజ్ఞానవృద్ధం సుసేవయేత్॥** 51

రాజును, దేవతను, గురువును, అగ్నిని, మునిని, ధర్మముచే జ్ఞానముచే వృద్ధుడైనవాణ్ణి ఎల్లప్పుడు సావధాన బుద్ధితో బాగుగా సేవించవలెను.

**మాతాపితృగురుస్వామిభ్రాతృపుత్రసఖిష్వపి।**
**న విరుధ్యే న్నాపకుర్యా న్మనసాపి క్షణం క్వచిత్॥** 52

తల్లి, తండ్రి, గురువు, ప్రభువు, సోదరుడు, కుమారుడు, మిత్రుడు అనే వీరివిషయంలో మనస్సులో కూడ క్షణకాలమైనా విరోధభావం తలచకూడదు, అపకారంచేయరాదు.

**స్వజనై ర్న విరుధ్యేత న స్పర్ధేత బలీయసా।**
**న కుర్యాత్ స్త్రీబాలవృద్ధమూర్ఖేషుచ వివాదనమ్॥** 53

తనవారితో విరోధం పెట్టుకోవద్దు. బలవంతుణితో పోటీ పడకూడదు. పిల్లలతో, స్త్రీలతో, వృద్ధులతో, మూర్ఖులతో ఎప్పుడు కూడ వివాదం చేయకూడదు.



**ఏకః స్వాదు న భుంజీత ఏకో ఉర్థా న్న విచింతయేత్।**
**ఏకో న గచ్ఛే దధ్వానం నైకః సుప్తేషు జాగృయాత్॥** 54

రుచిగల పదార్థాన్ని ఒక్కడు తినకూడదు. ముఖ్యవిషయాలను ఒంటరిగా ఆలోచించరాదు. దారిలో ఒక్కడు ప్రయాణించవద్దు. అందరూ నిద్రించగా ఒక్కడు మేలుకొని ఉండకూడదు.

**నాన్యధర్మం హి సేవేత న ద్రుహ్యే ద్వై కదాచన।**
**హీనకర్మగుణైః స్త్రీభి ర్నాసీతై కాసనే క్వచిత్॥** 55

ఇతరుల కర్తవ్యాన్ని తానుస్వీకరించవద్దు. ఎప్పుడూ, ఎవరికీ ద్రోహం చేయకూడదు. చెడుస్వభావము, దుష్కర్మలు కలవారితో, స్త్రీలతో కలిసి ఒక ఆసనంపై కూర్చోకూడదు.

**షడ్దోషాః పురుషే ణేహ హాతవ్యా భూతి మిచ్ఛతా।**
**నిద్రా తంద్రా భయం క్రోధ ఆలస్యం దీర్ఘసూత్రతా॥** 56
**ప్రభవన్తి విఘాతాయ కార్యస్యైతే న సంశయః।**

అభివృద్ధిని, శుభాన్ని కోరేవాడు ఆరుదోషాలను విడిచి పెట్టాలి. అవి 1 అతినిద్ర 2 కునికి పాటు 3 భయము 4 కోపము 5 సోమరితనము 6 పనిని ఎక్కువ సమయం తీసుకొని చేయటం అనేవి. ఇవి ఆయాకార్యాల వినాశానికి కారణాలవుతాయి.

**ఉపాయజ్ఞ శ్చ యోగజ్ఞ స్తత్త్వజ్ఞః ప్రతిభానవాన్॥** 57

**స్వధర్మనిరతో నిత్యం పరస్త్రీషు పరాఙ్ముఖః।**
**వక్తోహవాం శ్చిత్ర కధః స్యా దకుంఠితవా క్సదా॥** 58

ప్రతి మనిషి ఉపాయాలు తెలిసినవాడు, నైపుణ్యం తెలిసినవాడు, వస్తుస్వభావము తెలిసి ప్రతిభకలవాడై, తన ధర్మంలో శ్రద్ధకలిగి, పరస్త్రీల యెడ విముఖుడై ఉండాలి. మాటనేర్పు, తర్కశీలత, చమత్కార కథనము, అనర్గళ ధారతో మాట్లాడగల చాతుర్యం కలిగి ఉండాలి.

**చిరం సంశ్రుణుయా న్నిత్యం జానీయాత్ క్షిప్ర మేవ చ।**
**విజ్ఞాయ ప్రభజే దర్థా న్న కామం ప్రభజే త్క్వచిత్ ॥** 59

ఇతరులుచెప్పే విషయాలను ఎక్కువసేపు వినాలి. శీఘ్రంగా దానిభావాన్ని గ్రహించాలి. కార్యతత్త్వం తెలియగానే పనిలోదిగాలి. ఏవిధమైన కోరికకువశం కాకూడదు.

**క్రయవిక్రయాతిలిప్సాం స్వదైన్యం దర్శయే న్నహి।**
**కార్యం వినా ఽన్యగేహేషు నా జ్ఞాతః ప్రవిశే దపి ॥** 60

వస్తువులను కొనటంలోగాని, అమ్మకంలోగాని ఎక్కువ ఆసక్తిని చూపరాదు. తన దీనావస్థను వెల్లడించకూడదు. పనిలేకుండా ఇతరులిండ్లను ప్రవేశించరాదు. వారికితెలియకుండా కూడ వెళ్లవద్దు.

**అపృష్టో నైవ కథయేత్ గృహకృత్యం తు కం ప్రతి।**
**బహ్వర్థాల్పాక్షరం కుర్యా త్సల్లాపం కార్యసాధకమ్ ॥** 61

తమ ఇంటి విషయాలను, కార్యాలనుగూర్చి అడుగనిదే ఎవరికీ చెప్పవద్దు. తక్కువ మాటలతో ఎక్కువ విషయాలు తెలిపేవిధంగా కార్యసాధకమైన సంభాషణ జరపాలి.

**న దర్శయే త్స్వాభిమత మనుభూతా ద్వినా సదా।**
**జ్ఞాత్వా పరమతం సమ్యక్ తేనాజ్ఞాతోత్తరం వదేత్ ॥** 62

స్వానుభవ జ్ఞానంలేకుండా ఏవిషయంలోను తన అభిప్రాయాన్ని తెల్పుపకూడదు. ఇతరుల అభిప్రాయం బాగా తెలుసుకొని వారికి తెలియని సమాధానాన్ని చెప్పాలి.

**దమ్పత్యోః కలహే సాక్ష్యం న కుర్యా త్పితృపుత్రయోః।**
**సుగుప్తః కృత్యమంత్రః స్యా న్న త్యజే చ్ఛరణాగతమ్ ॥** 63

భార్యాభర్తల వివాదంలో, తండ్రి కొడుకుల కలహంలో కూడ ఏ ఒకరి పక్షంలో సాక్షిగా వ్యవహరించరాదు. తమ ఆలోచనను, ప్రయత్నాన్ని ఫలసిద్ధివరకు రహస్యంగా ఉంచాలి. రక్షించుమని తనను శరణుకోరిన వానిని విడిచి పెట్టవద్దు.



**యథాశక్తి చికీర్షే త్తు కుర్వ న్మ్లహ్యే చ్చ నాపది।**
**కస్యచి న్న స్పృశే న్మర్మ మిథ్యావాదం న కస్యచిత్ ॥** 64

**నాశ్లీలం కీర్తయే త్కంచి త్ప్ర లాపం న చ కారయేత్।**

ఏదైనా పనిచేస్తున్నప్పుడు ఆపదకలిగితే దాన్ని తొలగించటానికి శక్తి కొద్ది ప్రయత్నించాలి. దిగులు చెంది నిరాశపడవద్దు. ఎవరినీ తీవ్రంగా గాయపరచేమాటలు పలుకవద్దు. అసత్యవచనాలు, అశ్లీలపుమాటలు, వ్యర్థప్రసంగాలు చేయవద్దు.

**అస్వర్గ్యం స్యా ద్ధర్మ్యమపి లోకవిద్వేషితం తు యత్ ॥** 65

**స్వహేతుభి ర్న హన్యేత కస్య వాక్యం కదాచన।**
**ప్రవిచార్యోత్తరం దేయం సహసా న వదే త్క్వచిత్ ॥** 66

**శత్రో రపి గుణా గ్రాహ్యా గురో స్త్యాజ్యా స్తు దుర్గుణాః।**

ధర్మయుక్తమైనప్పటికి లోకనిందితమైన కార్యము నరకహేతువు. ఎవరి మాటను కూడ తన సొంతహేతువులతో ఖండించవద్దు. బాగా ఆలోచించి సమాధానం చెప్పాలి. తొందరపడి ఎప్పుడూ చెప్పవద్దు. శత్రువైనా అతనిలోని మంచిని గ్రహించాలి. గురువులోని దోషాలను త్యజించాలి.

**ఉత్కర్షో నైవ నిత్యః స్యా న్నాపకర్ష స్తథైవ చ ॥** 67

**ప్రాక్కర్మవశతో నిత్యం సధనో నిర్ధనో భవేత్।**
**తస్మా త్సర్వేషు భూతేషు మైత్రీం నైవ చ హాపయేత్ ॥** 68

అభివృద్ధి, క్షయము, కలిమిలేములు ఏవీ నిత్యములు కావు. వారి పూర్వకర్మ ఫలాన్ననుసరించి ధనవంతులుగా, పేదవారుగా పుడతారు. అందువలన సమస్త ప్రాణులయందు కూడ స్నేహభావాన్ని వదలరాదు.

**సదా హి దీర్ఘ దర్శీ స్యాత్ ప్రత్యుత్పన్నమతిః క్వచిత్।**
**సాహసీ సాలసీ చైవ చిరకారీ భవే న్నహి ॥** 69

ఎల్లప్పుడు దూరదృష్టి కలిగి ఉండాలి. అప్పుడప్పుడు సమయస్ఫూర్తి కలిగి ఉండాలి. సాహసవంతుడై ఉండాలి. సోమరి, మెల్లగా పనులుచేసేవాడు కాకూడదు.

**యః సుదుర్నిష్ఫలం కర్మ జ్ఞాత్వా కర్తుం వ్యవస్యతి।**
**ద్రాగాదౌ దీర్ఘదర్శీ స్యాత్ స చిరం సుఖ మశ్నుతే॥** 70

ఒక కర్మఫలాన్ని పొందటం చాలా కష్టసాధ్యమని తెలిసి కూడ ఎవడు ప్రయత్నిస్తాడో, దాని ఫలితాన్ని గురించి ముందుగానే ఊహిస్తాడో, అతడు ఫలంపొంది చిరకాలం సుఖం పొందుతాడు.

**ప్రత్యుత్పన్నమతిః ప్రాప్తాం క్రియాం కర్తుం వ్యవస్యతి।**
**సిద్ధిః సాంశయికీ తత్ర చాపల్యా త్కార్యగౌరవాత్॥** 71

అప్పటికప్పుడు స్ఫురించే ఆలోచనతో తటస్థపడ్డ పనిని హఠాత్తుగా చేయాలనుకున్నప్పుడు, చపలత్వం వల్ల, పనిలోని క్లేశంవలన ఫలసిద్ధి సందేహాస్పదం కావచ్చును.

**యతతే నైవ కాలేఽపి క్రియాం కర్తుం చ సాలసః।**
**న సిద్ధి స్తస్య కుత్రాపి స నశ్యతి చ సాన్వయః॥** 72

తగిన సమయం వచ్చినప్పటికి ఎవడు కార్యాన్నారంభించటానికి ప్రయత్నించడో, అతడు అలసుడు. వానికి ఏవిషయంలోను సఫలతకలుగదు. వంశ సహితంగా వాడు నష్టం పొందుతాడు.

**క్రియాఫల మవిజ్ఞాయ యతతే సాహసీ చ సః।**
**దుఃఖభాగీ భవత్యేవ క్రియాయాం తత్ఫలేన వా॥** 73

క్రియయొక్క ఫలితాన్ని తెలుసుకోకుండా కార్యసాధనకు ప్రయత్నించేవాడు సాహసి అనబడుతాడు. అటువంటివాడు ప్రయత్న సమయంలోకాని, ఫలసిద్ధి విషయంలోకాని దుఃఖాన్ని పొందుతాడు.



**మహత్కాలే నాల్పకర్మ చిరకారీ కరోతి చ।**
**న శోచ త్యల్పఫలతో దీర్ఘదర్శీ భవే దతః॥** 74

తక్కువకాలంలో చేయదగ్గ చిన్నపనిని ఎవడు ఎక్కువ కాలంలో చేస్తాడో వాడు చిరకారి అనబడుతాడు. అట్టివాడు కొద్ది ఫలంవలన దుఃఖిస్తాడు కనుక దీర్ఘదర్శి కావటం అవసరం.

**సఫలం తు భవే త్కర్మ కదాచి త్సహసాకృతమ్।**
**నిష్ఫలం వాపి ప్రభవే త్కదాచి త్సువిచారితమ్॥** 75

ఒక్కొకసారి విమర్శించక చేసిన పనికి గూడ మంచి ఫలితం లభించవచ్చును. బాగా ఆలోచించి చేసిన పనికూడ నిష్ఫలం కావచ్చును.

**తథాపి నైవ కుర్వీత సహసాఽనర్థకారి తత్।**
**కదాచి దపి సంజాత మకార్యా దిష్టసాధనమ్॥** 76

**య దనిష్టం తు సత్కార్యా న్నాకార్యప్రేరకం హి తత్।**

అట్లైనప్పటికి పనులను ఆలోచింపక చేయకూడదు. అది అనర్థకరము. ఒకప్పుడు చేయకూడనిపనివలన ఇష్టసిద్ధి కలుగవచ్చు. మంచిపనివలన అనిష్టం కూడ కలుగవచ్చును. అయినప్పటికి అది అకార్యకరణానికి ప్రేరణ కాకూడదు.

**భృత్యో భ్రాతాపి వా పుత్రః పత్నీ కుర్యా న్నచైవ యత్॥** 77
**విధాస్యన్తి చ మిత్రాణి తత్కార్య మవిశంకితమ్।**

సేవకుడు, సోదరుడు, కుమారుడు, భార్యకూడ ఏపనిని పూర్తిగా సఫలం చేయలేరో, దానిని మిత్రులు సందేహం లేకుండా విజయవంతం చేయగలుగుతారు.

**యో హి మిత్ర మవిజ్ఞాయ యాథాతథ్యేన మందధీః॥** 78
**కార్యార్థే యోజయ త్యేనం తస్య సోఽర్థో వసీదతి।**

మందబుద్ధి కలవాడు, మిత్రుని స్వభావాదికాన్నియథార్థంగా తెలిసికొనక ఏదైనా పనిలోనియమిస్తే వాడు ఆ కార్యంలో విఫలమవుతాడు. అందువలన అట్లాచేయవద్దు.

**న హి మానసికో ధర్మః కస్యచిద్జ్ఞాయతేం జసా ॥ 79**
**అతో యతేత తత్రాప్తై మిత్రలబ్ధి ర్వరా నృణామ్ ।**

ఎవరియొక్క మనోవ్యాపారం కాని తొందరగా తెలుసుకోలేము. మిత్రుని స్వభావం మాత్రం తెలియగలము. అందువలన మిత్రులను సంపాదించుకోటానికి యత్నించాలి. నరులకు మిత్రలాభము గొప్ప సంపదవంటిది.

**నాత్యంతం విశ్వసే త్కంచి ద్విశ్వస్త మపి సర్వదా ॥ 80**
**పుత్రం వా భ్రాతరం భార్యా మమాత్య మధికారిణమ్ ।**
**ధనస్త్రీరాజ్యలోభో హి సర్వేషా మధికో యతః ॥ 81**
**ప్రామాణికం చానుభూత మాప్తం సర్వత్ర విశ్వసేత్ ।**

నమ్మదగిన వారైనప్పటికీ, కుమారుణ్ణి, సోదరుణ్ణి, భార్యను, మంత్రిని, అధికారిని వీరందరినిగూడ ఎక్కువగా నమ్మకూడదు. డబ్బు, స్త్రీ, రాజ్యము అనేవాటిపై ఆశ అందరికీ అధికంకదా! అందువలన బాగా పరిచయముండి, ప్రామాణికుడైన ఆప్తుణ్ణే అన్నివేళలా నమ్మటం మంచిది.

**విశ్వసి త్యాత్మవ ద్గూఢ స్తత్కార్యం విమృశేత్ స్వయమ్ ॥ 82**
**తద్వాక్యం తర్కతో ఽస్వర్థం విపరీతం న చింతయేత్ ।**

తనతో సమంగా నమ్మకముంచి కూడ వారి పనుల మీద రహస్యంగా విమర్శచేయాలి. తర్కపూర్వకంగా విమర్శించిన తరువాత విశ్వాసపాత్రుడని తేలితే అతని మాటలను అనర్థకరాలని, వ్యతిరేకాలని తలచవద్దు.

**చతుఃషష్టితమాంశం తన్నాశితం క్షమయే దథ ॥ 83**
**స్వధర్మనీతిబలవాం స్తేన మైత్రీం ప్రధారయేత్ ।**



విశ్వాస పాత్రుడు, బలవంతుడైన వ్యక్తి తన కార్యంలో 64వ భాగం నష్టం కలిగించి నట్లైతే దాన్ని క్షమించవచ్చును. అతనితో మైత్రిని కొనసాగించాలి.

**దానై ర్మానై శ్చ సత్కారైః సుపూజ్యా న్పూజయే త్సదా ॥ 84**
**కదా పి నోగ్రదండః స్యాత్ కటుభాషణతత్పరః ।**

మిక్కిలి పూజింపదగిన వారిని దానాలతో, గౌరవవాక్యాలతో, సత్కారాలతో ఎల్లప్పుడూ గౌరవించాలి. పరుషంగా మాట్లాడటం, తీక్ష్ణదండన ఎప్పుడూ పనికిరాదు.

**భార్యా పుత్రో ఽ ప్యుద్విజతే కటువాక్యా దుగ్రదండతః ॥ 85**
**పశవో ఽపి వశం యాన్తి దానై శ్చ మృదుభాషణైః ।**

కఠినవాక్యాలు, తీవ్రదండనవల్ల భార్యాపుత్రులు కూడ కలత చెంది భయపడుతారు. దానాలతో, కోమలవాక్కులతో జంతువులు కూడ స్వాధీన మవుతాయి.

**న విద్యయా న శౌర్యేణ ధనేనా భిజనేన చ ॥ 86**
**న బలేన ప్రమత్తః స్యా చ్చాతిమానీ కదాచన ।**

చదువుచేతగాని, పరాక్రమం, ధనము, గొప్పవంశము, బలము అనే వాటితోగాని మదించకూడదు. అతిగా అహంకారాన్నికూడ కలిగి ఉండరాదు.

**నాప్తోపదేశం సంవేత్తి విద్యామత్తః స్వహేతుభిః ॥ 87**
**అనర్థ మప్యభిప్రేతం మన్యతే పరమార్థ వత్ ।**
**మహాజనై ర్ధృతః పన్థా యేన సంత్యజ్యతే బలాత్ ॥ 88**

విద్యామదం కలవాడు తన తర్కవాదాలతో ఆప్తులుచెప్పిన మంచిమాటలు వినడు. తనకు సమ్మతమైనది అనర్థకరమైనా చాలయుక్తమైనదిగా తలుస్తాడు. అంతేకాక ఆ మదంతో పెద్దలనుష్ఠించిన ధర్మమార్గాన్నికూడ విడిచిపెడతాడు.

**శౌర్యమత్త స్తు సహసా యుద్ధం కృత్వా జహాత్యసూన్ ।**
**వ్యూహాదియుద్ధ కౌశల్యం తిరస్కృత్య చ శస్త్రవాన్॥ 89**

పరాక్రమంతో గర్వించినవాడు ఆలోచింపక త్వరపడి యుద్ధంచేసి ప్రాణాలు పోగొట్టుకుంటాడు. ఆయుధం ధరించి వ్యూహాది నిర్మాణాన్ని లెక్కచేయక నష్టపోతాడు.

**శ్రీమత్తః పురుషో వేత్తి న దుష్కీర్తి మజో యథా ।**
**స్వమూత్రగంధం మూత్రేణ ముఖ మాసించతే స్వకమ్ ॥ ౯౦**

సంపదతో గర్వించినవాడు తన అపకీర్తిని తాను తెలుసుకోడు. మేక తనమూత్రపు దుర్గంధంతో కూడిన ముఖాన్ని మళ్లీ మూత్రంతోనే కడిగినట్లు అతని ప్రవర్తన అపకీర్తిమయంగా ఉంటుంది.

**తథా భిజనమత్త స్తు సర్వా నేవావమన్యతే ।**
**శ్రేష్ఠా నపీ తరా నస్మ్య గకార్యే కురుతే మతిమ్ ॥ ౯౧**

గొప్ప వంశజాతుడనని గర్వించేవాడు శ్రేష్ఠులను, సామాన్యులను అందరినీ అవమానిస్తాడు. చెడ్డపనులు చేయటంలోనే తనబుద్ధిని ప్రసరింపజేస్తాడు.

**బలమత్త స్తు సహసా యుద్ధే విదధతే మనః ।**
**బలేన బాధతే సర్వాన్ పశ్వాదీ నపి చాన్యథా ॥ ౯౨**

శరీరబలంతో మదించినవాడు ఎప్పుడూ తొందరపాటుతో యుద్ధాలు చేయటాన్ని ఇష్టపడుతాడు. తనకు వ్యతిరేకంగా ప్రవర్తించే పశువులను, మనుష్యులను అందరినికూడ బాధిస్తాడు.

**మానమత్తో మన్యతే స్మ తృణవ చ్చాఖిలం జగత్ ।**
**అనర్హో౽పి చ సర్వేభ్య స్త్వత్యర్ఘాసన మిచ్ఛతి ॥ ౯౩**

**మదా ఏతే౽వలిప్తానాం సతా మేతే దమాః స్మృతాః ।**

అభిమానంతో గర్వితుడైనవాడు ప్రపంచాన్నంతటినీ గడ్డిపరకవలె నీచంగా చూస్తాడు. తన కర్హతలేకున్నా అందరికంటె విలువైన ఆసనంపై కూర్చోవాలనుకుంటాడు.



ఇంతవరకు చెప్పబడిన విద్య, శౌర్యము మొదలైనవి గర్వం కలవారికి వికారాన్ని కలిగిస్తాయి. మంచివారికి శాంత్యాదులనే కలిగిస్తాయి.

**విద్యాయా శ్చ ఫలం జ్ఞానం వినయ శ్చ ఫలం శ్రియః ॥ ౯౪**
**యజ్ఞదానే బలఫలం సద్రక్షణ ముదాహృతమ్ ।**

విద్యకు ఫలం జ్ఞానము మరియు వినయము, సంపదకు ఫలము యజ్ఞము, దానముచేయటం, బలానికి ఫలము సత్పురుషులను కాపాడట మని తెలియవలెను.

**నామితాః శత్రవః శౌర్యఫలం చ కరదీకృతాః ॥ ౯౫**

**శమో దమ శ్చార్జవం చా భిజనస్య ఫలం త్విదమ్ ।**
**మానస్య తు ఫలం చైత త్సర్వే స్వసదృశా ఇతి ॥ ౯౬**

పరాక్రమానికి ఫలము ఓడించబడిన శత్రువులు, కప్పంచెల్లించేరాజులు. అభిజనానికి ఫలము, శాంతము, ఇంద్రియ నిగ్రహము, సరల వర్తనము అనేవి. అభిమానానికి ఫలము అందరూ తనవలెనే గౌరవించ దగిన వారని తలచటం.

**సువిద్యా మంత్రభైషజ్యస్త్రీరత్నం దుష్కులా దపి ।**
**గృహ్ణీయా త్సుప్రయత్నేన మాన ముత్సృజ్య సాధకః ॥ ౯౭**

మంచి విద్యను, మంత్రాన్ని, ఔషధాన్ని, ఉత్తమస్త్రీని తక్కువ కులం నుంచి అయినా సరే అభిమానం వదిలి స్వీకరించాలి. కార్యసాధకునికి ఇది చాలా ముఖ్యము.

**ఉపేక్షేత ప్రణష్టం య త్ప్రాప్తం య త్త దుపాహరేత్ ।**
**న బాలం న స్త్రియం చాతిలాలయే త్తాడయే న్నహి ॥ ౯౮**

నష్టమైన దాన్నిగురించి ఉపేక్షించాలి. ఏదిలభించిందో దాన్ని స్వీకరించాలి. పిల్లలను, స్త్రీలను ఎక్కువగా లాలించటంకాని, కొట్టటం కాని చేయవద్దు.

**విద్యాభ్యాసే గృహకృత్యే తా వుభౌ యోజయే త్క్రమాత్ ।**

**యాచకాద్యైః ప్రార్థితః స న్న తీక్ష్ణం చోత్తరం వదేత్ ।**
**తత్కార్యం తు సమర్థ శ్చే త్కుర్యా ద్వా కారయీత చ ॥** 109

యాచకులు మొదలైనవారు ఏదైన కోరినప్పుడు వారికి కఠినంగా సమాధాన మీయవద్దు. తనకు సాధ్యమైతే ఆపనిని చేయవచ్చు లేదా చేయించవలెను.

**దాతౄణాం ధార్మికాణాం చ శూరాణాం కీర్తనం సదా ।**
**శ్రుణుయా త్తు ప్రయత్నేన తచ్ఛిద్రం నైవ లక్షయేత్ ॥** 110

దాతల యొక్క, ధార్మికుల యొక్క, పరాక్రమం కలవారి యొక్క ప్రశంసను ఎల్లప్పుడు యత్నపూర్వకంగా వినాలి. వారిలోని లోపాలను పరిశీలించవద్దు.

**కాలే హితమితాహారవిహారీ విఘసాశనః ।**
**అదీనాత్మా చ సుస్వప్నః శుచిః స్యా త్సర్వదా నరః ॥** 111

నరుడు నియమితకాలంలో హితము, మితము అయిన ఆహారాన్ని భుజిస్తూ, సంచరిస్తూ, యజ్ఞశేషాన్ని ఆరగిస్తూ, దీనత్వం లేనివాడై, మంచినిద్రకలవాడై మనోవాక్కర్మలతో శుద్ధుడుగా ఉండాలి.

**కుర్యా ద్విహార మాహారం నిర్హారం విజనే సదా ।**
**వ్యవసాయీ సదా చ స్యాత్ సుఖం వ్యాయామ మభ్యసేత్ ॥** 112

ఆహారము, విహారము, మలాది విసర్జనము ఎప్పుడూ ఏకాంతప్రదేశంలో చేయాలి. ఎప్పుడూ ఏదో పనిచేస్తూ ఉండాలి. సులభ సాధ్యమైన వ్యాయామాన్ని అభ్యసించాలి.

**అన్నం న నింద్యా త్సుస్వస్థః స్వీకుర్యా త్ప్రీతిభోజనమ్ ।**
**ఆహారం ప్రవరం విద్యాత్ షడ్రసం మధురోత్తరమ్ ॥** 113

అన్నాన్ని దూషించకూడదు. ఆరోగ్యవంతుడైనవాడు ప్రీతి పూర్వకంగా పెట్టిన ఆహారాన్ని స్వీకరించాలి. ఉప్పు మొదలైన ఆరురుచులు కలిగి తీపి అధికంగా ఉన్నభోజనము శ్రేష్ఠమైనదిగా గుర్తించాలి.



**విహారం చైవ స్వస్త్రీభి ర్వేశ్యాభి ర్న కదా చన ।**
**నియుద్ధం కుశలైః సార్ధం వ్యాయామం నతిభి ర్వరమ్ ॥** 114

తన స్త్రీతోనే పురుషుడు విహరించాలి. వేశ్యలతో పొందు ఎన్నటికీ పనికిరాదు. ముష్టి యుద్ధము నేర్పుకలవారితోనే చేయాలి. వ్యాయామాన్ని వినయవంతులతో చేయాలి.

**హిత్వా ప్రాక్పశ్చిమౌ యామౌ నిశి స్వాపో వరో ఘతః ।**
**దీనాంధపంగుబధిరా నోపహాస్యాః కదా చన ॥** 115

రాత్రిపూట మొదటి, చివరి జాములను విడిచి తక్కిన సమయంలో నిద్రించాలి. దీనులు, గుడ్డివారు, కుంటి చెవిటివారు కనిపించినప్పుడు వారిని అపహాస్యం చేయకూడదు.

**నా కార్యే తు మతిం కుర్యాత్ ద్రాక్స్వకార్యం ప్రసాధయేత్ ।**
**ఉద్యోగేన బలేనైవ బుద్ధ్యా ధైర్యేణ సాహసాత్ ॥** 116

**పరాక్రమేణార్జవేన మాన ముత్సృజ్య సాధకః ।**

చెడుపని చేయటానికి సంకల్పించవద్దు. తన పనిని శీఘ్రంగా నెరవేర్చుకోవాలి. కార్యసాధకుడు అభిమానం వదిలి, ప్రయత్నముతో, బలంతో, తెలివితో, ధైర్యంతో, సాహసంతో, పరాక్రమంతో, సరళ స్వభావంతో తన కార్యాన్ని సాధించాలి.

**యది సిద్ధ్యతి యేనార్థః కలహేన వర స్తు సః ॥** 117
**అన్యథా యుర్ధనసుహృ ద్యశఃసుఖహరః స్మృతః ।**

కలహంతో కార్యము సఫల మయ్యే పక్షంలో ఆ కలహం మంచిదే. కానియెడల అది ఆయువును, ధనాన్ని, మిత్రులను, కీర్తిని, సుఖాన్ని కూడ లేకుండా చేస్తుంది.

**నానిష్టం ప్రవదే త్కస్మి న్నచ్ఛి ద్రం కస్య లక్షయేత్ ॥** 118
**ఆజ్ఞాభంగ స్తు మహతాం రాజ్ఞః కార్యో నవై క్వచిత్ ।**

ఎవరి విషయంలోనూ అప్రియంగా మాట్లాడవద్దు. ఎవరి లోపాలను వెదుకవద్దు. మహాపురుషులయొక్క, రాజుయొక్క ఆజ్ఞను ఎప్పుడూ అతిక్రమించరాదు.

అసత్కార్యనియోక్తారం గురుం వాపి ప్రబోధయేత్ ॥ 119
నాతిక్రమే దపి లఘుం క్వచి త్సత్కార్యబోధకమ్ ।

చెడు కార్యంచేయుమని పురికొల్పే గురువునైనా తగువిధంగా ప్రబోధించాలి. మంచి విషయాలను బోధించేవాడు సామాన్యుడైనా అతని మాటను నిరాకరించరాదు.

కృత్వా స్వతంత్రాం తరుణీం స్త్రియం గచ్ఛే న్నవై క్వచిత్ ॥ 120

స్త్రియో మూల మనర్థస్య తరుణ్యాః కిం పరైః సహ ।
న ప్రమాద్యే న్మదద్రవ్యై ర్న విముహ్యే త్కుసంతతౌ ॥ 121

యువతి అయిన స్త్రీని స్వతంత్రంగా వదలి ఎక్కడికీ వెళ్లకూడదు. పరపురుషులతో కలిసి ఉండటంతో స్త్రీలు అనర్థానికి మూలమవుతారు. ఇకవారు పడుచువారైతే చెప్పేది ఏమి? మత్తు పదార్థాలను సేవించి మైకంలో మునుగవద్దు. దుష్టసంతానంపై వ్యామోహం వదలాలి.

సాధ్వీ భార్యా పితృపత్నీ మాతా బాలః పితా స్నుషా ।
అభర్తృకాఽనపత్యా యా సాధ్వీ కన్యా స్వసాపి చ ॥ 122

మాతులానీ భ్రాతృభార్యా పితృమాతృస్వసా తథా ।
మాతామహోఽన పత్యశ్చ గురుశ్వశురమా తులాః ॥ 123

బాలోఽపితా చ దౌహిత్రో భ్రాతా చ భగినీసుతః ।
ఏతేఽవశ్యం పాలనీయాః ప్రయత్నేన స్వశక్తితః ॥ 124

అవిభవే చాపి విభవే పితృమాతృకులం సుహృత్ ।
పత్న్యాః కులం దాసదాసీభృత్యవర్గాం శ్చ పోషయేత్ ॥ 125

వికలాంగాన్ ప్రవ్రజితాన్ దీనానాథాం శ్చ పాలయేత్ ।

సుశీల అయిన భార్య, సవతితల్లి, కన్నతల్లి, కొడుకు, తండ్రి, కోడలు, భర్త, సంతానములేనిది సాధ్విఅయిన కన్య, పతిపుత్ర రహితసోదరి, మేనమామభార్య, సోదరుని



భార్య, తల్లి దండ్రుల తోబుట్టుస్త్రీలు, సంతాన నష్టంకల తల్లితండ్రి, గురువు, భార్యతండ్రి, మేనమామ, తండ్రి లేనిబాలుడు, కూతురు కొడుకు, తమ్ముడు, మేనల్లుడు -- వీరందరిని తనశక్తి ననుసరించి తప్పక పోషించాలి. ధన వసతి ఉన్నా, లేకున్నా అది బాధ్యతగా తలచాలి. సంపద ఉంటే తల్లిదండ్రుల, మిత్రుల, భార్యయొక్క వంశపువారిని, దాసదాసీ జనాన్ని, సేవకులను గూడ పోషించాలి. ఇది అంతా వారివారి శక్తి, అవకాశాన్నిబట్టి చేయవలసి ఉంటుంది.

కుటుంబభరణార్థేషు యత్నవా న్న భవే చ్చ యః ॥ 126
తస్య సర్వగుణైః కిన్ను జీవ న్నేవ మృత శ్చ సః ।

కుటుంబ పోషణ భారంవిషయంలో ఎవడు ప్రయత్నంచేయడో, అతడు ఎన్ని గుణాలు కలిగి ఉన్నప్పటికీ జీవన్మృతుడే అని చెప్పాలి.

న కుటుంబం భృతం యేన నాశితాః శత్రవోఽపి న ॥ 127
ప్రాప్తం సంరక్షితం నైవ తస్య కిం జీవితేన వై ।

ఎవనిచే కుటుంబం పోషింపబడదో, శత్రువులు నాశనం చేయబడరో, లభించిన సంపద రక్షింప బడదో అటువంటి వాని జీవితంతో ప్రయోజనమేమి?

స్త్రీభి ర్జితో ఋణీ నిత్యం సుదరిద్ర శ్చ యాచకః ॥ 128
గుణహీనోఽర్థహీనఃసన్ మృతా ఏతే సజీవికాః ।

స్త్రీలకులొంగినవాడు, అప్పులపాలైనవాడు, మిక్కిలిపేదవాడు, భిక్షుకుడు, మంచిగుణాలు లేనివాడు, ధనహీనుడు, వీరందరూ ప్రాణాలుండి కూడ చచ్చినవారితో సమానము.

ఆయు ర్విత్తం గృహచ్ఛిద్రం మంత్రమైథునభేషజం ॥ 129
దానమానాపమానం చ నవైతాని సుగోపయేత్ ।

తన ఆయువు, సంపద, ఇంటిలోని లోపాలు, మంత్రము, స్త్రీసంగమము, మందు,

చేసినదానము, గౌరవము, అవమానము ఇవి తొమ్మిది జాగ్రత్తగా దాచదగినవి.

**దేశాటనం రాజసభాప్రవేశ శ్శాస్త్రచిన్తనమ్ ॥** 130
**వేశ్యానిదర్శనం విద్వన్మైత్రీం కుర్యా దతంద్రితః ।**

దేశ సంచారము, రాజసభలో ప్రవేశము, శాస్త్రవిషయాల పరిశీలన, వేశ్యలదగ్గరికి వెళ్లటం, పండితులతో స్నేహం అనే పనులను జాగ్రత్తగా ప్రయత్నించి చేయాలి.

**అనేకే చ తథా ధర్మాః పదార్థాః పశవో నరాః ॥** 131
**దేశాటనా త్స్వానుభూతాః పర్వతా దేశరీతయః ।**

దేశసంచారం వలన అనేకధర్మాలు, వస్తువులు, జంతువులు, మనుష్యులు, పర్వతాలు, ఆయాదేశాల ఆచారాలు స్వయంగా అనుభవంలోకి వస్తాయి.

**కీదృశా రాజపురుషా న్యాయాన్యాయం చ కీదృశమ్ ॥** 132
**మిథ్యావివాదినః కేచ కేవై సత్యవివాదినః ।**
**కీదృశీ వ్యవహారస్య ప్రవృత్తిః శాస్త్రలోకతః ॥** 133
**సభాగమనశీలస్య తద్విజ్ఞానం ప్రజాయతే ।**

రాజోద్యోగులు ఎటువంటి వారు? న్యాయము అన్యాయము ఎటువంటివి? అసత్య వివాదాన్ని, నిజమైన వివాదాన్ని కల్పించే వారెవరు? శాస్త్రాన్ని, లోక మర్యాదను అనుసరించి వ్యవహార పరిశీలన, నిర్ణయం ఏవిధంగాఉండాలి? అనేవిషయాల పరిజ్ఞానం రాజసభలో ప్రవేశంకల వాళ్లకు లభిస్తుంది.

**నాహంకారీ చ ధర్మాన్ధః శాస్త్రాణాం తత్త్వచింతనైః ॥** 134
**ఏకం శాస్త్ర మధీయానో న వింద్యా త్కార్యనిర్ణయమ్ ।**
**స్యా ద్బహ్వాగమసందర్శీ వ్యవహారో మహా నత ః ॥** 135
**బుద్ధిమా నభ్యసే న్నిత్యం బహుశాస్త్రా ణ్యతంద్రితః ।**

శాస్త్రాలను చింతన చేయటం వలన మనిషి అహంకారం కలవాడు, ధర్మ



విషయంలో అంధుడు కాజాలడు. ఏదో ఒక శాస్త్రం చదివి కార్యనిర్ణయం చేయలేడు. అనేక శాస్త్రపరిచయ ముంటేనే వ్యవహారతత్త్వం తెలుస్తుంది. అందువలన బుద్ధిమంతుడు శ్రద్ధతో చాలా శాస్త్రాలను అభ్యసించాలి.

**తదర్థం తు గృహీత్వాపి తదధీనా న జాయతే ॥** 136
**వేశ్యా తథావిధా వాపి వశీకర్తుం నరం క్షమా ।**
**నేయా త్యస్య వశం తద్వత్ స్వాధీనం కారయే జ్జగత్ ॥** 137

వేశ్య, లేక జారిణి అయిన స్త్రీ ఒకనిధినాన్ని తీసుకొని కూడా, అతనికి పూర్తిగా వశం ఎట్లాకాదో, ఆ పురుషుణ్ణే తన అధీనం చేసుకుంటుందో, లోకాన్నే తనవశం చేసుకుంటుందో, ఆ విషయాలన్నీ పురుషునికి అనుభవంలో తెలుస్తాయి. అలాగే తాను ఎవరికీ వశం కాకుండా లోకాన్ని తన అధీనం చేసుకుంటాడు.

**శ్రుతిస్మృతిపురాణానా మర్థవిజ్ఞాన మేవ చ ।**
**సహవాసా త్పండితానాం బుద్ధిః పండా ప్రజాయతే ॥** 138

విద్వాంసుల సహవాసంవలన, వేదాల, శాస్త్రాల, పురాణాలలోని విషయాల విజ్ఞానము, యుక్తా యుక్త విచారణ చేయగల పండ (బుద్ధి) కలుగుతుంది. పండకలవాడే పండితుడని వ్యుత్ప త్త్యర్థము.

**దేవపిత్రతిథిభ్యోఽన్న మదత్వా నాశ్నీయా త్క్వచిత్ ।**
**ఆత్మార్థం యః పచే న్మోహా న్నరకార్థం స జీవతి ॥** 139

దేవతలకు, పితరులకు, అతిథులకు భోజనం పెట్టకుండా ఎప్పుడూ తాను భుజించవద్దు. ఎవడు కేవలం తనకొరకే భోజనం సిద్ధంచేసుకుంటాడో వాడు నరకాన్ని పొందుతాడు.

**మార్గం గురుభ్యో బలినే వ్యాధితాయ శవాయ చ ।**
**రాజ్ఞే శ్రేష్ఠాయ వ్రతినే యానగాయ సముత్సృజేత్ ॥** 140

ప్రయాణించేటప్పుడు పెద్దలు, బలవంతుడు, రోగగ్రస్తుడు, శవము, రాజు, శ్రేష్ఠుడు, సన్యాసి, వాహనంపై వెళ్లేవాడు ఎదురుపడితే వారికిదారినివదిలి ప్రక్కకుతొలగాలి.

**శకటా త్పంచహస్తం తు దశహస్తం తు వాజినః ।**
**దూరతః శతహస్తం చ తిష్ఠే న్నాగా ద్వృషా ద్దశ ॥** 141

ఎద్దు బండికి అయిదు మూరల దూరంలోను, గుఱ్ఱానికి పది మూరల దూరంలో, ఏనుగుకు వందమూరల దూరంలో, ఎద్దుకు పదిమూరల దూరంలో ఎడంగా ఉండాలి.

**శృంగిణాం నఖినాం చైవ దంష్ట్రిణాం దుర్జనస్య చ**
**నదీనాం వసతౌ స్త్రీణాం విశ్వాసం నైవ కారయేత్ ॥** 142

కొమ్ములుగలవి, గోళ్లుగలవి, కోరలుకలవి అగుజంతువులు, దుష్టుడు, నదుల వెంట ఉన్నగ్రామాలు, స్త్రీలు, వీటి విషయంలో ఎక్కువగా నమ్మకముంచ కూడదు.

**ఖాద న్న గచ్ఛే దధ్వానం నచ హాస్యేన భాషణమ్ ।**
**శోకం న కుర్యా న్నష్టస్య స్వకృతే రపి జల్పనమ్ ॥** 143

దారిలో ఆహారం భుజిస్తూ ప్రయాణించకూడదు. నవ్వుతోపాటు మాట్లాడవద్దు. నష్టమైన, మరణించిన వారిగురించి శోకించవద్దు. తానుచేసిన పనులను గురించి గొప్పగా చెప్పుకోవద్దు.

**స్వశంకితానాం సామీప్యం త్యజే ద్వై నీచసేవనమ్ ।**
**సంలాపం నైవ శ్రుణుయాత్ గుప్తః కస్యాపి సర్వదా ॥** 144

తనను శంకించే వారి సమీపంలో నివసించవద్దు. నీచులసేవను విడిచిపెట్టాలి. ఇతరుల సంభాషణను చాటుగా పొంచి ఉండి ఎప్పుడూ వినకూడదు.

**ఉత్తమై రననుజ్ఞాతం కార్యం నేచ్ఛే చ్ఛ తైః సహ ।**
**దేవై స్సాకం సుధాపానా ద్రాహో శ్ఛిన్నం శిరో యతః ॥** 145



పెద్దలసమ్మతి లేకుండా వారితోపాటు ఏ పనిలో పాలుపంచుకోవద్దు. దేవతలకు తెలియకుండా వారితోపాటు అమృతం తాగినందుకు రాహువు తల ఖండింపబడినది కదా!

**మహతో౽ ప్యసత్కృత మపి భవే త్త ద్భూషణాయ వై ।**
**విషపానం శివస్యైవ త్వన్యేషాం మృత్యుకారణమ్ ॥** 146
**తేజస్వీ క్షమతే సర్వం భోక్తుం వహ్ని రివానఘః ।**

మహాపురుషులు అసత్కార్యం చేసినా అదివారికి శోభనే కలిగిస్తుంది. సముద్రమథనంలో పుట్టిన విషాన్నారగించటం శివునికే శోభాకరమైంది. ఇతరులకు మృత్యుకారణమే. తేజస్సుకల వ్యక్తి, అగ్నిహోత్రునివలె అన్నిటినీ భుజించి జీర్ణించుకోగల సమర్థుడు.

**న సామ్ముఖ్యే గురోః స్థేయం రాజ్ఞః శ్రేష్ఠస్య కస్యచిత్ ॥** 147
**రాజా మిత్ర మితి జ్ఞాత్వా న కార్యం మానసేప్సితమ్ ।**

గురువుకు, రాజుకు, శ్రేష్ఠపురుషునికి ఎదురుగా నిలుచుండవద్దు. రాజు నాకు మిత్రుడు అనే భావంతో మనస్సుకు తోచినట్లు స్వేచ్ఛగా పనులు చేయకూడదు.

**నేచ్ఛే న్మూర్ఖస్య స్వామిత్వం దాస్య మిచ్ఛే న్మహాత్మనామ్ ॥** 148
**విరోధం న జ్ఞానలవదుర్విదగ్ధస్య రంజనమ్ ।**

మూర్ఖులను ప్రభువుగా ఉండాలని కోరుకోవద్దు. మహాపురుషుల దాస్యాన్ని కోరుకోవాలి. వారితో విరోధాన్ని కోరవద్దు. అల్పజ్ఞానంతో మిడిసిపడే వారిని సంతోషపరచటానికి ప్రయత్నించవద్దు.

**అత్యావశ్య మనావశ్యం క్రమా త్కార్యం సమాచరేత్ ॥** 149
**ప్రాక్పశ్చా ద్ద్రాగ్విలంబేన ప్రాప్తం కార్యం తు బుద్ధిమాన్ ।**

తెలివికలవాడు తనముందున్న పనులలో చాలముఖ్యమైనదాన్ని ముందుగా, తొందరగా; అంత అవసరంకానిదాన్ని తరువాత నిదానంగా క్రమంగా నెరవేర్చుకోవాలి.

**పిత్రాజ్ఞప్తే వాపి మాతృవధరూపే సుపూజితా ॥** 150

**ధృతా గోతమపుత్రేణ హ్యకార్యే చిర కారితా ।**

తండ్రి ఆజ్ఞాపించినప్పటికి మాతృవధను, గౌతమపుత్రుడు శతానందుడు ఆచరించటంలో జాగుచేసినందున అతని ఆలస్యం గౌరవ పాత్రమైంది. ఎందుకనగా కోపం తగ్గిన తరువాత గౌతముడు అహల్యవధను కోరలేదు.

**ప్రేమ్ణా సమీపవాసేన స్తుత్యా నత్యా చ సేవయా ॥** 151

**కౌశలేన కలాభి శ్చ కథాభి ర్జ్ఞాన తోఽపి చ ।**

**ఆదరే ణార్జవే నైవ శౌర్యా ద్దానేన విద్యయా ॥** 152

**ప్రత్యుత్థానాభిగమనై రానందస్మితభాషణైః ।**

**ఉపకారైః స్వాశయేన వశీకుర్యా జ్జగ త్సదా ॥** 153

ప్రేమతో, దగ్గరగా ఉండటంతో, పొగడ్తతో, నమస్కారంతో, సేవతో, నేర్పుతో, కళల ద్వారా, ప్రసంగ కథలతో, జ్ఞానం వలన, గౌరవంతో, సరళస్వభావంతో, పరాక్రమంతో, దానగుణంతో, విద్యచేత, లేచి ఎదురుగా వెళ్లి స్వాగతం చెప్పటంతో, సంతోషంతో. నవ్వుతూ మాట్లాడటంవలన, ఉపకారాలు చేయటం ద్వారా, స్వచ్ఛమైన అంతఃకరణతో లోకంలోని జనులను తనకు వశంగా చేసుకోవాలి.

**ఏతే వశ్యకరోపాయా దుర్జనే నిష్ఫలాః స్మృతాః ।**

**తత్సన్నిధిం త్యజే త్ప్రాజ్ఞః శక్త స్తం దండతో జయేత్ ॥** 154

**ఛలభూతై స్తు తద్రూపై రుపాయై రేభి రేవవా ।**

వశీకరణవిషయంలో చెప్పబడిన ఈ ఉపాయాలన్నీ చెడ్డవారి విషయంలో వ్యర్థమవుతాయి. బుద్ధిమంతుడు వారి సాంగత్యాన్ని విడువాలి. సమర్థుడైతే దండించాలి. లేదా పూర్వం చెప్పిన ఉపాయాలనే కపటంగా ప్రయోగించి స్వాధీనం చేసుకోవాలి.

**శ్రుతిస్మృతిపురాణానా మభ్యాసః సర్వదా హితః ॥** 155

**సాంగానాం సోపవేదానాం సకలానాం నరస్య హి ।**



మనిషికి, వేదాలు, స్మృతులు, పురాణాలు, వేదాంగాలు, ఉపవేదాలు అనేవాటి అన్నిటి అధ్యయనము ఎల్లప్పుడూ హితకరము. అందువలన వాటి అధ్యయనానికి ప్రయత్నించాలి.

**మృగయాక్షాః స్త్రియః పానం వ్యసనాని నృణాం సదా ॥** 156

**చత్వా ర్యేతాని సంత్యజ్య యుక్త్యా సంయోజయే త్క్వచిత్ ।**

వేట, జూదము, పరస్త్రీసాంగత్యము, మద్యపానము అనే నాలుగు మనుష్యులకు వ్యసనాలు. వీటిని పరిత్యజించాలి. అవసరమైనప్పుడు వీటినే యుక్తిపూర్వకంగా ఉపయోగించాలి.

**కూటేన వ్యవహారం తు వృత్తిలోపం న కస్యచిత్ ॥** 157

**న కుర్యా చ్చిన్తయే త్కస్య మనసా ప్యహితం క్వచిత్ ।**

ఎవరితోగాని కపటంతో వ్యవహరించకూడదు. ఎవరి జీవితముకు హానికల్గించవద్దు. ఎవరికీ, ఎప్పుడూ అపకారాన్ని మనస్సులో గూడ ఆలోచించవద్దు.

**తత్కార్యం తు సుఖం యస్మా ద్భవేత్ ద్వైకాలికం దృఢమ్ ॥** 158

**మృతే స్వర్గం జీవతి చ వింద్యా త్కీర్తిం దృఢాం శుభామ్ ।**

ఏ పనివలన రెండు కాలాల్లో దృఢమైన సుఖంకలుగుతుందో, మరణించినప్పుడు స్వర్గము, జీవించి ఉన్నప్పుడు మంచికీర్తి కలుగుతుందో, అటువంటి పనిని చేయాలి.

**జాగర్తి చ సచిన్తో య ఆధివ్యాధిసుపీడితః ॥** 159

**జార శ్చోరో బలిద్విష్టో విషయీ ధనలోలుపః ।**

**కుసహాయీ కున్నపతి ర్భిన్నామాత్యసుహృత్ప్రజః ॥** 160

**కుర్యా ద్వృథా సమీక్ష్యైత త్సుఖం స్వప్యా చ్చిరం నరః ।**

మానసిక చింతతో, రోగాలతో బాధపడేవాడు, వ్యభిచారి, దొంగ, బలవంతునితో

విరోధంకలవాడు, విషయసుఖాసక్తుడు, డబ్బువ్యామోహంకలవాడు, దుష్టులతోడ్పాటు కలవాడు, విరక్తులైన ప్రజలు, మంత్రులు మొదలగు వారు కలరాజు - వీరంతా చింతతో రాత్రులందు నిద్రలేక బాధపడతారు. అందువలన బాగా ఆలోచించి రాత్రులలో సుఖంగానిద్రించే విధంగా పనులు చేయాలి.

**రాజ్ఞో నానుకృతిం కుర్యా న్నచ శ్రేష్ఠస్య కస్యచిత్ ॥** 161
**నైకో గచ్ఛే ద్వ్యాలవ్యాఘ్ర చోరేషు చ ప్రబాధితుమ్ ।**

రాజు లేదా ఎవరైనా ప్రముఖవ్యక్తి యొక్క చేష్టలను అనుకరించకూడదు. పాము, పులి, దొంగల వంటి వారినికొట్టటానికి, బంధించటానికి ఒంటరిగా వెళ్లవద్దు.

**జిఘాంసంతం జిఘాంసీయా ద్గురు మప్యాతతాయినమ్ ॥** 162
**కలహే న సహాయః స్యా త్సంరక్షే ద్బహునాయకమ్ ।**

తనను చంపాలని కోరుతున్న క్రూరుడైనవ్యక్తి గురువైనా అతణ్ణి చంపవలెను. ఇద్దరి పోట్లాటలో ఒక పక్షానికి సహాయం చేయవద్దు. చాలమందికి నాయకుడైనవాణ్ణి కాపాడాలి.

**గురూణాం పురతో రాజ్ఞో నచాసీత మహాసనే ॥** 163
**ప్రౌఢపాదో న తద్వాక్యం హేతుభి ర్వికృతిం నయేత్ ।**

గురువుల ఎదురుగా, రాజు ముందర గొప్ప ఆసనంపై కూర్చోవద్దు. కాళ్లు చాపుకొని కూర్చోకూడదు. వారి మాటలను తర్కవాదాలతో ఖండించరాదు.

**యత్కర్తవ్యం న జానాతి కృతం జానాతి చేతరః ॥** 164
**నైవ వక్తి చ కర్తవ్యం కృతం య శ్చోత్త మో నరః ।**

ఒకమనుష్యుడు ఏమి చేయదలచినాడో అది ఇతరులకు తెలియదు. చేసిన పనిని మాత్రమే వారు తెలుసుకోగలరు. ఉత్తముడు తాను చేయబోయేది చెప్పడు. చేసిన పనిని గూర్చి గొప్పగా చెప్పుకోడు.

**న ప్రియాకథితం సమ్య జ్మ న్యేతానుభవం వినా ॥** 165
**అపరాధం మాతృస్నుషాభ్రాతృపత్నీసపత్నిజమ్ ।**



తల్లి, కోడలు, సోదరునిభార్య, సవతి. వీరి విషయంలో తనభార్య చెప్పిన నేరారోపణ మాటలను స్వయంగా పరిశీలించక, తెలుసుకోకుండా నిజాలని నమ్మవద్దు.

**అనృతం సాహసం మాయా మూర్ఖత్వ మతిలోభతా ॥** 166
**అశౌచం నిర్దయం దర్పః స్త్రీణా మష్టౌ స్వదుర్గుణాః ।**

అబద్ధమాడటం, ఆలోచింపక పనులుచేయటం, మాయోపాయాలు,మూర్ఖత్వం, ఎక్కువ దురాశ, అపరిశుభ్రత, దయలేక పోవటం, అహంకారము, ఈ ఎనిమిది స్త్రీలకు సహజ దుర్గుణాలు.

**షోడశాబ్దా త్పరం పుత్రం ద్వాదశాబ్దా త్పరం స్త్రియమ్ ॥** 167
**న తాడయే ద్దుష్టవాక్యైః పీడయే న్న స్నుషాదికమ్ ।**

కొడుకును పదహారు సంవత్సరాల తరువాత, స్త్రీని పన్నెండేండ్ల తరువాత కొట్ట కూడదు. కోడలు మొదలయిన వారిని కఠిన వాక్యాలతో బాధించకూడదు.

**పుత్రాధికా శ్చ దౌహిత్రా భాగినేయా శ్చ భ్రాతరః ॥** 168
**కన్యాధికాః పాలనీయా భ్రాతృభార్యా స్నుషా స్వసా ।**

తన కూతురి కొడుకులు, మేనల్లుళ్లు, సోదరులు తనకొడుకులకంటె ఎక్కువగా పోషింపదగినవారు. అట్లే సోదరుని భార్య, కోడలు, సోదరి, కూతురికంటె ఎక్కువ జాగ్రత్తగా రక్షించదగినవారు.

**ఆగమార్థం హి యతతే రక్షణార్థం హి సర్వదా ॥** 169
**కుటుంబపోషణే స్వామీ తదన్యే తస్కరా ఇవ ।**

కుటుంబ పోషణ కొరకు ధన సంపాదనకు, దాని సంరక్షణకు ఎవడు ప్రయత్నిస్తాడో వాడే గృహయజమాని. ఇతరులంతా దొంగలవంటి వారు.

**అనృతం సాహసం మౌర్ఖ్యం కామాధిక్యం స్త్రియాం యతః ॥** 170
**కామా ద్వినైకశయనే నైవ సుప్యాత్ స్త్రియా సహ ।**

అసత్యము, సాహసము, మూర్ఖత్వము, ఎక్కువ కామము స్త్రీలకు సహజ లక్షణాలు కనుక సంభోగ సమయంలో తప్ప ఇతర కాలంలో స్త్రీలతో ఎప్పుడూ ఏకశయ్యపై పరుండవద్దు.

**దృష్ట్వా ధనం కులం శీలం రూపం విద్యాం బలం వయః ॥** 171
**కన్యాం దద్యా దుత్తమం చే న్మైత్రీం కుర్యా దథా త్మనః ।**

డబ్బు, సంపద, వంశము, ప్రవర్తన, అందము, చదువు, బలము, వయస్సు అనే విషయాలన్నీ విచారించి వరుణికి కన్యనీయాలి. అన్ని విధాల శ్రేష్ఠుడైతేనే స్నేహం చేయాలి.

**భార్యార్థినం వయోవిద్యారూపిణం నిర్ధనం త్వపి ॥** 172
**న కేవలేన రూపేణ వయసా న ధనేన చ ।**

వయస్సు, చదువు, అందము కలిగి భార్యను కోరుతున్న వ్యక్తి లభించినప్పుడు ధనహీనుడైనా అతనికి కన్యనీయవచ్చును. కేవలం రూపాన్ని, డబ్బును, వయస్సును చూచి వివాహంచేయరాదు.

**ఆదౌ కులం పరీక్షేత తతో విద్యాం తతో వయః ॥** 173
**శీలం ధనం తతో రూపం దేశం పశ్చా ద్వివాహయేత్ ।**

వరుణి విషయంలో మొట్టమొదట వంశమును, తరువాత విద్యను, వయస్సును, శీలాన్ని, సంపదను, అందాన్ని, ప్రదేశాన్ని క్రమంగా పరిశీలించి తరువాత వివాహం జరిపించాలి.

**కన్యా వరయతే రూపం మాతా విత్తం పితా శ్రుతమ్ ॥** 174
**బాంధవాః కుల మిచ్ఛన్తి మిష్టాన్నమితరే జనాః ।**

వివాహ విషయంలో కన్య వరుణి రూపాన్ని, తల్లి సంపదను, తండ్రి విద్యను, బంధువులు వంశమర్యాదను పరిశీలిస్తారు. తక్కినవారు రుచికరమైన విందుభోజనాన్ని కోరుకుంటారు.



**భార్యార్థం వరయే త్కన్యా మసమానర్షిగోత్రజామ్ ॥** 175
**భ్రాతృమతీం సుకులాం చ యోనిదోషవివర్జితామ్ ।**

భార్యగా స్వీకరించటానికి ఋషులు, గోత్రము సమానం కాని ఇంటి కన్యను, సోదరులు కలదానిని, మంచి వంశంలో పుట్టిన దాన్ని దోష రహితమైన పుట్టుక కలదాన్ని ఎన్నుకోవాలి.

**క్షణశః కణశ శ్చైవ విద్యా మర్థం చ సాధయేత్ ॥** 176
**న త్యాజ్యౌ తు క్షణకణౌ నిత్యం విద్యాధనార్థినా ।**

ప్రతిక్షణము శ్రమించి విద్యను, ఒక్కొక్క కణము చొప్పున ధనాన్ని సంపాదించాలి. విద్యను కోరేవాడు క్షణాన్ని, ధనాన్ని కోరేవాడు కణాన్ని కూడ ఎప్పుడూ విడువకూడదు.

**సుభార్యాపుత్రమిత్రార్థం హితం నిత్యం ధనార్జనమ్ ॥** 177
**దానార్థం చ వినా త్వేతైః కిం ధనై శ్చ జనై శ్చ కిమ్ ।**

మంచి భార్యను, కుమారుణ్ణి, మిత్రులను పోషించటానికి, దానంచేయటానికి ఎల్లప్పుడూ ధనాన్ని సంపాదించటంమంచిది. ఆ భార్యాదులు లేనప్పుడు ధనంతోకాని, ధనంలేకుండా భార్యాదులతో కాని ప్రయోజనములేదు.

**భావిసంరక్షణక్షమం ధనం యత్నేన రక్షయేత్ ॥** 178
**జీవామి శతవర్షం తు నందామి చ ధనేన వై ।**
**ఇతి బుద్ధ్వా సంచినుయా ద్ధనం విద్యాదికం సదా ॥** 179

తరువాతి కాలంలో తమకవసరమయ్యే ధనాన్ని ప్రయత్నపూర్వకంగా దాచుకోవాలి. నూరు సంవత్సరాలు జీవిస్తాను, డబ్బుతో సుఖిస్తాను అనే తలంపుతో ధనాన్ని, చదువుమొదలగు వాటిని కూడబెట్టాలి.

**పంచవింశత్యబ్దపూరం తదర్థం వా తదర్థకమ్ ॥**
**విద్యాధనం శ్రేష్ఠతరం తన్మూల మితర ద్ధనమ్ ॥** 180
**దానేన వర్ధ తే నిత్యం న భారాయ న నీయతే ।**

ఇరవై అయిదు సంవత్సరాల కాలం, లేదా దానిలో సగం, లేక అందులో సగం కాలం విద్యాభ్యాసానికి వినియోగించాలి. అన్ని ధనాలలో విద్యశ్రేష్ఠము. తక్కిన వన్నీదాని మూలంగా వచ్చేవే. విద్య దానం చేస్తే పెరుగుతుంది. అది మోయదగిన బరువుకాదు. ఎవరూ తీసుకొనిపోలేరు.

**అస్తి యావత్తు సధన స్తావ త్సర్వై స్తు సేవ్యతే ॥** 181
**నిర్ధన స్త్యజ్యతే భార్యాపుత్రాద్యైః సగుణో ప్యతః ।**

ధనవంతుడుగా ఉన్నంతకాలం అందరిచేత సేవింపబడుతాడు. ధనహీనుడు గుణవంతుడైనప్పటికి భార్యాపుత్రాదులచే కూడ విడువబడుతాడు.

**సంసృతౌ వ్యవహారాయ సారభూతం ధనం స్మృతమ్ ॥** 182
**అతో యతేత తత్ప్రాప్త్యై నరః సూపాయసాహసైః ।**

ప్రపంచంలో వ్యవహారం నడపటానికి ధనమే సారభూతము. అందువలన దాన్ని సంపాదించటానికి మంచి ఉపాయాలతో, సాధనాలతో ప్రయత్నించాలి.

**సువిద్యయా సుసేవాభిః శౌర్యేణ కృషిభి స్తథా ॥** 183
**కౌసీదవృద్ధ్యా పణ్యేన కలాభి శ్చ ప్రతిగ్రహైః ।**
**యయా కయా చాపి వృత్త్యా ధనవా న్స్యాత్త థా చరేత్ ॥** 184
**తిష్ఠన్తి సధనద్వారే గుణినః కింకరా ఇవ ।**

మంచి విద్యతో, చక్కని సేవలతో, పరాక్రమంతో, వ్యవసాయంతో, వడ్డీ వ్యాపారంతో, వర్తకంతో, కళల ద్వారా, దానాలు గ్రహించటంతో, ఏదో ఒక వృత్తి నవలంబించి ధనవంతుడు కావటానికి ప్రయత్నించాలి. ధనవంతుల ఇంటి వాకిలి ముందు గుణవంతులు కూడ సేవకులవలె నిలిచి ఉంటారు.

**దోషా అపి గుణాయన్తే దోషాయన్తే గుణా అపి ॥** 185
**ధనవతో నిర్ధనస్య నింద్యతే నిర్ధనో ఽఖిలైః ।**



ధనం కలవాని దోషాలు కూడ గుణాలుగా చలామణీ అవుతాయి. ధనహీనుని గుణాలు దోషాలుగా చూడబడుతాయి. పేదవాడు అందరిచే నిందింపబడుతాయి.

**సునిర్ధనత్వం ప్రాప్యైకే మరణం భేజిరే జనాః ॥** 186
**గ్రామా న్యైకే ఽ చలా న్యైకే నాశా న్యైకే ప్రవవ్రజుః ।**

అతి దరిద్రత్వాన్ననుభవించి ఎందరో మనుషులు మరణించారు. కొందరు ఇతర గ్రామాలకు, పర్వతాలకు వెళ్లగా మరికొందరు ఆత్మహత్యకొరకు వెళ్లిపోయారు.

**ఉన్మాద మేకే పుష్యన్తి యా న్త్యన్యే ద్విషతాం వశమ్ ॥** 187
**దాస్య మేకేచ గచ్ఛన్తి పరేషా మర్థహేతునా ।**

ధనసంపాదనకై విచారిస్తూ ఎందరో పిచ్చివారౌతారు, శత్రువుల అధీనులవుతారు, ధనంకొరకు ఇతరులకు దాస్యం చేయటానికి కొందరు పూనుకుంటారు.

**యథా న జానన్తి ధనం సంచితం కతి కుత్ర వై ॥** 188
**ఆత్మ స్త్రీపుత్రమిత్రాణి సలేఖం ధారయే త్త థా ।**

ఎంత ధనం సంపాదించిందీ, దానిని ఎక్కడ భద్రపరచిందీ తన భార్య, కుమారులు, మిత్రులు కూడ తెలుసుకోకుండా జాగ్రత్తపడాలి. దాచిన ధనం విషయం పత్రంలో వ్రాసి రహస్యంగా ఉంచాలి.

**నైవా స్తి లిఖితా దన్యత్ స్మారకం వ్యవహారిణామ్ ॥** 189
**న లేఖ్యేన వినా కుర్యా ద్వ్యవహారం సదా బుధః ।**

వ్యాపారం మొదలగు వ్యవహారాలు జరిపే వారికి వ్రాత పత్రం కంటె మరొక జ్ఞాపకాధారంలేదు. అందువలన బుద్ధిమంతుడు పత్రాలు లేకుండా ఎప్పుడూ వ్యవహారం జరుపకూడదు.

**నిర్లోభే ధనికే రాజ్ఞి విశ్వస్తే క్షమిణాం వరే॥** 190
**సుసంచితం ధనం ధార్యం గృహీతలిఖితం తు వా ।**

కష్టపడి సంపాదించిన ధనాన్ని, దురాశలేని ధనవంతుని దగ్గర, ఓర్పుగల మంచివాని వద్ద, రాజకోశంలో కాని దాచుకోవాలి. లేదా వ్రాతపూర్వకంగా పత్రం వ్రాసుకొని ఎవరి దగ్గరనైనా ఉంచాలి.

**మైత్ర్యర్థే యాచితం దద్యా దకుసీదం ధనం సదా ॥** 191
**తస్మిన్ స్థితం చే న్న బహుహానిక్ర చ్చ తథావిధమ్ ।**

స్నేహితుడైనవాడు సహాయంగా అప్పు అడిగితే వడ్డీలేకుండా అతనికి ఇవ్వాలి. మిత్రుణి దగ్గర అప్పుపైకము చాలా తీర్చకుండా మిగిలిపోయినా నష్టములేదు.

**దృష్ట్వా ఽధమర్ణం వృద్ధ్యాపి వ్యవహారక్షమం సదా॥** 192

**సబన్ధం సప్రతిభువం ధనం దద్యా చ్చ సాక్షిమత్ ।**
**గృహీతలిఖితం యోగ్యమానం ప్రత్యాగమే సుఖమ్ ॥** 193

**న దద్యా ద్వృద్ధి లోభేన నష్టం మూలధనం భవేత్ ।**

అప్పుఇచ్చేటప్పుడు, గ్రహీత వడ్డీతో కూడ తీర్చగల సమర్థుడా? అనే విషయాన్ని తెల్సుకొని ఇవ్వాలి. అటువంటప్పుడు ఏదైన వస్తువును కుదువపెట్టుకుని, లేదా ఎవరైనా జామీనుగా ఉండగా, సాక్షి ఎదురుగా కాగితం వ్రాయించుకొని ఇవ్వాలి. తిరిగి ఇవ్వటంలో కష్టంకాకుండా ఉండేవిధంగా తగినమోతాదులో అప్పుఇవ్వాలి. వడ్డీపై ఆశతో ఎవరికైనా అప్పు ఇస్తే మూలధనానికే హాని కలుగుతుంది.

**ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జః సుఖీ భవేత్ ॥** 194
**ధనం మైత్రీకరం దానే చాదానే శత్రుకారకమ్ ।**

ఆహారం విషయంలో, వ్యవహారంలోకూడ మొహమాటం, బిడియం విడిచినవాడు సుఖపడుతాడు. డబ్బు ఇచ్చినప్పుడు స్నేహాన్ని కలిగిస్తుంది, తిరిగి తీసుకునేటప్పుడు శత్రుత్వం కలిగిస్తుంది.

**కృత్వా స్వాన్తే తథౌ దార్యం కార్పణ్యం బహి రేవచ ॥** 195
**ఉచితం తు వ్యయం కాలే నరః కుర్యా న్న చాన్యథా ।**



మనుష్యుడు మనసులో ఔదార్యం ముంచుకొని, బయటికి మాత్రం పిసినారితనం ప్రకటిస్తూ, సమయం వచ్చినప్పుడు తగినంతఖర్చుచేయాలి. వృథావ్యయం చేయకూడదు.

**సుభార్యాపుత్రమిత్రాణి శక్త్యా సంరక్షయే ద్ధనైః ॥** 196

**నాత్మా పున రతో త్మానం సర్వైః సర్వం పున ర్భవేత్ ।**
**పశ్యతి స్మ సజీవ శ్చే న్నరో భద్రశతాని చ ॥** 197

గుణవతి అయిన భార్యను, కొడుకులను, మిత్రులను తనధనంతో శక్తికొద్దీ పోషించాలి. వారందరి ద్వారా తననుతాను రక్షించుకోవాలి. అన్నీ తిరిగి లభించవచ్చు కాని తాను మళ్లీలభించడు కదా! బ్రతికి ఉంటే వంద శుభాలను పొందవచ్చు.

**సదారప్రౌఢపుత్రాన్ ద్రాక్ శ్రేయో ఽర్థీ విభజే త్పితా ।**
**సదారభ్రాతరః ప్రౌఢాః విభజేయుః పరస్పరమ్ ॥** 198

**ఏకోదరా అపి ప్రాయో వినాశాయాన్యథా ఖలు ।**

శ్రేయస్సుకోరే తండ్రి, వివాహితులై ప్రయోజకులైన కుమారులకు ఆస్తి విభాగం జరిపించాలి. అదేవిధంగా అన్నదమ్ములు కూడ గృహస్థులై, ప్రయోజకులైనప్పుడు పరస్పరం విభాగాలు చేసుకోవాలి. అలాకానిచో ఏ కోదరులైనా వారిలోభేదాలు పుట్టి అనర్థం కలుగవచ్చు.

**నైకత్ర సంవసే చ్చాపి స్త్రీద్వయం మనుజస్య తు ॥** 199
**కథం వసే త్త ద్బహుత్వం పశూనాం తు నరద్వయమ్ ।**

ఇద్దరు మానవ స్త్రీలు, ఇద్దరు పురుషులు రెండు పశువులు ఒక చోట కలిసి ఉండజాలవు. అటువంటప్పుడు చాలమంది స్త్రీ పురుషులు, పెక్కుపశువులు ఒకచోట ఎలా ఉండగలుగుతాయి?

**విభజేయు ర్న తత్పుత్రా యద్ధనం వృద్ధికారణమ్ ॥** 200
**అధమర్ణస్థితం చాపి యద్దేయం చౌత్త మర్ణికమ్ ।**

కొడుకులు తండ్రి ఆస్తిని పంచుకునేటప్పుడు ఎవరికైనా వడ్డీకి ఇచ్చిన అప్పుధనాన్ని, అతడెవరికైనా ఇవ్వవలసిన ఋణాన్ని విభజించుకోవద్దు. అవి తండ్రికే వదిలివేయాలి.

**యస్యేచ్ఛే దుత్తమాం మైత్రీం కుర్యా న్నార్థాభిలాషకమ్ ॥** 201

**పరోక్షే తద్రహశ్చారం తత్స్త్రీసంభాషణం తథా ।**
**తన్న్యూనదర్శనం నైవ తత్ప్రతీపవివాదనమ్ ॥** 202

**అసాహాయ్యం చ తత్కార్యే హ్యనిష్టోపేక్షణం నచ ।**

ఎవరితో మంచిస్నేహం చేయగోరుతామో వారితో డబ్బుకు సంబంధించిన వ్యవహారాలు పెట్టుకోవద్దు. వారి ఏకాంతగృహాలకు వెళ్లటం, వారి స్త్రీలతో మాట్లాడటం పనికిరాదు. వారిలోపాలను పరిశీలించటం, వారికి వ్యతిరేకంగా మాట్లాడటం, వారి పనులలో సహాయపడకపోవటం, కష్టంవచ్చినప్పుడు వారినిపట్టించుకోకపోవటం. ఇవన్నీ చేయరాదు.

**సకుసీద మకుసీదం ధనం య చ్చోత్తమర్ణికమ్ ॥** 203

**దద్యా దగృహీత మివ నోభయోః క్లేశకృ ద్యథా ।**
**నాసాక్షిమ చ్చాలిఖిత మృణపత్రస్య పృష్ఠతః ॥** 204

వడ్డీ కలదైనా, లేనిదైనా ఋణదాతకు ఇవ్వవలసిన అప్పును ఇరువురికీ కష్టం కలగకుండా తిరిగి ఇచ్చివేయాలి. సాక్షి, ఋణపత్రమున్నప్పటికీ వాటిని పరిగణించకుండా ఋణాన్ని తీర్చివేయాలి.

**ఆత్మపితృమాతృగుణైః ప్రఖ్యాత శ్చోత్తమోత్తమః ।**
**గుణై రాత్మభవైః ఖ్యాతః పైతృకై ర్మాతృకైః పృథక్ ॥** 205

**ఉత్తమో మధ్యమో నీచో ఽధమో భ్రాతృగుణై ర్నరః ।**
**కన్యాస్త్రీభగినీభాగ్యో నరో ఽధమతమో మతః ॥** 206



తన యొక్క, తల్లి దండ్రుల యొక్క గుణాల ద్వారా ఎవడు ప్రసిద్ధుడవుతాడో, వాడు ఉత్తమోత్తము డనబడుతాడు. ప్రత్యేకంగా తన గుణాలతో ప్రసిద్ధుడు ఉత్తముడని, తండ్రి గుణాలచేత మధ్యముడని, తల్లిగుణాలచేత నీచుడని పేర్కొనబడతాడు. సోదరులగుణాలతో పేరు పొందినవాడు అధముడని, కూతురు, భార్య, సోదరి అనే వారి ద్వారా ప్రసిద్ధుడు అధమాధముడని తెలియాలి.

**భూత్వా మహాధనః సమ్య క్పోష్యవర్గం తు పోషయేత్ ।**
**అదత్త్వా యత్కించి దపి న నయే ద్దివసం బుధః ॥** 207

మనిషి మంచి మార్గంలో చాలా డబ్బుసంపాదించి, పోషింపదగినవారిని పోషించాలి. ఏ కొంచెమైనా ఎవరికీ ఇవ్వకుండా, బుద్ధిమంతుడు దివసాన్ని గడుపకూడదు.

**స్థితో మృత్యుముఖే చాహం క్షణ మాయు ర్నమాస్తి న ।**
**ఇతి మత్వా దానధర్మౌ యథేష్టౌ తు సమాచరేత్ ॥** 208

**న తౌ వినా మే పరత్ర సహాయా స్సన్తి చేతరే ।**
**దానశీలాశ్రయా ల్లోకో వర్తతే న శరాశ్రయాత్ ॥** 209

**భవన్తి మిత్రా దానేన ద్విషన్తో ఽపి చ కిం పునః ।**

నేను మృత్యువు ముఖంలో ఉన్నాను, నా ఆయుష్షు ఇక క్షణం కూడలేదు అనే తలంపుతో మనిషి దానధర్మాలు చేయాలి. ధానధర్మాలు తప్పనాకు ఇతర సహాయులెవ్వరూ పరలోకంలో తోడ్పడరు; అని తన ఇష్టానుసారం వాటినాచరించాలి. ఈ ప్రపంచము దానశీలులను ఆశ్రయించి నడుస్తున్నది కాని శరుల ఆశ్రయంతోకాదు. దానంచేత శత్రువులు కూడ మిత్రులవుతారన్నప్పుడు ఇక ఇతరుల సంగతి చెప్పవలసినదేమి?

**దేవతార్థం చ యజ్ఞార్థం బ్రాహ్మణార్థం గవార్థకమ్ ॥** 210

**య ద్దత్తం తత్పారలౌక్యం సంవిద్దత్తం తదుచ్యతే ।**

దేవతల కొరకు, యజ్ఞంకొరకు, బ్రాహ్మణుని కొరకు, గోవుల కొరకు దానం

చేయబడింది పరలోకంలో మేలు కలిగిస్తుంది. ఇది సంవిద్దత్తం (తప్పక ఇవ్వదగినది) అని చెప్పబడుతుంది.

**వందిమాగధమల్లాదినటనార్థం చ దీయతే ॥** 211
**పారితోష్యం యశో ఽర్థం తు శ్రియా దత్తం తదుచ్యతే ।**

వంది మాగధులు, మల్లులు, నటులు మొదలైన వారికి వారి వారి నైపుణ్యాలు చూపించినప్పుడు బహుమతిరూపంలో ఇచ్చే డబ్బు కీర్తికొరకు చేయబడుతుంది. అది శ్రియాదత్తమని వ్యవహరింపబడుతుంది.

**ఉపాయనీకృతం యత్తు సుహృత్సంబన్ధిబన్ధుషు ॥** 212
**వివాహాదిషు చాచారదత్తం హ్రీదత్తమేవ తత్ ।**

పెండ్లి మొదలగు శుభకార్యాలలో స్నేహితులకు, వియ్యాలవారికి, బంధువులకు ఆచారాన్ననుసరించి ఇవ్వబడే కట్నాలు, కానుకలు హ్రీదత్తమని, ఆచారదత్తమని పేర్కొంటారు.

**రాజ్ఞే చ బలినే దత్తం-కార్యార్థం కార్యఘాతినే ॥** 213
**పాపభీత్యా ఽథవా యచ్చ తత్తు భీదత్త ముచ్యతే ।**

రాజుకు, బలవంతునికి, కార్యవిఘ్నంకలిగించే వాణికి, పాపభయంతోకాని ఇవ్వబడేది భీదత్తమనబడుతుంది. భయంతో ఇచ్చేది కనుక అన్వర్థనామము.

**య ద్దత్తం హింస్రవృద్ధ్యర్థం నష్టం ద్యూతవినాశితమ్ ॥** 214
**చౌరై ర్హృతం పాపదత్తం పరస్త్రీసంగమార్థకమ్ ।**

హింసాకారుల అభివృద్ధికి ఇచ్చినది, పోగొట్టుకున్నది, జూదంలో ఓడిపోయినది, దొంగలచే అపహరింపబడింది, పరస్త్రీ సాంగత్యానికిచ్చింది, ఇవన్నీ పాపదత్తమని, 'నష్టం' అనీ చెప్పబడుతాయి.



**ఆరాధయతి యం దేవం త ముత్కృష్టతరం వదేత్ ॥** 215
**తన్న్యూనతాం నైవ కుర్యా జ్జోషయే త్తస్య సేవనమ్ ।**

ఏ భగవంతుణ్ణి తాను ఆరాధిస్తాడో, అతణ్ణే సర్వశ్రేష్ఠుడని పలకాలి. ఆ దేవతను కించపరచవద్దు. ప్రీతి పూర్వకంగా ఉపాసించాలి.

**వినా దానార్జవాభ్యాం చ భువ్యస్తి న.వశీకరమ్ ॥** 216
**దానక్షీణో వివర్ధిష్ణుః శశీ వక్రో ఽప్యతః శుభః ।**

దానము, సరళ స్వభావము తప్పలోకాన్ని వశంచేసుకోగలది మరొకటి లోకంలోలేదు. వృద్ధి పొందే స్వభావంకల చంద్రుడు అమృతదానంతో కృశించినా విదియనాడు వంకరగా ఉన్నాశుభుడుగా తలచబడతాడు.

**విచార్య స్నేహం ద్వేషం వా కుర్యా త్కృత్వా న చాన్యథా ॥** 217
**నాపకుర్యా న్నోపకుర్యా ద్భవతో ఽనర్థ కారిణౌ ।**

ఎవరితోనైనా స్నేహాన్ని లేదా విరోధాన్ని బాగా ఆలోచించి చేయాలి. చేసిన తరువాత దాన్ని మార్చవద్దు. స్నేహితునికి అపకారాన్ని, శత్రువుకు ఉపకారాన్ని చేయవద్దు. అట్లాచేసినట్లైతే వారు అనర్థకారులవుతారు.

**నాతిక్రౌర్యం నాతిశాఠ్యం ధారయే న్నాతిమార్దవమ్ ॥** 218
**నాతివాదం నాతికార్యాసక్తి మత్యాగ్రహం నచ ।**

మిక్కిలి క్రూరత్వము, ఎక్కువమొండి తనము, అతి మృదుత్వము కలిగి ఉండవద్దు. ఎక్కువ చర్చలు, పనులపై అధికమైన ఆసక్తి, మిక్కిలి మొండి పట్టుదల కూడ పనికిరావు.

**అతి సర్వత్ర నాశక మతో ఽత్యన్తం వివర్జయేత్ ॥** 219
**ఉద్వేజతే జనః క్రౌర్యా త్కార్పణ్యా దతినిందతి ।**

ఏ విషయంలోనైనా ఎక్కువతనం నాశాన్ని కలిగిస్తుంది. అందువల్ల అతిని విడువాలి. క్రూరత్వంవల్ల ప్రజలు భయపడి, పీనాసి తనంవల్ల ఎక్కువగా నిందిస్తారు.

**మార్దవా న్నైవ గణయే దపమానోఽతివాదతః ॥** 220
**అతిదానేన దారిద్ర్యం తిరస్కారోఽతిలోభతః ।**

మెతకతనంవల్ల జనం లెక్కచేయరు. ఎక్కువ వాదవివాదాలు చేయటంవల్ల అవమానం జరుగుతుంది. ఎక్కువ దానంచేయటంవలన బీదతనం, అతిలోభం వలన తిరస్కారమూ కలుగుతాయి.

**అత్యాగ్రహే న్నరస్యైవ మౌర్ఖ్యం సంజాయతే ఖలు ॥** 221
**అనాచారా ద్ధర్మహాని రత్యాచార స్తు మూర్ఖతా ।**

ఏదైనా విషయంలో ఎక్కువ పట్టుదల వలన మనిషికి మూర్ఖత్వం కలుగుతుంది. అనాచారంవలన ధర్మానికిహాని, అతిగా ఆచారం పాటించటం వలన మూర్ఖత్వమూ కలుగుతాయి.

**అధికోఽస్మీతి సర్వేభ్యో హ్యధికజ్ఞానవా నహమ్ ॥** 222
**ధర్మతత్త్వ మిదం చేతి నైవం మన్యేత బుద్ధిమాన్ ।**

"నేను అందరి కంటె గొప్ప వాడను, ఎక్కువ జ్ఞానం కలవాడను, ఇదే ధర్మ తత్త్వము" అని బుద్ధిమంతుడెప్పుడూ తలచరాదు.

**తిమింగిలగిలోఽప్యస్తి తద్గిలోఽప్యస్తి రాఘవః ॥** 223
**కశ్చిత్తు తద్గిలోఽస్తీతి మత్వా మన్యేత కర్హిచిత్ ।**

'తిమి' అనే చేపను తిమింగిలము తింటుంది. దాన్ని తిమింగిల గిలము మింగుతుంది. దాన్ని గూడ చంపి తినే రాఘవమనే చేప ఉంటుంది. దానిని మించినది మరొకటుంటుంది. అని ఆలోచించి నేను సర్వాధికుణ్ణని ఎప్పుడూ గర్వపడవద్దు.

**నేచ్ఛేత్ స్వామ్యంతు దేవేషు గోషు చ బ్రాహ్మణేషు చ ॥** 224
**మహానర్థకరం హ్యేతత్ సమగ్రకులనాశనమ్ ।**



దేవతల విషయంలో, గోవుల యందు, బ్రాహ్మణులయందు అధికారాన్ని కోరుకోవద్దు. అది గొప్ప అనర్థాన్ని కలిగించటమేకాక వంశనాశనాన్ని పూర్తిగా కలిగిస్తుంది.

**భజనం పూజనం సేవా మిచ్ఛే ద్దేవేషు సర్వదా ॥** 225
**న జ్ఞాయతే బ్రహ్మతేజః కస్మి న్కీదృ కృతిష్ఠితమ్ ।**

దేవతల, గోవుల, బ్రాహ్మణుల విషయంలో క్రమంగా ప్రార్థించటం, పూజించటం, సేవించటం అనేవి చేయాలి. ఎవరియందు, బ్రహ్మతేజస్సు ఏవిధంగా నెలకొని ఉన్నదో తెలియదు.

**పరాధీనం నైవ కుర్యా త్తరుణీం ధనపుస్తకే ॥** 226
**కృతం చే ల్లభతే దైవాద్ భ్రష్టాం నష్టం విమర్దితమ్ ।**

భార్యను, ధనాన్ని, పుస్తకాన్ని ఇతరుల అధీనంలో ఉంచకూడదు. అలా చేసినట్లయితే తిరిగి వచ్చినప్పుడు క్రమంగా పతితగా, కొంత తగ్గినదిగా, నలిగిపోయినదిగా అవి అందుతాయి.

**బహ్వర్థం న త్యజే దల్పహేతునాఽల్పం న సాధయేత్ ॥** 227

**బహ్వర్థవ్యయతో ధీమా నభిమానేన వై క్వచిత్ ।**
**బహ్వర్థవ్యయభీత్యా తు సత్కీర్తిం న త్యజే త్సదా ॥** 228

**భటానా మసదుక్త్యా తు నేర్ష్యే త్కుప్యే న్న తైః సహ ।**

చిన్నకారణంతో పెద్దవిషయాన్ని సాధించక వదలవద్దు. అభిమానంతో ఎక్కువ ధనాన్ని వెచ్చించి అల్పకార్యాన్ని సాధించవద్దు. ఎక్కువ వ్యయానికి భయపడి కీర్తికరమైన మంచిపనిని వదలవద్దు. భటులు చెడ్డగా మాట్లాడినప్పుడు వారిపై కోపించవద్దు, వారిపై అసూయ చెందవద్దు.

**లజ్జేతే చ సుహృ ద్యేన భిద్యతే దుర్మనా భవేత్ ॥** 229
**వక్తవ్యం న తథా కించి ద్వినోదేఽపి చ ధీమతా ।**

ఏమాటచేత మిత్రుడు సిగ్గు పడతాడో, భేదభావాన్ని పొందుతాడో, లేదా కలతచెందుతాడో అటువంటిమాటను తెలివికలవాడు వినోదానికి కూడ అనవద్దు.

**యస్మి న్సూక్తం దురుక్తం చ సమం స్యా ద్వా నిరర్థకమ్ ॥** 230
**న తత్ర ప్రలపేత్ ప్రాజ్ఞో బధిరేష్వివ గాయనః ।**

ఎవని ముందు మంచిమాట, చెడుమాట రెండూ సమానంగా లెక్కించ బడుతాయో, లేదా వ్యర్థంగా పరిణమిస్తాయో అటువంటి చోట బుద్ధిమంతుడు మాట్లాడకూడదు. అది చెవిటి వాని ముందు గాయకుడు పాడటం వంటిది.

**వ్యసనే సజ్జమానం హి యో మిత్రం నాభిపద్యతే ॥** 231
**అనునీయ యథాశక్తి తం నృశంసం విదు ర్బుధాః ।**

కష్టంలో బాధపడుతున్న మిత్రుణ్ణి, లేదా చెడు అలవాట్లకు లోనైన మిత్రుణ్ణి శక్తికొలది ఓదార్చి (నచ్చచెప్పి) ఆదుకోనివాణ్ణి పండితులు క్రూరుడని అంటారు.

**జ్ఞాతీనాం హి మిథోభేదే యన్మిత్రం నాభిపద్యతే ॥** 232
**సర్వయత్నేన మాధ్యస్థ్యం న తన్మిత్రం విదు ర్బు ధాః ।**

అన్నదమ్ములలో పరస్పర వివాదాలు కలిగితే మధ్యవర్తిగా ఉండి వారివిభేదాలను యథాశక్తి తొలగించటానికి మిత్రుడు ప్రయత్నించాలి. కానిచో అతడు మిత్రుడనిపించుకోడు.

**ఆజన్మసేవితం దానై ర్మానై శ్చ పరితోషితమ్ ॥** 233
**తీక్ష్ణవాక్యా న్మిత్ర మపి తత్కాలం యాతి శత్రుతామ్ ।**
**వక్రోక్తిశల్య ముద్ధర్తుం న శక్యం మానసం యతః ॥** 234

బాల్యం నుండి ఉపచారాలు పొంది, దాన గౌరవాలతో సంతోషంచెందిన మిత్రుడు కూడ కఠిన వాక్యంవలన శత్రువు అవుతాడు. మనస్సునుండి పరుష వాక్యమనే మేకును తొలగించటం సాధ్యంకాదు కదా.



**వహే దమిత్రం స్కంధేన యావ త్కా త్స్వబలాధికః ।**
**జ్ఞాత్వా నష్టబలం తం తు భింద్యా ద్ఘట మివాశ్మని ॥** 235

శత్రువు తనకంటె బలవంతుడుగా ఉన్నంతకాలం అతణ్ణి భుజంపై మోస్తున్నట్లుగా చూడాలి. అతని బలం తగ్గిన తరువాత కుండను శిలమీద వేసినట్లు నశింపజేయాలి.

**న భూషయ త్యలంకారో న రాజ్యం న చ పౌరుషమ్ ।**
**న విద్యా న ధనం తాదృ గ్యాదృ క్సౌజన్యభూషణమ్ ॥** 236

మనిషికి ఆభరణాలు కాని, రాజ్యం, పౌరుషంకాని, విద్యా ధనాలు కాని సౌజన్య మనే భూషణం కలిగించినంతగా శోభను కలిగించవు.

**అశ్వే జవో వృషే ధౌర్యం మణౌ కాన్తిః క్షమా నృపే ।**
**హావభావౌ చ వేశ్యాయాం గాయకే మధురస్వరః ॥** 237

**దాతృత్వం ధనికే శౌర్యం సైనికే బహుదుగ్ధతా ।**
**గోషు దమ స్తపస్విషు విద్వత్సు వావదూకతా ॥** 238

**సభ్యే ష్వపక్షపాత స్తు తథా సాక్షిషు సత్యవాక్ ।**
**అనన్యభక్తి ర్భృత్యేషు సుహితోక్తి శ్చ మంత్రిషు ॥** 239

**మౌనం మూర్ఖేషు చ స్త్రీషు పాతివ్రత్యం సుభూషణమ్ ।**
**మహాదుర్భూషణం చైత ద్విపరీత మమీషు చ ॥** 240

అశ్వానికి వేగము, ఎద్దుకు బరువు మోసేశక్తి, రత్నానికి కాంతి, రాజుకు సహనము, వేశ్యకు విలాస చేష్టలు, గాయకునికి కమ్మని స్వరము, ధనవంతునికి దానగుణము, సైనికునికి శౌర్యము, ఆవుకు ఎక్కువ పాడి, మునులకు ఇంద్రియ నిగ్రహం, పండితులకు చక్కని వాగ్ధాటి, ధర్మాధికారులకు పక్షపాతంలేకుండటం, సాక్షులకు సత్యవచనము, సేవకులకు నిశ్చల భక్తి, మంత్రులకు హితవచనాలు, మూర్ఖులకు మౌనము, స్త్రీలకు పతివ్రతా ధర్మము శ్రేష్ఠమైన భూషణాలు, వీటికి విరుద్ధమైన లక్షణాలు పై వాటికి చెడు భూషణాలని తెలుసుకోవాలి.

**గృహం బహుకుటుంబేన దీపై ర్గోభిః సుబాలకైః ।**
**భా త్యేకనాయకం నిత్యం నైవ నిర్బహునాయకమ్ ॥** 241

ఇల్లు పెద్ద కుటుంబంతో, దీపాలతో, ఆవులతో, మంచి పిల్లలతో ప్రకాశిస్తుంది. అలాగే ఒక యజమాని కలిగిన ఇల్లుశోభిస్తుంది. నాయకుడు లేనిది కాని, అనేక నాయకులు కలదికాని అయిన ఇల్లు శోభించదు.

**నచ హింస్ర ముపేక్షేత శక్తో హన్యా చ్ఛ తత్క్షణే ।**
**పైశున్యం చండతా చౌర్యం మాత్సర్య మతిలోభతా ॥** 242

**అసత్యం కార్యఘాతిత్వం తథా లసకతా ప్యలమ్ ।**
**గుణినా మపి దోషాయ గుణా నాచ్ఛాద్య జాయతే ॥** 243

హింసా స్వభావంకల మనిషిని కాని, జంతువునుకాని ఉపేక్షించకూడదు. చేతనైతే వెంటనే వధించాలి. చాడీలు చెప్పటం, తీక్ష్ణస్వభావం, దొంగతనం, ఓర్వలేని తనం, ఎక్కువదురాశ, అబద్ధమాడటం, పనులు చెడగొట్టటం, సోమరితనం అనే లక్షణాలు గుణవంతులకు గూడ గుణాలను కప్పివేసి చెడ్డపేరు తెస్తాయి

**మాతుః ప్రియాయాః పుత్రస్య ధనస్య చ వినాశనమ్ ।**
**బాల్యే మధ్యే చ వార్ధక్యే మహాపాపఫలం క్రమాత్ ॥** 244

పూర్వజన్మలో చేసిన మహాపాపానికి ఫలంగా చిన్నతనంలో తల్లి, యౌవనంలో భార్య, వృద్ధాప్యంలో కుమారుడు లేదా ధనం నశించటం జరుగుతుంది.

**శ్రీమతా మనపత్యత్వ మధనానాం చ మూర్ఖతా ।**
**స్త్రీణాం షండపతిత్వం చ న సౌఖ్యాయే ష్టనిర్గమః ॥** 245

ధనవంతులకు సంతానం లేకపోవటం, దరిద్రులకు మూర్ఖత్వం, స్త్రీలకు నపుంసకుడు భర్తగా లభించటం, ప్రియమైనది దూరంకావటం అనేవి దుఃఖ దాయకాలవుతాయి.



**మూర్ఖః పుత్రో ఽథవా కన్యా చండీ భార్యా దరిద్రతా ।**
**నీచసేవా ఋణం నిత్యం నైతత్ షట్కం సుఖాయ చ ॥** 246

మూర్ఖుడైన కొడుకు, విధవ కూతురు, కోపస్వభావం కల భార్య, పేదరికం, నీచులను సేవించటం, ఎల్లప్పుడు అప్పులుచేయటం అనే ఆరు దుఃఖాన్ని కలిగించే విషయాలు.

**నాధ్యాపనే నాధ్యయనే న దేవే న గురౌ ద్విజే ।**
**న కలా సు న సంగీతే సేవాయాం నార్జవే స్త్రియామ్॥** 247

**న శౌర్యే నచ తపసి సాహిత్యే రమతే మనః ।**
**యస్య ముక్తః ఖలః కిం వా నరరూపపశు శ్చ సః॥** 248

ఎవని మనస్సు అధ్యయనాధ్యాపనాల్లో, దేవుని యందు, గురువుపైన, బ్రాహ్మణుని యందు, కళలలో, సంగీతంలో, సేవలో, ఋజుత్వంలో, స్త్రీవిషయంలో, పరాక్రమంలో, తపస్సులో, సాహిత్యంలో, వీటిలో దేనిపైనా లగ్నంకాదో, అతడు జీవన్ముక్తుడైన యోగిఅయినా కావాలి లేదా నరరూపంలో ఉన్నపశువైనా కావాలి.

**అన్యోదయాసహిష్ణు శ్చ ఛిద్రదర్శీ వినిందకః ।**
**ద్రోహశీలః స్వాన్తమలః ప్రసన్నాస్యః ఖలః స్మృతః ॥** 249

ఇతరుల అభివృద్ధిని సహించనివాడు, ఇతరుల లోపాలను చూచేవాడు, పరులను నిందించేవాడు, ద్రోహంచేసే స్వభావం కలవాడు, మనస్సులో కపట ముంచుకొని ముఖం ప్రసన్నంగా ఉంచుకొనేవాడు ఖలుడని పిలువబడతాడు.

**ఏకస్యైవ న పర్యాప్త మస్తి య ద్బ్రహ్మకోశజమ్ ।**
**ఆశయా వర్ధిత స్యాస్తి తస్యాల్ప మపి పూర్తి కృత్ ॥** 250

బ్రహ్మాండంలో ఉన్న సమస్త వస్తుజాలము కూడ ఆశాపాశంలో చిక్కిన ఒక్కమనిషికైనా తృప్తిని కలిగించటానికి ఆశను తీర్చటానికి సరిపోదు.

**కరో త్యకార్యం సాశో ఽన్యం బోధయ త్యనుమోదతే,**
**భవం త్యన్యోపదేశార్థే ధూర్తాః సాధుసమాః సదా ॥** 251

**స్వకార్యార్థం ప్రకుర్వన్తి హ్యకార్యాణాం శతం తు తే,**

ఆశకు వశమైనవాడు చేయదగని పనులను స్వయంగా చేస్తాడు, ఇతరులకు చేయుమని చెప్పుతాడు, వారు చేసిన ఆకార్యాలను అంగీకరిస్తాడు. ధూర్తులు, ఇతరులకుపదేశించటానికి సజ్జనులుగా మారుతారు, తమలాభంకొరకు వారు వందల కొద్ది చేయరాని పనులు చేస్తారు.

**పిత్రో రాజ్ఞాం పాలయతి సేవనే చ నిరాలసః ॥** 252
**ఛాయేవ వర్తతే నిత్యం యతతే చాగమాయ వై,**
**కుశలః సర్వవిద్యాసు స పుత్రః ప్రీతికారకః ॥** 253

**దుఃఖదో విపరీతో యో దుర్గుణో ధననాశకః,**

తల్లి దండ్రుల ఆజ్ఞను పాలించేవాడు, వారిని సేవించటంలో అశ్రద్ధచేయనివాడు, ఎల్లప్పుడు నీడవలె అనుసరించి ఉండేవాడు, ధనసంపాదనకు ప్రయత్నించేవాడు, అన్ని విద్యలలో నిపుణుడు అయిన కొడుకు సంతోషాన్ని కలిగిస్తాడు. దీనికి విరుద్ధంగా చెడుగుణాలు కలిగి, ధనాన్ని నష్టపరచేవాడే తల్లి దండ్రులకు దుఃఖాన్ని కలుగజేస్తాడు.

**పత్యౌ నిత్యం చానురక్తా కుశలా గృహకర్మసు ॥** 254
**పుత్రప్రసూః సుశీలా యా ప్రియా పత్యుః సుయౌవనా,**

భర్త యందెల్లప్పుడు అనురాగం కలిగి, ఇంటిపనులలో చతురురాలై, కుమారుణ్ణి పొంది, మంచి యౌవనంకలిగి సాధుశీల అయిన భార్య పతికి ప్రీతి పాత్రు రాలవుతుంది.

**పుత్రాపరాధాన్ క్షమతే యా పుత్రపరితోషిణీ ॥** 255
**సా మాతా ప్రీతిదా నిత్యం కులటా ఽన్యా ఽతిదుఃఖదా,**



కుమారుడు చేసిన తప్పులను క్షమించి, అతనికి పోషణ ద్వారా ప్రీతి కలిగించే తల్లి ఉత్తమురాలు. ఇందుకు భిన్నంగా వ్యభిచారిణి అయిన తల్లి పుత్రుణికి దుఃఖాన్నే కల్గిస్తుంది.

**విద్యాగమార్థం పుత్రస్య వృత్త్యర్థం యతతే చ యః ॥** 256
**పుత్రం సదా సాధు శాస్తి ప్రీతికృత్స పితా ఽన్యృణీ,**

కుమారుణి విద్యార్జన కొరకు, జీవనోపాధి సంపాదనకు ప్రయత్నించేవాడు, అతణికి ఎల్లప్పుడు మంచి శిక్షణను ఇచ్చేవాడు, ఋణము మిగల్చని వాడైన తండ్రి పుత్రులకానంద దాయకుడని తెలియాలి.

**యః సాహాయ్యం సదా కుర్యా త్ప్రతీపం న వదే త్క్వచిత్ ॥** 257
**సత్యం హితం వక్తి యాతి దత్తే గృహ్ణాతి మిత్రతామ్,**

ఎల్లప్పుడు సహాయం చేస్తూ, ప్రతికూలంగా మాటలాడక, సత్యాన్ని, హితాన్ని పలుకుతూ, అవసరం కలిగినప్పుడు ధనాన్ని ఇస్తూ, తానుకూడ గ్రహిస్తూ ఉండేవాడు మిత్రత్వాన్ని పొందుతాడు.

**నీచ స్యాతిపరిచయో హ్యన్యగేహే సదాగతిః ॥** 258
**జాతౌ సంఘే ప్రాతికూల్యం మానహాన్యై దరిద్రతా,**

నీచ పురుషులతో ఎక్కువగా సాహచర్యం, ఇతరుల ఇండ్లకు ఎప్పుడూ వెళ్లటం, తన జాతిలో, సమాజంలో వ్యతిరేకభావం, బీదతనం. ఇవన్నీ గౌరవభంగాన్ని కలిగిస్తాయి.

**వ్యాఘ్రాగ్నిసర్పహింస్రాణాం నహి సంఘర్షణం హితమ్ ॥** 259
**సేవితత్వాద్రాజ్ఞ ఏతే న మిత్రాః కస్య సన్తి కిమ్,**

పులులు, నిప్పు, పాములు, హింసకజంతువులు, ఘాతుక మనుష్యులు, రాజు-- వీరితో దగ్గరగా ఉండటంవలన సేవించటంవలన మేలుకలుగదు. ఇవి ఎప్పుడైనా, ఎవరికైనా మిత్రులుగా ఉండటం జరుగుతుందా?

**దౌర్మనస్యం చ సుహృదాం సుప్రాబల్యం రిపోః సదా ॥** **260**

**విద్వత్స్వపి చ దారిద్ర్యం దారిద్ర్యే బహ్వపత్యతా।**
**ధనిగుణివైద్యనృపజలహీనే సదా స్థితిః ॥** **261**

**దుఃఖాయ కన్యకా ప్యేకా పిత్రో రపి చయా చనమ్।**

బంధువులలో, మిత్రులలో చెడుతలంపులు కలుగటం, శత్రువులు ప్రబలంగా ఉండటం, పండితులలో బీదతనం, దరిద్రంలో బహుసంతానం, ధనవంతులు, గుణవంతులు, వైద్యులు, రాజులేనిచోట ఎల్లప్పుడు నివాసం, ఒక్కతే కూతురు సంతానం కల్గటం, తల్లిదండ్రులనుండి యాచించవలసిరావటం ఇవన్నీ మనిషికి దుఃఖకారణాలు.

**సురూపః సధనః స్వామీ విద్వా నపి బలాధికః ॥** **262**

**న కామయే ద్యథేష్టం యత్ స్త్రీణాం నైవ సుసౌఖ్యకృత్।**
**యో యథేష్టం కామయతే స్త్రీ తస్య వశగా భవేత్ ॥** **263**

**సంధారణా ల్లాలనా చ్చ యథా యాతి వశం శిశుః।**

భర్త అందమైనవాడు, ధనవంతుడు, ప్రభువు, విద్వాంసుడు, బలవంతుడు అయినప్పటికీ అతడు స్త్రీని సంతోషపరచకపోయినట్లైతే, ఆమె కోరికలు తీర్చకపోతే సుఖాన్ని కలిగించలేడు. భార్యను ఇష్టపూర్తిగా ప్రేమిస్తూ ఆమెకోరికలను నెరవేర్చేపతికి భార్య, చిన్నపిల్లలు ఎత్తుకొని లాలించటంతో వశమైనట్లు స్వాధీనమవుతుంది.

**కార్యం తత్సాధకాదీం శ్చ తద్వ్యయం సువినిర్గమమ్ ॥** **264**

**విచింత్య కురుతే జ్ఞానీ నాన్యథా లఘ్వపి క్వచిత్।**

తెలివికలవాడు ఏదైన పని తలపెట్టినప్పుడు దాని స్వరూపము, ఏయే సాధనాలు ఉపయోగిస్తాయి? ఎంతవ్యయమవుతుంది? దానివలన ఎంత ప్రయోజనముంటుంది? అనే విషయాలన్నిటినీ బాగా ఆలోచించి చేస్తాడు. చిన్నకార్యమైనా ఆలోచించకుండా చేయడు.



**నచ వ్యయాధికం కార్యం కర్తు మీహేత పండితః ॥** **265**

**లాభాధిక్యం యత్ క్రియతే త త్సేవ్యం వ్యవసాయిభిః।**
**మూల్యం మానం చ పణ్యానాం యాథాత్మ్యా న్మృగ్యతే సదా ॥** **266**

ఎక్కువ వ్యయము, తక్కువ లాభం ఉండేపనిని బుద్ధిమంతుడు ఎప్పుడూ చేయవద్దు. క్రియాశీలులైనవారు ఎక్కువ లాభం కలిగే పనినే చేయాలి. అమ్మదగిన వస్తువుల వెల, సంఖ్య, తూకము అనే వాటిపై ధ్యానముంచాలి.

**తపః స్త్రీకృషిసేవాసూపభోగ్యే నాపి భక్షణే।**
**హితః ప్రతినిధి ర్నిత్యం కార్యే ఽన్యే తం నియోజయేత్ ॥** **267**

తపస్సు, స్త్రీ, వ్యవసాయము, సేవ, వస్తువులను అనుభవించటం, భోజనం అనే విషయాల్లో తనకుమారుగా ప్రతినిధిని నియమించకూడదు. ఇవికాక ఇతర కార్యాలలో నియమింపవచ్చును.

**నిర్జనత్వం మధురభు గ్జార శ్చోరః సదేచ్ఛతి।**
**సాహాయ్యం తు బలిద్విష్టో వేశ్యా ధనికమిత్రతామ్ ॥** **268**

తీపి పదార్థాలను తినేవాడు, వ్యభిచారి, దొంగ వీరు ఎప్పుడూ ఏకాంతాన్ని కోరుతారు, బలవంతునితో విరోధమున్నవాడు సహాయాన్ని, వేశ్య ధనవంతునితో స్నేహాన్ని కోరుతుంది.

**కున్నృప శ్చ ఛలం నిత్యం స్వామిద్రవ్యం కుసేవకః।**
**తత్త్వం తు జ్ఞానవాన్ దంభీ తపో ఽగ్నిం దేవజీవకః ॥** **269**

దుష్టుడైనరాజు ఎల్లప్పుడు కపటాన్ని, చెడ్డ భృత్యుడు ప్రభువు సొమ్మును, జ్ఞానవంతుడు తత్త్వజ్ఞానాన్ని, దంభం కలవాడు తపస్సును యాజకుడు అగ్నిని కోరుతుంటారు.

**యోగ్యైకాంతం చ కులటా జారం వైద్యం చ వ్యాధితః।**
**ధృతపణ్యో మహార్ఘత్వం దానశీల స్తు యాచకమ్ ॥** **270**

**రక్షితారం మృగయతే భీత శ్ఛిద్రం తు దుర్జనః।**

యోగి ఒంటరి తనాన్ని, వ్యభిచారిణి జారుణ్ణి, రోగగ్రస్తుడు వైద్యుణ్ణి, వర్తకుడు ధరలపెరుగుదలను, దానంచేసేవాడు యాచకుణ్ణి, భయంపొందినవాడు రక్షకుణ్ణి, చెడ్డవాడు ఇతరులలోపాలను వెతుకుతాడు.

**చండాయతే వివదతే స్వపి తృశ్నాతి మాదకమ్ ॥** 271
**కరోతి నిష్ఫలం కర్మ మూర్ఖో వా స్వేష్టనాశనమ్ ।**

మూర్ఖుడు మిక్కిలి క్రోధంతో ప్రవర్తిస్తాడు, ఇతరులతో కలహిస్తాడు, ఎక్కువగా నిద్రిస్తాడు, మత్తుపదార్థాలను సేవిస్తాడు, ఫలంలేని పనులు చేస్తాడు, తనపనిని కూడ ఒకప్పుడు నష్టపరచుకుంటాడు.

**తమోగుణాధికం క్షాత్రం బ్రాహ్మం సత్త్వగుణాధికమ్ ॥** 272
**అన్య ద్రజో ఽ ధికం తేజ స్తేషు సత్త్వాధికం వరమ్ ।**

క్షత్రియుల తేజస్సు తమోగుణం ఎక్కువ కలిగి ఉంటుంది. బ్రాహ్మణతేజస్సు సత్త్వగుణం అధికంగా, ఇతరుల తేజస్సు రజోగుణాధిక్యంతో ఉంటుంది. వీటిలో సత్త్వాధికం శ్రేష్ఠము.

**సర్వాధికో బ్రాహ్మణ స్తు జాయతే హి స్వకర్మణా ॥** 273
**తత్తేజసో ఽ ను తేజాంసి సంతి చ క్షత్రియాదిషు ।**

బ్రాహ్మణుడు తన కర్మచేత అందరికంటె గొప్పవాడు అవుతున్నాడు. క్షత్రియాదులలో తేజస్సు బ్రాహ్మణుల తేజస్సుననుసరించి దానికంటెకొంచెం తక్కువదిగా ఉంటుంది.

**స్వధర్మస్థం బ్రాహ్మణం హి దృష్ట్వా బిభ్యతి చేతరే ॥** 274
**క్షత్రియాద్యా నాన్యథా స్వధర్మం చాతః సమాచరేత్ ।**

తనధర్మంలో శ్రద్ధకలిగి ఉన్న బ్రాహ్మణుని చూచి ఇతరులు భయపడతారు. దానికి భిన్నంగా ఉన్నవానికి భయపడరు. అందువలన బ్రాహ్మణుడు తనధర్మాన్ని పాటించాలి.



**న స్యాత్ స్వధర్మహాని స్తు యయా వృత్త్యా చ సా వరా ॥** 275
**స దేశః ప్రవరో యత్ర కుటుంబపరిపోషణమ్ ।**

ఏ వృత్తి ద్వారా స్వధర్మానికి హానికలుగదో అది శ్రేష్ఠమైనది. ఎక్కడ తన కుటుంబ పోషణ జరుగుతుందో ఆదేశ నివాసము ఉత్తమము.

**కృషి స్తు చోత్తమా వృత్తి ర్యా సరిన్మాతృకామతా ॥** 276
**మధ్యమా వైశ్యవృత్తి శ్చ శూద్రవృత్తి స్తు చాధమా ।**

నదుల, కాలువల నీటితో చేసే వ్యవసాయము శ్రేష్ఠమైన వృత్తి. వైశ్యుల వాణిజ్యం, గోసేవ మధ్యమము, శూద్రవృత్తి అధమమైనదిగా తెలియవలెను.

**యాచ్ఞా ఽ ధమతరావృత్తి ర్యుత్తమా సా తపస్విషు ॥** 277
**క్వచిత్సేవోత్తమా వృత్తి ర్ధర్మశీలనృపస్యచ ।**

భిక్షమెత్తటం చాల నీచమైన వృత్తి. కాని అది తాపసుల విషయంలో మంచిదే. రాజ ధర్మశీలుడైతే ఆయనకు చేసే సేవ కూడ శ్రేష్ఠమైనదే.

**అధ్వర్యవాదికం కర్మ కృత్వా యా గృహ్యతే భృతిః ॥** 278
**సా కిం మహాధనాయైవ వాణిజ్య మల మేవ కిమ్ ।**

అధ్వర్యువుగా యాగాదులు చేయించి తీసుకున్న పారితోషికం గొప్పసంపదకు కారణమవుతుందా? వ్యాపారవృత్తితో వచ్చినది గొప్పసంపదకు సరిపోతుందా? లేదనిభావము.

**రాజసేవాం వినా ద్రవ్యం విపులం నైవ జాయతే ॥** 279
**రాజసేవా ఽ తి గహనా బుద్ధిమద్భిర్వినా న సా ।**
**కర్తుం శక్యాచేతరేణ హ్యసిధారే వసా సదా ॥** 280

రాజసేవ చేయకుండా అధికధనం లభించదు. ఆరాజసేవ చాల కష్టసాధ్యము. బుద్ధిమంతులుతప్ప ఇతరులు చేయలేరు. ఇతరులకు అది అసిధారా వ్రతం వంటిది. వారు దానిని చేయజాలరు.

**వ్యాలగ్రాహీ యథా వ్యాలం మంత్రీ మంత్రబలా న్నృపమ్ ।**
**కరోత్యధీనం తు నృపే భయం బుద్ధిమతాం మహత్ ॥** 281

పాములవాడు ఉపాయంతో పామును పట్టినట్లు మంత్రి తనరాజనీతి మంత్రాలోచనతో రాజును వశంచేసుకుంటాడు. అందువల్ల రాజు బుద్ధిమంతుల వలన భయపడతాడు.

**బ్రాహ్మం తేజో బుద్ధిమత్సు క్షాత్రం రాజ్ఞి ప్రతిష్ఠితమ్ ।**
**ఆరా దేవ సదా చాస్తి తిష్ఠ న్దూరేఽపి బుద్ధిమాన్ ॥** 282

తెలివికలవారిలో బ్రాహ్మతేజస్సు, రాజునందు క్షాత్రతేజస్సు నిలిచి ఉంటుంది. బుద్ధిమంతుడు దూరంలో ఉన్నప్పటికీ ఎల్లప్పుడు దగ్గరలో ఉన్నవాడే.

**బుద్ధిపాశై ర్బంధయిత్వా సంతాడయతి కర్షతి ।**
**సమీపస్థోఽపి దూరేఽస్తి హ్యప్రత్యక్షసహాయవాన్ ॥** 283

బుద్ధిమంతుడు తన తెలివి అనే త్రాళ్లతో శత్రువులను, రాజునుకూడ ఆకర్షిస్తాడు, పరులను శిక్షిస్తాడు. పరోక్షంగా సహాయం చేస్తాడు కనుక దగ్గరలో ఉన్నా దూరంలో ఉన్నట్లు కనపడతాడు.

**నానువాకహతా బుద్ధి ర్వ్యవహారక్షమాభవేత్ ।**
**అనువాకహతా యా తు న సా సర్వత్రగామినీ ॥** 284

పఠన పాఠనాల్లో నలిగిన బుద్ధి వ్యవహార నిర్వహణకు సమర్థంకాదు. ఎందుకనగా అధ్యయనాదుల్లో నిమగ్నమైన బుద్ధి అన్ని విషయాలలో వ్యాపించదు.

**ఆదౌ వరం నిర్ధనత్వం ధనికత్వ మనంతరమ్ ।**
**తథాదౌ పాదగమనం యానగత్వ మనంతరమ్ ॥** 285
**సుఖాయ కల్పతే నిత్యం దుఃఖాయ విపరీతకమ్ ।**



మొదట దరిద్రుడుగా ఉండి తరువాత ధనవంతుడు కావటం మంచిది. అట్లే మొదట కాలినడకతో గడిపి పిమ్మట వాహన ప్రయాణం చాలమంచిది. ఈ రెండూ సుఖాన్ని కలిగిస్తాయి. దీనికి వ్యతిరేకంగా జరిగితే దుఃఖాన్నిస్తాయి.

**వరం హి త్వనపత్యత్వం మృతాపత్యవతః సదా ॥** 286
**దుష్టయానా త్పాదగామో హ్యౌదాసీన్యం విరోధతః ।**

సంతానము కలిగి మరణించటం కంటె సంతానం లేకపోవటం మంచిది. దుష్టమైన వాహనంకంటె కాలినడకతో వెళ్లటం, విరోధం కంటె తటస్థంగా ఉండటం మేలయినవి.

**వరం దేశాచ్ఛాదనత శ్చర్మణా పాదగూహనమ్ ॥** 287
**జ్ఞానలవదౌర్విదగ్ధ్యా దజ్ఞతా ప్రవరా మతా ।**

తాను తిరిగే ప్రదేశాన్నంతా దేనితోనైనా కప్పటంకంటె చర్మంతో పాదరక్షల రూపంలో కాళ్లను కప్పు కోవటం మంచిది. కొంచెంజ్ఞానంతో పండితుణ్ణని గర్వించేకంటె మూర్ఖుడుగా ఉండటంమంచిది.

**పరగృహనివాసాద్ హ్యరణ్యే నివసనం వరమ్ ॥** 288
**ప్రదుష్టభార్యాగార్హస్థ్యా ద్భైక్షంవా మరణం వరమ్ ।**

ఇతరుల ఇండ్లలో నివసించటం కంటె అడవిలో ఉండటం శ్రేష్ఠము. చెడ్డ భార్యతో కాపురం చేయటంకంటె బిచ్చమెత్తుకోవటం లేదా చావటం చాలమంచిది.

**శ్వమైధున మృణం గర్భాధానం స్వామిత్వ మేవ చ॥** 289
**ఖలసఖ్య మపథ్యం తు ప్రాక్సుఖం దుఃఖనిర్గమమ్ ।**

కుక్కల సంభోగం, అప్పు, గర్భాధానము, రాజరికము, దుష్టులతో చెలిమి, పథ్యం చేయకపోవటం. ఇవన్నీ మొదట సుఖంగా, చివరకు కష్టదాయకంగా ఉంటాయి.

**కుమంత్రిభి ర్నృపో రోగీ కువైద్యైః కున్నృపైః ప్రజా ॥** 290
**కుసంతత్యా కులం చాత్మా కుబుద్ధ్యా హీయతేఽనిశమ్ ।**

దుష్టమంత్రులచే రాజు, చెడ్డవైద్యులచేత రోగులు, చెడ్డ రాజులచేత ప్రజలు, చెడు సంతానముచే వంశము, చెడుబుద్ధితోతాను ఎల్లప్పుడు హీనావస్థను పొందుతారు.

**హస్త్యశ్వవృషబాలస్త్రీశుకానాం శిక్షకో యథా ॥** 291
**తథా భవంతి తే నిత్యం సంసర్గగుణధారకాః ।**

ఏనుగులు, గుఱ్ఱాలు, ఎద్దులు, బాలురు, స్త్రీలు, చిలుకలు, ఇవన్నీ శిక్షణ ఇచ్చిన వారిననుసరించి, వారి సాహచర్యంవలన మంచి, చెడువర్గాలుగా సిద్ధమవుతాయి. సహవాస ప్రభావంబాగా ఉంటుందని భావము.

**స్యా జ్జయో ఒవసరోక్త్యా సద్వసనైః సుప్రసిద్ధతా ॥** 292
**సభాయాం విద్యయా మాన స్త్రితయం త్వధికారతః ।**

సమయానుకూల ప్రసంగంచేత గెలుపు, మంచివస్త్రాలు ధరించటంవలన ప్రసిద్ధి, సభలో తన విద్యచేత గౌరవము కలుగుతాయి. అధికారముంటే పై మూడు ఒకచోట లభిస్తాయి.

**సుభార్యా సుష్టు చాపత్యం సువిద్యా సుధనం సుహృత్ ॥** 293
**సుదాసదాస్యా సద్దేహః సద్వేశ్మ సునృపః సదా ।**
**గృహిణాం హి సుఖాయాలం దశైతాని నచా న్యథా ॥** 294

మంచిభార్య, గుణవంతుడైన పుత్రుడు (పుత్రిక), చక్కనివిద్య, మంచి సంపద, ఉత్తమ మిత్రుడు, యోగ్యులైన దాసదాసీజనము, మంచిశరీరము, చక్కని ఇల్లు, మంచిరాజు. ఇవన్నీ గృహస్థులకు ఎల్లప్పుడు సుఖం కలిగించ గలుగుతాయి. దీనికి వ్యతిరేకంగా ఉంటే సుఖంలేదు.

**వృద్ధాః సుశీలా విశ్వస్తాః సదాచారాః స్త్రియో నరాః ।**
**క్లీబా వా ఒన్తః పురే యోజ్యా న యువా మిత్ర మప్యుత ॥** 295

ముసలివారు, మంచి ప్రవర్తనకలవారు, నమ్మదగినవారు, మంచి ఆచారము



కలవారు అయిన పురుషులు, స్త్రీలుకాని, నపుంసకులుకాని అంతఃపురోద్యోగంలో నియమింపదగినవారు. మిత్రుడైనాసరే యువకుణ్ణి నియమించవద్దు.

**కాలం నియమ్య కార్యాణి హ్యాచరే న్నాన్యథా క్వచిత్ ।**
**గవాది ష్వాత్మవద్ జ్ఞాన మాత్మానం చార్థధర్మయోః ॥** 296

**నియుంజీతాన్నసంసిద్ధౌ మాతరం శిక్షణే గురుమ్ ।**
**గచ్ఛే దనియమే నైవ సదైవాన్తః పురం నరః ॥** 297

ప్రతిపనికి సమయవిభాగంచేసి ఆకాలంలోనే చేయాలి. మరొక రీతిగా ఎప్పుడూ చేయవద్దు. గోవులు మొదలగు పశువులను పాలించటానికి వాటిని తనవలె చూచుకొనే వారినేర్పరచాలి. తనను ధర్మార్థాలలో నియమించుకోవాలి. భోజనవిభాగంలో తల్లిని, విద్యాబోధనకు గురువును అధికారులుగా నియమించాలి. పురుషుడు తన అంతఃపురంలోకి ఎప్పుడైనా వెళ్లవచ్చు.

**భార్యా ఒనపత్యా సద్యానం భారవాహీ సురక్షకః ।**
**పరదుఃఖహరా విద్యా సేవకశ్చ నిరాలసః ॥** 298
**షడే తాని సుఖాయాలం ప్రవాసేతు నృణాంసదా ।**

సంతానంలేని భార్య, మంచివాహనము, బరువు మోయగలకూలీ, కాపలాదారు, ఇతరుల దుఃఖాన్ని నశింపజేసే చదువు, బద్ధకంలేని సేవకుడు. ఈ ఆరు మనిషికి దేశాంతర ప్రయాణంలో సుఖాన్ని కలిగిస్తాయి.

**మార్గం నిరుధ్య న స్థేయం సమర్థేనా పి కర్హిచిత్ ॥** 299
**సద్యానే నాపి గచ్ఛే న్న హట్టమార్గే నృపో ఒపిచ ।**

ఎంత సమర్థుడైనప్పటికి దారిని అడ్డగించి నిలువకూడదు. రాజైనప్పటికి మంచి వాహనంతో కూడ అంగడి మార్గంలో ప్రయాణించవద్దు.

**స సహాయః సదా చ స్యా దధ్వగో నాన్యథా క్వచిత్ ॥** 300

**సమీపసన్మార్గజలాభయగ్రామే ఽ ధ్వగో వసేత్ ।**
**తథావిధే వా విరమే న్న మార్గే విపినే ఽ పి న ॥** 301

దారిలో ప్రయాణంచేస్తూ తోడుగా ఎవరినైనా కలిగి ఉండాలి. ఒంటరిగా వెళ్లవద్దు. మధ్యలో, నీటివసతి, మంచితోవ కలిగి, భయంలేని గ్రామంలో రాత్రిళ్ల బస చేయాలి. విశ్రమించదలచుకున్నా అటువంటి ప్రదేశంలోనే విశ్రమించాలి. అడవిలో విశ్రమించవద్దు.

**అత్యటనం చానశన మతిమైథున మేవచ ।**
**అత్యాయాస శ్చ సర్వేషాం ద్రా గ్జరాకరణం మహత్ ॥** 302

**అత్యాయాసో హి విద్యాసు జరాకారీ కలాసుచ ।**

ఎక్కువగా సంచరించటం, ఉపవాసాలు చేయటం, అతిగా సంభోగం జరపటం, ఎక్కువగా శరీరశ్రమచేయటం అందరికీ శీఘ్రంగా ముసలితనం రావటానికి కారణమవుతుంది. విద్యార్జనలో, కళాసాధనలో అతిశ్రమ కూడ వార్ధక్యాన్ని కలిగిస్తుంది.

**దుర్గుణం తు గుణీకృత్య కీర్తయే త్స ప్రియో భవేత్ ॥** 303
**గుణాధిక్యం కీర్తయతి యః కిం స్యా న్నపునః సఖా ।**

తన దుర్గుణాలను మంచిగుణాలుగా ఒకడు వర్ణించినప్పుడు ఇష్టుడవుతాడు. నిజంగా ఉన్నగుణాలను ఎక్కువచేసి పొగడినవాడు మిత్రుడు కాకుండా ఉండడు. తప్పక అవుతాడు.

**దుర్గుణం వక్తి సత్యేన ప్రియో ఽ పి సో ఽ ప్రియో భవేత్ ॥** 304
**గుణం హి దుర్గుణీకృత్య వక్తి యః స్యా త్కథం ప్రియః ।**

ఎవరైనా యథార్థ రూపంలో దుర్గుణాలను చెప్పినట్లయితే ప్రియమైనవాడు అప్రియుడుగా మారుతాడు. ఇక మంచిగుణాన్ని చెడుగా వర్ణించిచెప్పేవాడు ఎలా ఇష్టుడు కాగలడు?



**స్తుత్యా దేవా వశం యాన్తి హ్యంజసా కింపున ర్నరాః ॥** 305

**ప్రత్యక్షం దుర్గుణా న్నైవ వక్తుం శక్నోతి సో ఽ ప్యతః ।**
**స్వదుర్గుణాన్ స్వయం చాతో విమృశే ల్లోక శాస్త్రతః ॥** 306

పొగడటంచేత దేవతలే స్వాధీనమవుతారు. ఇక మనుషుల సంగతి చెప్పవలెనా? ఎవడైనా ఎదురుగా ఒకరి చెడుగుణాలను చెప్పజాలడు. చెప్పితే అతనికి కోపం కలుగుతుంది కదా! అందువలన ప్రతివాడు తన దుర్గుణాలను గూర్చి లోకమర్యాద, శాస్త్రపద్ధతిని బట్టి విమర్శించి తెలుసుకోవాలి.

**స్వదుర్గుణశ్రవణతో య స్తుష్యతి న క్రుధ్యతి ।**
**స్వోపహాస ప్రవిజ్ఞానే యతతే త్యజతి శ్రుతే ॥** 307

**స్వగుణశ్రవణా న్నిత్యం సమ స్తిష్ఠతి నాధికః ।**
**దుర్గుణానాం ఖని రహం గుణాధానం కథం మయి ॥** 308

**మయ్యేవ చాజ్ఞతా ఽ ప్యస్తి మన్యతే సో ఽ ధికో ఽ ఖిలాత్ ।**
**స సాధుస్త స్య దేవా హి కలాలేశం లభన్తిన ॥** 309

తన దుర్గుణాలను వినటంతో ఎవడు కోపించకుండా సంతోషిస్తాడో వాడు, తన ఉపహాసకారణాలైన దోషాలను గుర్తించటానికి ప్రయత్నిస్తాడు, తెలుసుకొని వాటిని విడిచిపెడతాడు.

తనగుణాలను వినటంవల్ల సమానస్థితిలో ఉంటాడు. ఎక్కువగా పొంగిపోడు. "నేను చెడుగుణాలకు గనివంటివాడను. నాలోగుణాలు ఎలా ఉంటాయి? నాయందు అజ్ఞానమున్నది" అని తలచేవాడు అందరికంటె గొప్పవాడు. అతడు సజ్జనుడు. దేవతలు కూడ అతని కళలో కొంతసామ్యాన్ని పొందలేరు.

**సదా ఽ ల్ప మప్యుపకృతం మహ త్సాధుషు జాయతే ।**
**మన్యతే సర్పపా దల్పం మహచ్చోపకృతం ఖలః ॥** 310

**క్షమిణం బలినం సాధు ర్మన్యతే దుర్జనో ఽన్యథా ।**
**దురుక్త మ పృతః సాధోః క్షమయే ద్దుర్జనస్య న॥** 311

సజ్జనుడు, సహనం కలవాణ్ణి బలవంతుడుగా భావిస్తాడు దుష్టుడు దానికి విరుద్ధంగా అనుకుంటాడు. అందువలన మంచివాడు చెడుగా మాట్లాడినా క్షమించవలెను. కాని దుర్జనుని మాటను ఎప్పుడూ క్షమించకూడదు.

**తథా న క్రీడయే త్కైశ్చి త్కలహాయ భవే ద్యథా ।**
**వినోదే ఽపి వదే న్నైవం తే భార్యా కులటాస్తి కిమ్ ॥** 312

ఎవరితోకూడ కలహాన్ని కలిగించే విధంగా పరిహాసం మొదలగు క్రీడలు ఆడకూడదు. నీభార్య వ్యభిచారిణియా? అని ఎవరితోనూ సరదాకు కూడ అనకూడదు.

**అపశబ్దా శ్చ నో వాచ్యా మిత్రభావా దపి క్వచిత్ ।**
**గోప్యం న గోపయే న్మిత్రే తద్గోప్యం న ప్రకాశయేత్ ॥** 313

ఎవరితోనైనా స్నేహభావంలో కూడ అసభ్యపదాలు ప్రయోగించవద్దు. తన రహస్యాన్ని మిత్రుణి దగ్గరదాచకూడదు. మిత్రుణిరహస్యాలను ఇతరులకు వెల్లడించకూడదు.

**వైరీభూతే ఽపి పశ్చా త్ప్రాక్కథితం తస్య నో వదేత్ ।**
**విజ్ఞాత మపి య ద్దౌష్ట్యం దర్శయే త్త న్న కర్హిచిత్ ॥** 314

తరువాత శత్రువుగా మారినప్పటికి ఒకవ్యక్తి పూర్వం చెప్పిన విషయాన్ని వెల్లడించకూడదు. అతని మిత్రావస్థనాటిచెడుగుణాలు తెలిసినా ఇతరులకు ప్రకటించకూడదు.

**ప్రతికర్తుం యతేతైవ గుప్తః కుర్యా త్ప్రతిక్రియామ్ ।**
**యథార్థ మపి న బ్రూయా ద్బలవద్విపరీతకమ్ ॥** 315
**దృష్టం త్వదృష్టవ త్కుర్యాత్ శ్రుత మ ప్యశ్రుతం క్వచిత్ ।**



వీలయినంతవరకు మిత్రుణికి ప్రత్యుపకారం చేయటానికి ప్రయత్నించాలి. అది రహస్యంగా చేయాలి. నిజమైనప్పటికి బలవంతుణికి వ్యతిరేకంగా అతని ముందు చెప్పవద్దు. బలవంతుణి విషయంలో చూచినది చూడనట్లు, విన్నది విననట్లుగా ప్రవర్తించాలి.

**మూకోంధో బధిరః ఖంజః స్వాపత్కాలే భవే న్నరః ॥** 316
**అన్యథా దుఃఖ మాప్నోతి హీయతే వ్యవహారతః ।**

బలవంతుని విషయంలో, మనిషి తన కష్టసమయంలో అతనికి విరుద్ధంగా చెప్పటానికి మూగవాడుగా, చూచిన విషయాలకు గుడ్డివాడుగా, మాటల విషయంలో చెవిటి వాడుగా, కుంటివాడుగా ప్రవర్తించాలి. లేనిచో కష్టాలు పొందుతాడు, వ్యవహారంలో ఓడిపోతాడు.

**వదే ద్వృద్ధానుకూలం య న్న బాలసదృశం క్వచిత్ ॥** 317
**పరవేశ్మగత స్త్రీవీక్షణం నచ కారయేత్ ।**

వృద్ధులకు అనుకూలంగా మాట్లాడాలి. పిల్లలవలె ఎక్కడా మాట్లాడ కూడదు. ఇతరుల ఇండ్లకు వెళ్లినప్పుడు వారి స్త్రీలను పరికించి చూడకూడదు.

**అధనా దననుజ్ఞాతా న్న గృహ్ణీయా త్తు స్వామితామ్ ॥** 318
**స్వశిశుం శిక్షయే దన్యశిశుం నా ప్యపరాధినమ్ ।**

ధనహీనునికి సంబంధించిన ఏవస్తువుపైనా, అతని అనుమతిలేకుండా అధికారం స్వీకరించవద్దు. తన పిల్లవాణ్ణి తానుశిక్షించాలి కాని ఇతరుల పిల్లలను అపరాధం చేసినా శిక్షించకూడదు.

**అధర్మనిరతో య స్తు నీతిహీన శ్చలాంతరః ॥** 319
**సంకర్షకో ఽతిదండీ తద్గ్రామం త్యక్త్వా న్యతో వసేత్ ।**

గ్రామాధికారి అధర్మంగా ప్రవర్తించేవాడు, నీతిలేని వాడు, చంచల మనస్సు కలవాడు, ధనాన్ని బలవంతంగా తీసుకునేవాడు, తీవ్రదండనకలవాడు అయితే ఆ గ్రామం వదిలి మరొకచోట ఉండాలి.

**యథార్థ మపి విజ్ఞాత ముభయో ర్వాదినో ర్మతమ్ ॥** 320
**అనియుక్తో నవై బ్రూయాత్ హీనః శత్రు ర్భవే దతః ।**

వాది ప్రతివాదులిద్దరి గుణదోషాలు నిజంగా తెలిసినా, రాజులేక న్యాయాధికారి ఆజ్ఞాపించకుండా చెప్పకూడదు. అలా చెప్పితే ఓడినవాణికతడు శత్రువు అవుతాడు.

**గృహీత్వాఽన్య వివాదం తు వివదే న్నైవ కేన చిత్ ॥** 321
**మిలిత్వా సంఘశో రాజమంత్రం నైవ తు తర్కయేత్ ।**

ఇతరుల వివాదాన్ని తలకెత్తుకుని ఎవరితోకలహించకూడదు. గుంపుగా కూడి రాజుకు సంబంధించిన మంత్రాంగాన్ని గుర్చి వాదవివాదాలు చేయరాదు.

**అజ్ఞాతశాస్త్రో న బ్రూయాత్ జ్యౌతిషం ధర్మనిర్ణయమ్ ॥** 322
**నీతిదండం చికిత్సాం చ ప్రాయశ్చిత్తం క్రియాఫలమ్ ।**

ఆయాశాస్త్రాలలో ప్రవేశంలేనివాడు, జ్యోతిషాన్ని, ధర్మశాస్త్ర నిర్ణయాన్ని, నీతిని, దండన పద్ధతిని, రోగచికిత్సను, ప్రాయశ్చిత్తక్రమాన్ని, పనులఫలితాన్ని గురించి ఎవరికీ చెప్పకూడదు.

**పారతంత్ర్యా త్పరం దుఃఖం న స్వాతంత్ర్యా త్పరం సుఖమ్ ॥** 323
**అప్రవాసీ గృహీ నిత్యం స్వతంత్రః సుఖ మేధతే ।**

పరతంత్ర స్థితికంటె గొప్ప దుఃఖము, స్వాతంత్ర్యం కంటె గొప్ప సుఖము లోకంలోలేవు. దేశాంతరం వెళ్లకుండా, స్వతంత్రంగా తన ఇంటివద్ద ఉండేవాడు ఎప్పుడూ సుఖంగా ఉంటాడు.

**నూతనప్రాక్తనానాం చ వ్యవహారవిదాం ధియా ॥** 324
**ప్రతిక్షణం చాభినవో వ్యవహారో భవే దతః ।**
**వక్తుం న శక్యతే ప్రాయః ప్రత్యక్షా దనుమానతః ॥** 325
**ఉపమానేన తజ్జ్ఞానం భవే దాప్తోపదేశతః ।**



ప్రాచీనుల, నవీనుల వ్యవహారవేత్తల బుద్ధి విశేషం చేత ప్రతిక్షణము ఎప్పటి కప్పుడు వ్యవహారము కొత్తకొత్తగా మారుతుంటుంది. అందువలన ఆ విశేషాలను ప్రత్యక్ష, అనుమాన, ఉపమాన ప్రమాణాలచేతగాని, ఆప్తోపదేశంవల్లగాని గ్రహించి నిర్ధారణచేసుకోవాలి. గాని మరొకవిధంగా నిర్దేశించటం సాధ్యంకాదు.

**కథితం తు సమాసేన సామాన్యం నృపరాష్ట్రయోః ।**
**నీతిశాస్త్రం హితాయాలం య ద్విశిష్టం నృపే స్మృతమ్ ॥** 326

ఈవిధంగా రాజుకు, రాజ్యానికి సంబంధించిన, ప్రత్యేకంగా రాజుకు హితకరమైన నీతి శాస్త్ర భాగము సంగ్రహంగా ప్రతిపాదించబడినది.

**ఇతి శుక్రనీతౌ నృపరాష్ట్ర సామాన్య లక్షణం**
**నామ తృతీయోఽధ్యాయః సమాప్తః**

**శుక్రనీతి సారములో నృప రాష్ట్ర సామాన్య లక్షణమనే**
**తృతీయాధ్యాయము సమాప్తము.**

★ ★ ★

విక్టరి

# చాణక్యనీతి దర్పణం



Cell: 98485 90002, 2233027
Cell: 97042 53700
Sri Raghavendra Book Center
2/1, BRODIPET, GUNTUR-522 002.

శ్రీ కొంపెల్ల రామకృష్ణమూర్తి

VICTORY BOOKS
#30-14-13, KSR Murthy Road, Near Kothavanthena,
Vijayawada-520002. Ph.: 7031899899, 9666155555
web.: www.victorybooks.in,
e-mail:victorybooks2020@gmail.com

# చాణక్యనీతి దర్పణం

© Victory Books
Vijayawada.

శ్రీ కొంపెల్ల రామకృష్ణమూర్తి

ప్రథమ ముద్రణ : 2016

మలి ముద్రణ : 2021

Visit us:
www.victorybooks.in

Price : 40-00

*Published by*

**VICTORY BOOKS**

#30-14-13, KSR Murthy Road, Near Kothavanthena, Vijayawada-520002.
Ph.: 7031899899, 9666155555

*We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.*

# ముందుమాట

ఇది ఆచార్య చాణక్యుడు వివిధ గ్రంథాలనుండి సేకరించి సమకూర్చిన సంస్కృత నీతి శ్లోకాల సంకలనం. సార్వకాలిక సత్సందేశాలనిచ్చే అద్భుత గ్రంథం. ఈ శ్లోక సంకలనమే "చాణక్య నీతి" అనే పేరుతో కూడా ప్రచురింప బడింది. "చాణక్యనీతి దర్పణం" అనేది దీని నామాంతరం. దీనిని ఇతర ప్రతులతో పోల్చి చూస్తే శ్లోకసంఖ్యలోను, పాఠాలలోను కొంత అంతరం కనిపించింది. సరళ వ్యావహారిక భాషలోనే ఈ పుస్తకాన్ని అనువదించాను. భావాలను "ముక్కస్య, ముక్కార్థం" అనే పద్ధతిలో కాకుండా, భావ ప్రధానంగా వ్రాశాను.

మహామేధావియైన చాణక్యుని నీతిని విద్యార్థులకు, యువకులకు అందజేయటం ఈనాటి మన బాధ్యత, కర్తవ్యం అనే లక్ష్యంతో "విక్టరీ పబ్లిషర్స్" అధినేత **శ్రీ ఇమ్మడిశెట్టి రామకుమార్‌గారు** దీనిని ప్రచురిస్తున్నారు. సమాజ ప్రయోజనకరాలైన పుస్తకాలను ప్రచురించటంలో "విక్టరీ" సంస్థ ఎప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందనే విషయం తెలుగు ప్రజలందరికీ తెలుసు.

ఈ "చాణక్యనీతి దర్పణం" సహృదయుల ఆమోదాన్ని పొందగలదని విశ్వసిస్తూ, నాచే దీనిని వ్రాయించిన శ్రీరామ్‌కుమార్‌గారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

**- కొంపెల్ల రామకృష్ణ మూర్తి**
హైదరాబాద్,
9908075506.


గీర్వాణ వాణి


విదురనీతి


చాణక్య
నీతి సూత్రాలు


చాణక్య నీతి



# చాణక్యనీతి దర్పణము

## మొదటి అధ్యాయము

ప్రణమ్య శిరసా విష్ణుం త్రైలోక్యాధిపతిం ప్రభుం
నానాశాస్త్రోద్ధృతం వక్ష్యే రాజనీతిసముచ్చయమ్. 1

మూడు లోకాలకు ప్రభువైన విష్ణువుకు శిరస్సు వంచి నమస్కరించి, అనేక శాస్త్రములనుండి ఉద్ధరింపబడిన రాజనీతిని సంకలనం చేసి చెప్పుతున్నాను.

**అధీత్యేదం యథాశాస్త్రం నరో జానాతి సత్తమః**
**ధర్మోపదేశవిఖ్యాతం కార్యాకార్యం శుభాశుభమ్.** 2

ఉత్తముడైన మానవుడు దీనిని యథాశాస్త్రంగా చదివితే, అనేకమైన ప్రసిద్ధ ధార్మిక గ్రంథాల్లో ఉపదేశింపబడిన కార్యాకార్యాలు, మంచి చెడులు తెలుసుకోగలుగుతాడు.

**తదహం సంప్రవక్ష్యామి లోకానాం హితకామ్యయా**
**యేన విజ్ఞాతమాత్రేణ సర్వజ్ఞత్వం ప్రపద్యతే.** 3

దేనిని గ్రహించినంత మాత్రాన సర్వజ్ఞత్వం సిద్ధిస్తుందో, అటువంటి రాజనీతిని లోకహిత కాంక్షతో నేను చెప్పబోతున్నాను.

**మూర్ఖశిష్యోపదేశేన దుష్టస్త్రీభరణేన చ**
**దుఃఖితైః సంప్రయోగేణ పండితోప్యవసీదతి.** 4

మూర్ఖులైన శిష్యులకు ఉపదేశం చేయటం వల్ల, దుష్టురాలైన స్త్రీని పోషించటం వల్ల, దుఃఖ మనస్కులతో కలియుటవల్ల పండితుడు కూడ కష్టాలకు లోనౌతాడు.

**దుష్టా భార్యా, శఠం మిత్రం, భృత్యశ్చోత్తరదాయకః**
**ససర్పే చ గృహే వాసో మృత్యురేవ న సంశయః** 5

దుష్టశీలయైన భార్య, కుత్సితుడైన మిత్రుడు, ఎదురు మాట్లాడు సేవకుడు, విషసర్పం ఉన్న ఇంట్లో నివసించటం మృత్యువే అనటంలో సందేహం లేదు.

**ఆపదర్థే ధనం రక్షేద్దారాన్ రక్షేద్ధనైరపి**
**ఆత్మానం సతతం రక్షేద్దారైరపి ధనైరపి.** 6

కష్టసమయాల్లో ఆదుకోవటానికి ధనాన్ని సంరక్షించుకోవాలి. ధనం కంటే ముఖ్యంగా భార్యను రక్షించుకోవాలి. భార్యకంటే, ధనం కంటే ముఖ్యంగా తనను తానెల్లప్పుడూ రక్షించుకోవాలి.

**ఆపదర్థే ధనం రక్షేచ్ఛ్రీమతాం కుత ఆపదః**
**కదాచిచ్చలతే లక్ష్మీః సంచితోపివినశ్యతి.** 7

కష్టసమయాల్లో ఆదుకుంటుంది కనుక ధనాన్ని దాచుకోవాలి. ధనవంతుడికి ఆపదలెందుకుంటాయి ? ఒకవేళ దురదృష్టవశాన సంపదలు నశిస్తే, అపుడు దాచుకొన్న ధనం కూడా నశిస్తుంది. (ధనం దాచుకోవలసినదే. కానీ అది శాశ్వతం కాదు అనే స్పృహ ఉండాలని భావం)

**యస్మిందేశే న సమ్మానో న వృత్తిర్న చ బాంధవాః**
**న చ విద్యాగమో ప్యస్తివాసంతత్రనకారయేత్.** 8

ఏ ప్రదేశంలో ఆదరాభిమానాలు దొరకవో, ఏ వృత్తీ లభింపదో, బంధువులుండరో, విద్యాభ్యాసానికి కూడా అవకాశం ఉండదో ఆ ప్రదేశం నివాసయోగ్యం కాదని నిశ్చయించి వదలిపెట్టాలి.

**ధనికః శ్రోత్రియో రాజా నదీ వైద్యస్తు పంచమః**
**పంచ యత్ర న విద్యంతే న తత్ర దివసం వసేత్.** 9

ధనవంతుడు, వేదం చదివిన బ్రాహ్మణుడు, ధర్మదీక్ష గల రాజు, నది, వైద్యుడు - ఈ ఐదూ ఉండని చోట ఒక్కరోజైనా నివసించకూడదు.

**లోకయాత్రా భయం లజ్జా దాక్షిణ్యం త్యాగశీలతా**
**పంచ యత్ర న విద్యంతే న కుర్యాత్తత్ర సంస్థితం.** 10

జీవనోపాధి, శిక్షా భయం, సిగ్గు, దయాస్వభావం, త్యాగశీలం అనేవి ఎక్కడ ఉండవో అక్కడ ఉండకూడదు. (భయం = తప్పు చేస్తే రాజు దండిస్తాడనే భయం, లజ్జ = కాని పని చేయటానికి సిగ్గు)

**జానీయాత్ప్రేషణే భృత్యాన్బాంధవాన్ వ్యసనాగమే**
**మిత్రం చాపత్తికాలేషు భార్యాం చ విభవక్షయే.** 11

చెప్పిన పనిని చేసే సామర్థ్యాన్ని బట్టి సేవకుని శక్తిని గ్రహించాలి. ఏదైనా దుఃఖం వచ్చినపుడు బంధువులు ఎటువంటివారో గ్రహించాలి. ఆపదలలో మిత్రుడు, సంపదలను కోల్పోయిన వేళ భార్య ఎటువంటివారో తెలుసుకోవాలి. (వీరంతా అవసర సమయాల్లో మనకు సహకరిస్తున్నారా ? లేదా ? అని పరీక్షించుకోవాలి)

**ఆతురే వ్యసనే ప్రాప్తే దుర్భిక్షే శత్రు సంకటే**
**రాజద్వారే శ్మశానే చ యస్తిష్ఠతి స బాంధవః** 12

తాను వ్యాధిగ్రస్తుడైనప్పుడు, దుఃఖంతో ఉన్నప్పుడు, పేదరికంలో ఉన్నప్పుడు, శత్రు భయంతో ఉన్నప్పుడు కష్టంలో ఉన్నప్పుడు, రాజసభలోనో, శ్మశానములోనో ఉన్నప్పుడు తనకు తోడుగా ఉన్నవారే బంధువులు.

**యో ధ్రువాణి పరిత్యజ్య అధ్రువం పరిషేవతే**
**ధ్రువాణి తస్య నశ్యంతి చాధ్రువం నష్టమేవ హి.** 13

ఎవడు నిశ్చయ విషయాలను వదలి, అనిశ్చయ పదార్థాలను సేవిస్తాడో, అతనికి నిశ్చయ విషయాలూ దక్కవు. అనిశ్చయ పదార్థాలూ నష్టమౌతాయి.

**వరయేత్కులజాం ప్రాజ్ఞో విరూపామపి కన్యకాం**
**రూపశీలాం న నీచస్య వివాహః సదృశే కులే.** 14

బుద్ధిమంతుడు - రూపసి కాకపోయినా మంచి కులములో పుట్టిన కన్యను వివాహం చేసుకోవాలి. అందగత్తె అయినా నీచకులంలో పుట్టిన దానిని వివాహమాడకూడదు. తనకు తగిన కన్యనే వివాహమాడాలి.

**నఖీనాం శస్త్రపాణీనాంనదీనాం శృంగిణాం తథా**
**విశ్వాసో నైవ కర్తవ్యః స్త్రీషు రాజకులేషు చ.** 15

వాడియైన గోళ్ళుగల జంతువులయందును, చేతిలో ఆయుధములు కలవారి యందును, నదులయందును, కొమ్ములుగల జంతువులయందును, దుష్ట స్త్రీలయందును, రాజులయందును విశ్వాసం ఉంచకూడదు.

**విషాదప్యమృతం గ్రాహ్యమమేధ్యాదపి కాంచనం**
**అమిత్రాదపి సద్వృత్తం బాలాదపి సుభాషితమ్.** 16

విషమునుండి వచ్చినదైనా అమృతాన్ని, అపరిశుద్ధ పదార్థాన్నుంచి యైనా బంగారాన్ని, శత్రువు నుంచి యైనా ఉత్తమ శీలాన్ని, బాలుని నుంచియైనా మంచి మాటను స్వీకరించాలి.

**స్త్రీణాం ద్విగుణ ఆహారో లజ్జా చాపి చతుర్గుణా**
**సాహసం షడ్గుణం చైవ కామాశ్చాష్టగుణః స్మృతః** 17

స్త్రీలకు పురుషులకంటే రెట్టింపు ఆహారము కావాలి. పురుషులకంటే స్త్రీలకు బుద్ధి నాలుగు రెట్లు, సాహసం ఆరు రెట్లు, కామం ఎనిమిది రెట్లు ఎక్కువగా ఉంటాయి.

## ద్వితీయ అధ్యాయము

**అనృతం సాహసం మాయా మూర్ఖత్వమతిలోభితా**
**అశౌచత్వం నిర్దయత్వం స్త్రీణాం దోషాః స్వభావజాః.** 1

అసత్యమాడటం, సాహసించటం, మాయ, మూర్ఖత్వం, అతిలోభం, మాలిన్యం, దయలేకపోవటం అనేవి స్త్రీలకు సహజ దోషాలు. (ఈ శ్లోకం చాణక్యునిది కాదని పండితుల నిర్ణయం. నిజానికి స్త్రీలలోనే దయాది స్వభావాలుంటాయి. స్త్రీ క్షమామూర్తి)

**భోజ్యం భోజనశక్తిశ్చ రతిశక్తిర్వరాంగనా**
**విభవో దానశక్తిశ్చ నాల్పస్య తపసః ఫలమ్.** 2

చక్కని ఆహారం, దానిని తిని అరిగించుకోగల శక్తి, రతి శక్తి, ఉత్తమురాలైన భార్య లభించుట, సంపదలు, దానం చేయగల శక్తి అల్ప తపస్సుతో లభింపవు. గొప్ప తపస్సుతోనే లభిస్తాయి.

**యస్య పుత్రో వశీభూతో భార్యా ఛందానుగామినీ**
**విభవే యశ్చ సంతుష్టస్తస్య స్వర్గ ఇహైవ హి.** 3

ఎవనికి తన కుమారుడు వశుడై ఉంటాడో, భార్య అనుకూలవతియై ఉంటుందో, ఎవరు తనకున్న సంపదతో సంతృప్తి చెందుతాడో వానికి ఈ లోకమే స్వర్గం.

**తే పుత్రా యే పితుర్భక్తాః స పితా యస్తు పోషకః**
**తన్మిత్రం యత్ర విశ్వాసః సా భార్యా యత్ర నిర్వృతిః.** 4

ఎవరు తండ్రియందు భక్తి కలిగి ఉంటారో వారే కుమారులు. ఎవడు సంతానాన్ని పోషిస్తాడో వాడే తండ్రి. ఎవడు నమ్మదగినవాడో వాడే స్నేహితుడు. భర్తకు సుఖం కలిగించేదే భార్య.

**పరోక్షే కార్యహంతారం ప్రత్యక్షే ప్రియవాదినం**
**వర్జయేత్తాదృశం మిత్రం విషకుంభం పయోముఖమ్.** 5

పరోక్షంగా పనులకు విఘాతం కలిగిస్తూ, ఎదుట మాత్రం ప్రియమైన మాటలు చెప్పే స్నేహితుణ్ణి వెంటనే వదలిపెట్టాలి. వాడు పయోముఖ విషకుంభం వంటివాడు. (పయోముఖ విషకుంభం అంటే, కుండలో పైన పాలుండి, లోపల మాత్రం విషం ఉండటం)

**న విశ్వసేత్కుమిత్రే చ మిత్రే చాపి న విశ్వసేత్**
**కదాచిత్కుపితం మిత్రం సర్వం గుహ్యం ప్రకాశయేత్.** 6

చెడ్డ స్నేహితుని నమ్మకూడదు. మంచి మిత్రునీ విశ్వసించకూడదు. ఎందుచేతనంటే అతనికెప్పుడైనా మనపై కోపం వస్తే మన రహస్యాలన్నీ బయటపెడతాడు.

**మనసా చింతితం కార్య వాచా నైవ ప్రకాశయేత్**
**మంత్రేణ రక్షయేద్గూఢం కార్యే చాపి నియోజయేత్.** 7

మనస్సులో ఆలోచించే పనిని మాటలద్వారా బహిరంగ పరచకూడదు. దాన్ని రహస్యంగానే ఉంచి, కార్యరూపంలో చేసి చూపించాలి.

**కష్టం చ ఖలు మూర్ఖత్వం కష్టంచచ ఖలు యౌవనం**
**కష్టాత్కష్టతరం చైవ పరగేహనివాసనమ్.** 8

మూర్ఖత్వాన్ని భరించటం కష్టం. యౌవనం కూడా కష్టమైనదే. కష్టాలలో మరింత కష్టమైనది – పరుల ఇంటిలో నివసించుట.

**శైలే శైలే చ మాణిక్యం మౌక్తికం న గజే గజే**
**సాధవో న హి సర్వత్ర చందనం న వనే వనే.** 9

ప్రతి పర్వతంలోనూ మాణిక్యాలు దొరకవు. ప్రతి ఏనుగు మస్తకంలోనూ ముత్యాలు లభించవు. సజ్జనులు ఎల్లచోట్లా ఉండరు. ప్రతి అడవిలోనూ మంచి గంధపు చెట్టు ఉండదు.

**పుత్రాశ్చ వివిధైః శీలైర్నియోజ్యాః సతతం బుధైః**
**నీతిజ్ఞాః శీలసంపన్నా భవంతి కులపూజితాః.** 10

బుద్ధిమంతులు తమ సంతానాన్ని నిరంతరం అనేకములైన మంచి గుణాలు, శీలం కలవారినిగా పెంచాలి. ఎందువల్లనంటే నీతి, సచ్ఛీలము కలవారు మాత్రమే కులంలో పూజింపబడుతారు.

**మాతా శత్రుః పితా వైరీ యాభ్యాం బాలా న పాఠితాః**
**సభామధ్యే న శోభంతే హంసమధ్యే బకో యథా.** 11

ఎవరు తమ పిల్లలను శ్రద్ధగా చదివించరో, ఆ తల్లి దండ్రులు ఆ పిల్లలకు శత్రువులే! ఎందువల్లనంటే అలా చదివింపబడని పిల్లలు హంసల మధ్య కొంగల్లా సభలలో రాణించరు. ఆ దోషం తల్లిదండ్రులదే !

**లాలనాద్బహవో దోషాస్తాడనే బహవో గుణాః**
**తస్మాత్పుత్రం చ శిష్యం చ తాడయేన్న తు లాలయేత్.** 12

గారాబం చేయటం వల్ల చాలా దోషాలు వస్తాయి, దండించటం వల్ల ఎన్నో సద్గుణాలు వస్తాయి. అందుచేత కొడుకును గానీ, శిష్యుణ్ణి గానీ దండించాలే గానీ గారాబం చేయకూడదు.

**శ్లోకేన వా తదర్ధేన తదర్ధార్ధాక్షరేణ వా**
**అబంధ్యం దివసం కుర్యాద్దానాధ్యయనకర్మభిః.** 13

ప్రతిరోజు ఒక శ్లోకమో, దానిలో ఒక పాదమో, కనీసం దానిలో ఒక అక్షరమో అధ్యయనం చేస్తూ ఉండాలి. దానం చేయుట, అధ్యయనం చేయుట మొదలైన సత్కర్మలతో ప్రతి దినాన్ని సార్థకం చేసుకోవాలి.

**కాంతావియోగః స్వజనాపమానం**
**ఋణస్య శేషం కునృపస్య సేవా**
**దారిద్ర్యభావాద్విముఖం చ మిత్రం**
**వినాగ్నినా పంచ దహంతి కాయమ్.** 14

భార్యావియోగం, తన వారిచేత అవమానింపబడటం, అప్పు మిగిలి ఉండటం, చెడ్డవాడైన రాజును సేవించటం, తన దారిద్ర్యం వల్ల మిత్రుడు దూరం కావటం అనే ఐదూ అగ్ని లేకుండానే శరీరాన్ని దహించి వేస్తాయి.

**నదీతీరే చ యే వృక్షాః పరగేహేషు కామినీ**
**మంత్రహీనాశ్చ రాజానః శీఘ్రం నశ్యంత్యసంశయమ్.** 15

నది ఒడ్డున ఉన్న చెట్లూ, ఇతరుల ఇంట్లో ఉన్న స్త్రీ, రహస్యాలోచన లేని రాజులు శీఘ్రమే నశిస్తారనటంలో సందేహం లేదు

**బలం విద్యా చ విప్రాణాం రాజ్ఞాం సైన్యం బలం తథా**
**బలం విత్తం చ వైశ్యానాం శూద్రాణాం పారిచర్యకమ్.** 16

బ్రాహ్మణులకు విద్యయే బలం. రాజులకు సైన్యమే బలం. వైశ్యులకు ధనమే బలం. శూద్రులకు కొలువే బలం.

**నిర్ధనం పురుషం వేశ్యా ప్రజా భగ్నం నృపం త్యజేత్**
**ఖగా వీతఫలం వృక్షం భుక్త్వా చాభ్యాగతో గృహమ్. 17**

ధనం లేని పురుషుణ్ణి వేశ్య, ఓడిన రాజులను ప్రజలు, పండ్లులేని చెట్టును పక్షులు, భోజనము చేసిన ఇంటిని అతిథులు వదలి వెళ్ళిపోతారు.

**గృహీత్వా దక్షిణాం విప్రాస్త్యజంతి యజమానకం**
**ప్రాప్తవిద్యా గురుం శిష్యా దగ్ధారణ్యం మృగాస్తథా. 18**

దక్షిణ తీసికొన్న బ్రాహ్మణులు యజమానిని, విద్యను పొందిన శిష్యులు గురువును, దగ్ధమైన అడవిని మృగాలు విడిచి వెళ్ళటం సహజం.

**దురాచారీ దురాదృష్టిర్దురావాసీ చ దుర్జనః**
**యన్మైత్రీ క్రియతే పుంభిర్నరః శీఘ్రం వినశ్యతి. 19**

చెడు ఆచారములు కలవాడు, చెడు దృష్టి కలవాడు, చెడు ప్రదేశములలో నివసించువాడు అయిన వానితో ఎవడు స్నేహం చేస్తాడో ఆ మనుష్యుడు వెంటనే నశించిపోతాడు.

**సమానే శోభతే ప్రీతిః రాజ్ఞి సేవా చ శోభతే**
**వాణిజ్యం వ్యవహారేషు దివ్యా స్త్రీ శోభతే గృహే. 20**

స్నేహము సమాన గుణములు కలవారి యందు శోభిస్తుంది. రాజుకు చేసిన సేవ శోభిస్తుంది. వ్యవహారాలలో వర్తకం రాణిస్తుంది. ఇల్లు సుగుణవతియైన భార్యతో శోభిస్తుంది.

## మూడవ అధ్యాయము

**కస్య దోషః కులే నాస్తి వ్యాధినా కో న పీడితః**
**వ్యసనం కేన న ప్రాప్తం కస్య సౌఖ్యం నిరంతరమ్. 1**

ఎవని కులములో దోషము లేదు ? వ్యాధితో పీడింపబడని వాడెవ్వడు ? ఎవనికి దుఃఖం కలుగదు ? ఎవనికి ఎల్లప్పుడూ సంతోషం లభిస్తుంది ?

**ఆచారః కులమాఖ్యాతి దేశమాఖ్యాతి భాషణం**
**సంభ్రమః స్నేహమాఖ్యాతి వపురాఖ్యాతి భోజనమ్.** 2

ఆచారమే ఒకని కులాన్ని తెలియజేస్తుంది. మాట తీరు - వాని దేశాన్ని తెలుపుతుంది. అతడు చూపే ఆదరణ - వాని స్నేహమెంతటిదో చెప్తుంది. వాని దేహం - వాని భోజనం ఎలాంటిదో తెలియజేస్తుంది.

**సుకులే యోజయేత్కన్యాం, పుత్రం విద్యాసు యోజయేత్**
**వ్యసనే యోజయేచ్ఛత్రుం, మిత్రం ధర్మేణ యోజయేత్.** 3

కన్యకను (కుమార్తెను) మంచి కులములోని వానికిచ్చి పెళ్ళి చేయాలి. కుమారుణ్ణి విద్యయందు ఆసక్తి కలవానిగా చేయాలి. శత్రువును ఆపదలలో ఉండేటట్లు చేయాలి. స్నేహితుణ్ణి ధర్మమార్గంలో నిలపాలి.

**దుర్జనస్య చ సర్పస్య వరం సర్పో న దుర్జనః**
**సర్పో దంశతి కాలే తు దుర్జనస్తు పదే పదే.** 4

సర్ప, దుర్జనులలో సర్పమే మేలైనది కానీ, దుర్జనుడు కాదు. పాము కాలవశాత్తు కాటువేస్తుంది. దుర్జనుడు మాత్రం మాటిమాటికీ కీడు చేస్తూనే ఉంటాడు.

**ఏతదర్థే కులీనానాం నృపాః కుర్వంతి సంగ్రహం**
**ఆదిమధ్యావసానేషు న తే గచ్ఛంతి విక్రియామ్.** 5

రాజులు సత్కులంలో జన్మించినవారికి ఆశ్రయం కల్పిస్తారు. ఆ ఆశ్రితులు రాజు పట్ల మొదటగానీ, మధ్యలో గానీ చివరిలో గానీ వికారం చెందక, విడువకుండా సేవిస్తారు.

**ప్రలయే భిన్నమర్యాదా భవంతి కిల సాగరాః**
**సాగరా భేదమిచ్ఛంతి ప్రలయేపినసాధనః.** 6

ప్రళయకాలంలో సముద్రాలు తమ హద్దులను మీరుతాయి. అసలు సముద్రాలే తమ స్థానాలనుండి కదులుతాయి. కానీ సత్పురుషులు మాత్రం ఎన్ని కష్టాలు వచ్చినా మర్యాదను అతిక్రమించరు.

**మూర్ఖస్తు ప్రహర్తవ్యః ప్రత్యక్షో ద్విపదః పశుః**
**భిద్యతే వాక్య-శల్యేన అదృశం కంటకం యథా.** 7

మూర్ఖుడు రెండుకాళ్ళున్న వింత జంతువు కనుక, వాణ్ణి దూరంగా ఉంచాలి. కంటికి కనిపించకుండా బాధించే ముల్లులా వాడు తన మాటలనే బాణాలతో బాధపెడుతూ ఉంటాడు.

**రూపయౌవనసంపన్నా విశాలకులసంభవాః**
**విద్యాహీనా న శోభంతే నిర్గంధాః కింశుకా యథా.** 8

అందమైన రూపము, యౌవనము ఉండి, గొప్ప కులంలో జన్మించినవారైనా విద్యలేనివారు - సువాసన లేని మోదుగు పూవుల వలె శోభించరు.

**కోకిలానాం స్వరో రూపం, స్త్రీణాం రూపం పతివ్రతం**
**విద్యా రూపం కురూపాణాం, క్షమా రూపం తపస్వినామ్.** 9

కోకిలలకు స్వరమే అందం. స్త్రీలకు పాతివ్రత్యమే అందం. అందంలేని వారికి విద్యయే అందం. మునులకు సహనమే అందం.

**త్యజేదేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్**
**గ్రామం జనపదస్యార్థే, ఆత్మార్థే పృథివీం త్యజేత్.** 10

(అప్రతిష్ఠ వచ్చే సందర్భంలో) కులం కోసం ఒకణ్ణి వదలిపెట్టాలి. గ్రామ క్షేమం కోసం కులాన్ని వదలిపెట్టాలి. దేశ సౌభాగ్యం కోసం గ్రామాన్ని వదలి పెట్టాలి. ఆత్మరక్షణ కోసం లోకాన్నే వదలాలి.

**ఉద్యోగే నాస్తి దారిద్ర్యం, జపతో నాస్తి పాతకం**
**మౌనేన కలహో నాస్తి, నాస్తి జాగరితే భయమ్.** 11

ప్రయత్నశీలికి దారిద్ర్యమే ఉండదు. జపం చేసేవానికి పాపం ఉండదు. మౌనంగా ఉంటే తగవులు రావు. మెలకువగా ఉన్నవానికి భయం ఉండదు.

**అతిరూపేణ వా సీతా అతిగర్వేణ రావణః**
**అతిదానాద్బలిర్బద్ధో హ్యతిసర్వత్ర వర్జయేత్.** 12

అతి సౌందర్యవతి కావటంతో సీత, అతి గర్వం ఉండటంవల్ల రావణుడు, అతిగా దానాలు చేయటం కారణంగా బలిచక్రవర్తి బంధితులయ్యారు. “అతి”ని అన్ని విషయాల్లోనూ వదలిపెట్టాలి.

**కో హి భారః సమర్థానాం ? కిం దూరం వ్యవసాయినాం ?**
**కో విదేశః సువిద్యానాం ? కః పరః ప్రియవాదినామ్ ?** 13

సమర్థులకు భారమైన పని ఏముంటుంది ? కృషి చేసేవారికి దూరం ఏముంటుంది? చక్కని విద్యగల వారికి విదేశం ఏముంటుంది ? ప్రియ భాషణం చేసేవారికి శత్రువులు (ఇతరులు) ఎవరు ?

**ఏకేనాఽపి సువృక్షేణపుష్పితేనసుగంధినా**
**వాసితం తద్వనం సర్వం సుపుత్రేణ కులం యథా.** 14

సువాసనతో కూడిన పువ్వులున్న చెట్టు ఒక్కటి ఉన్నా, వనమంతా పరిమళించినట్టుగా సద్గుణవంతుడైన కుమారుని వలన కులమంతా వాసికెక్కుతుంది.

**ఏకేన ఽశుష్కవృక్షేణ దహ్యమానేన వహ్నినా**
**దహ్యతే తద్వనం సర్వం కుపుత్రేణ కులం యథా.** 15

ఎండిపోయిన చెట్టు కాలిపోతూ, మిగిలిన అడవిని దహించినట్టుగా – చెడ్డవాడైన కుమారుని వలన వంశమంతా అపకీర్తిని పొందుతుంది.

**ఏకేనా పిసుపుత్రేణ విద్యాయుక్తేనసాధునా**
**ఆహ్లాదితం కులం సర్వం యథా చంద్రేణ శర్వరీ.** 16

చంద్రుని వలన రాత్రి శోభించినట్లుగా – విద్యావంతుడు, సజ్జనుడు అయిన కుమారుడొక్కడున్నా, ఆ కులం ఎంతో ఆనందాన్ని పొందుతుంది.

**కింజాతైర్బహుభిః పుత్రైః శోకసంతాపకారకైః**
**వరమేకః కులాలంబీ యత్ర విశ్రామ్యతే కులమ్.** 17

దుఃఖాన్ని, సంతాపాన్ని కలిగించే కుమారులు ఎందరు పుట్టి, ఏం ప్రయోజనం? కులమంతా ప్రశాంతంగా ఉండటానికి కారకుడయ్యే శ్రేష్ఠుడైన కుమారుడొక్కడు చాలు.

**లాలయేత్పంచవర్షాణి దశవర్షాణి తాడయేత్**
**ప్రాప్తే తు షోడశే వర్షే పుత్ర మిత్రవదాచరేత్.** 18

కుమారుణ్ణి ఐదు సంవత్సరాల వయస్సు వరకూ లాలించి, గారం చేయాలి. పది సంవత్సరాల వయస్సులో మంచి నేర్పటానికి దండించాలి. పదహారు సంవత్సరాలు వచ్చిన తరువాత స్నేహితునిలా భావించాలి.

**ఉపసర్గే౽న్యచక్రే చదుర్భిక్షేచభయావహే**
**అసాధుజనసంపర్కే యః పలాయేత్స జీవతి. 19**

ప్రకృతి వైపరీత్యాలు, వ్యాధులు, శత్రుభయం, కరువుకాటకాలు, భయం ఏర్పడినప్పుడు, దుర్జనులతో కలయిక సంభవించినపుడు ఎవడు వాటికి దూరంగా వెళ్ళిపోతాడో, వాడు జీవిస్తాడు.

**ధర్మార్థకామమోక్షాణాం యస్యైకోపినవిద్యతే**
**అజాగలస్తనస్యేవ తస్య జన్మ నిరర్థకమ్. 20**

ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే నాల్గింటిలో ఏ ఒక్కదానినైనా తెలియనివాని జన్మ మేక మెడలోని స్తనము వలె నిరర్థకమౌతుంది.

**మూర్ఖా యత్ర న పూజ్యంతే ధాన్యం యత్ర సుసంచితం**
**దాంపత్యే కలహో నాస్తి తత్ర శ్రీః స్వయమగతా. 21**

ఎక్కడ మూర్ఖులు పూజింపబడరో, ఎక్కడ ధాన్యం నిలువచేయబడుతుందో, ఎక్కడ దంపతులకు తగవులు ఉండవో అక్కడకు లక్ష్మి తనంతట తానే వస్తుంది.

## నాల్గవ అధ్యాయము

**ఆయుః కర్మ చ విత్తం చ విద్యా నిధనమేవ చ**
**పంచైతాని హి సృజ్యంతే గర్భస్థస్యైవ దేహినః. 1**

ఆయుర్దాయం, కర్మ, ధనం, విద్య, మరణం అనే ఐదూ మాతృగర్భంలో ఉన్నప్పుడే జీవులకు నిర్ణయమై ఉంటాయి.

**సాధుభ్యస్తే నివర్తంతే పుత్రమిత్రాణి బాంధవాః**
**యే చ తైః సహ గంతారస్తద్ధర్మాత్సుకృతం కులమ్. 2**

ఎవరు సజ్జనులతో మైత్రి చేయుదురో వారి సంతానము, స్నేహితులు, బంధువులు కూడా ఆ మార్గముననే ప్రవర్తించి పుణ్యాత్ములౌతారు. వారి కులమంతా ఈ కారణంగా ధన్యమౌతుంది.

**దర్శనధ్యాసంస్పర్శై కూర్మీ చ పక్షిణీ**
**శిశుం పాలయతే నిత్యం తథా సజ్జన-సంగతిః 3**

చేప తన చూపుతోను, తాబేలు - ధ్యానంతోను, పక్షి - స్పర్శతోనూ తమ సంతానాన్ని సంరక్షించుకుంటాయి. అదేవిధంగా సజ్జన సాంగత్యం అందరినీ రక్షిస్తుంది.

**యావత్స్వస్థో హ్యయం దేహో యావన్మృత్యుశ్చ దూరతః**
**తావదాత్మ హితం కుర్యాత్ ప్రాణాంతే కి కరిష్యతి.** 4

ఎంతవరకు దేహం ఆరోగ్యంగా ఉంటుందో, ఎంతవరకూ మృత్యువు ఇంకా దూరంగా ఉంటుందో, అంతవరకూ తనకు మేలు కలిగించే పనులు చేయాలి. ప్రాణం పోయాక చేసేదేముంటుంది ?

**కామధేనుగుణా విద్యా హ్యకాలే ఫలదాయినీ**
**ప్రవాసే మాతృసదృశీ విద్యా గుప్తం ధనం స్మృతమ్.** 5

విద్య కామధేనువు వంటిది. కాలం కాని కాలంలో కూడా (ఎల్లప్పుడూ) ఫలాలను అందిస్తుంది. విదేశాలకు వెళ్ళినా, కన్నతల్లిలా రక్షిస్తుంది. అది రహస్యంగా దాచుకున్న ధనం.

**ఏకోఽపిగుణవాన్పుత్రోనిర్గుణేనశతేనకిం**
**ఏకశ్చంద్రస్తమో హంతి న చ తారాః సహస్రశః.** 6

గుణహీనులైన కుమారులు వందమంది ఉన్నా ఏమి ప్రయోజనం ? గుణవంతుడైన కుమారుడు ఒక్కడు ఉన్నా చాలు. చీకటిని తొలగించేది చంద్రుడొక్కడే గానీ, అసంఖ్యాక నక్షత్రాలు కావు కదా !

**మూర్ఖశ్చిరాయుర్జాతోఽ పితస్మాజ్జాతమృతోవరః**
**మృతః స చాల్పదుఃఖాయ యావజ్జీవం జడో దహేత్.** 7

మూర్ఖుడు దీర్ఘాయువుగా జన్మించటం కంటే, పుట్టగానే చనిపోవటం మంచిది. వాడు పుట్టగానే మరణిస్తే, ఆ దుఃఖం కొద్దికాలం మాత్రమే ఉంటుంది. జీవిస్తే మాత్రం జీవితాంతం దుఃఖం కలిగిస్తూనే ఉంటాడు.

**కుగ్రామవాసః కులహీనసేవా**
**కుభోజనం క్రోధముఖీ చ భార్యా**
**పుత్రశ్చ మూర్ఖో విధవా చ కన్యా**
**వినాగ్నినా షట్ప్రదహంతి కాయమ్.** 8

చెడ్డ గ్రామంలో (అవసరమైన వీనరులు లేని గ్రామంలో) నివసించటం, హీన కులంలో పుట్టిన గుణహీనుణ్ణి సేవించటం, చెడ్డ భోజనం, నిరంతరం కోపస్వభావం గల భార్య, మూర్ఖుడైన కుమారుడు, వితంతువైన కన్య అనే ఆరూ - అగ్ని లేకుండానే శరీరాన్ని దహిస్తాయి.

**కిం తయా క్రియతే ధేన్వా యా న దోగ్ధ్రీ న గర్భిణీ**
**కోఽర్థఃపుత్రేణజాతేనయోనవిద్వాన్న భక్తిమాన్.** 9

పాలివ్వని, గర్భిణి కాని గోవు వలన ప్రయోజనమేమియు ఉండనట్లుగానే, విద్య, భక్తిలేని కుమారుని వలన ప్రయోజనమేమిటి ?

**సంసారతాపదగ్ధానాం త్రయో విశ్రాంతిహేతవః**
**అపత్యం చ కలత్రం చ సతాం సంగతిరేవ చ.** 10

సంసారాగ్నిలో దగ్ధమౌతున్నవారికి - సత్సంతానము, ఉత్తమురాలైన భార్య, సజ్జన సాంగత్యము అనే మూడూ ప్రశాంతతకు కారణాలౌతాయి.

**సకృజ్జల్పంతి రాజానః సకృజ్జల్పంతి పండితాః**
**సకృత్కన్యాః ప్రదీయంతే త్రీణ్యేతాని సకృత్సకృత్.** 11

రాజాజ్ఞ ఒక్కసారే ప్రకటింపబడుతుంది. పండితవాక్యం కూడా తిరుగులేనిదిగా ఒక్కసారే చెప్పబడుతుంది. కన్యాదానం ఒక్కసారే జరుగుతుంది. ఈ మూడూ పదే పదే చేయబడేవి కావు.

**ఏకాకినా తపో ద్వాభ్యాం పఠనం గాయనం త్రిభిః**
**చతుర్భిర్గమనం క్షేత్రం పంచభిర్బహుభీ రణః.** 12

తపస్సు ఒక్కరూ చేయాలి. పాఠం ఇద్దరు చదవాలి. గానం ముగ్గురు చేయాలి. తీర్థయాత్ర నలుగురితో కలిసి చేయాలి. వ్యవసాయం ఐదుగురు చేయాలి. ఎక్కువమంది కలిసి యుద్ధం చేయాలి.

**సా భార్యా యా శుచిర్దక్షా సా భార్యాయ యా పతివ్రతా**
**సా భార్యా యా పతిప్రీతా సా భార్యా సత్యవాదినీ.** 13

బహిరంతరములందు శుచిత్వము, కార్యనిర్వహణ సామర్థ్యము కల స్త్రీయే భార్య. పతివ్రతయై భర్తయందు ప్రీతి కలిగిన స్త్రీయే భార్య. సత్యమును పలుకు స్త్రీయే భార్య.

**అపుత్రస్య గృహం శూన్యం, దిశః శూన్యాస్త్వబాంధవాః**
**మూర్ఖస్య హృదయం శూన్యం సర్వశూన్యా దరిద్రతా.** 14

పుత్రులు లేని ఇల్లు శూన్యం. బంధువులు లేనివారికి అన్ని దిక్కులూ శూన్యం. మూర్ఖుని మనస్సు శూన్యం. దారిద్ర్యం వల్ల సమస్తమూ శూన్యం.

**అనభ్యాసే విషం శాస్త్రమజీర్ణే భోజనం విషం**
**దరిద్రస్య విషం గోష్ఠీ వృద్ధస్య తరుణీ విషమ్.** 15

చదువని వానికి శాస్త్రం విషం. అజీర్ణ వ్యాధి కలవానికి భోజనం విషం. దరిద్రునకు విద్వద్గోష్ఠి విషం. వృద్ధునకు అందమైన యువతి విషం.

**త్యజేద్ధర్మం దయాహీనం, విద్యాహీనం గురుం త్యజేత్**
**త్యజేత్క్రోధముఖీం భార్యాం, నిఃస్నేహాన్బాంధవాంస్త్యజేత్.** 16

దయాప్రసక్తి లేని ధర్మాన్ని వదలిపెట్టాలి. విద్యాహీనుడైన గురువును వదలిపెట్టాలి. నిరంతరం కోపస్వభావం గల భార్యను వదలిపెట్టాలి. స్నేహ స్వభావులు కాని బంధువులను వదలిపెట్టాలి.

**అధ్వా జరా దేహవతాం, పర్వతానాం జలం జరా**
**అమైథునం జరా స్త్రీణాం వస్త్రాణామాతపో జరా.** 17

దేహధారులకు ఎక్కువగా నడచుటయే ముసలితనం. పర్వతాలకు నీటి ఒరిపిడియే ముసలితనం. స్త్రీలకు సృష్టికార్యము లేకుండుటయే ముసలితనం. ఎక్కువసేపు ఎండలో ఉండుటయే వస్త్రాలకు ముసలితనం.

**కః కాలః కాని మిత్రాణి కో దేశః కౌ వ్యయాగమౌ**
**కశ్చాహం కా చ మే శక్తిరితి చింత్యం ముహుర్ముహుః.** 18

కాలగతి ఎలా ఉంది? ఎవరు మిత్రులు దేశ పరిస్థితి ఏమిటి? ఆదాయ, వ్యయాలెలా ఉన్నాయి ? నేనెవరిని ? నా శక్తి ఏపాటిది ? అని పదే పదే ఆలోచించుకుంటూ వ్యవహారాలు నిర్వహించుకోవాలి.

**అగ్నిర్దేవో ద్విజాతీనాం, మునీనాం హృది దైవతం**
**ప్రతిమా స్వల్పబుద్ధీనాం, సర్వత్ర సమదర్శినః.** 19

ద్విజులకు అగ్నిహోత్రమే దైవం. మునులకు హృదయంలోనే దైవం ఉంటాడు. అల్పబుద్ధి కలవారికి ప్రతిమలయందే దైవం ఉంటాడనిపిస్తుంది. సమదృష్టి కలవారికి అన్నిచోట్లా దైవమే కనిపిస్తాడు.

## ఐదవ అధ్యాయము

**గురురగ్నిర్ద్విజాతీనాం, వర్ణానాం బ్రాహ్మణో గురుః**
**పతిరేవ గురుః స్త్రీణాం, సర్వస్యాభ్యాగతో గురుః.** 1

ద్విజులకు అగ్నియే గురువు. అన్ని వర్ణములవారికి బ్రాహ్మణుడే గురువు. భర్తయే స్త్రీలకు గురువు. అందరికీ అతిథియే గురువు.

**యథా చతుర్భిః కనకం పరీక్ష్యతే**
**నిఘర్షణచ్ఛేదనతాపతాడనైః**
**తథా చతుర్భిః పురుషః పరీక్ష్యతే**
**త్యాగేన శీలేన గుణేన కర్మణా.** 2

ఏ విధంగా బంగారపు నాణ్యత – రాపిడిచేత, కత్తిరించుటచేత, పుటం వేయుటచేత, తాటించుట చేత పరీక్షింపబడుతుందో – అట్లే త్యాగం, శీలం, గుణం, కర్మ అనే నాల్గింటిచే వ్యక్తి పరీక్షింపబడుతాడు.

**తావద్భయేషు భేతవ్యం యావద్భయమనాగతం**
**ఆగతం తు భయం వీక్ష్య ప్రహర్తవ్యమశంకయా.** 3

భయం చెంతకు రానంతవరకూ దానినిగూర్చి భయపడాలి. అది రానే వస్తే, దానిని చూసి భయపడక, అనుమానం లేకుండా దాన్ని తరిమికొట్టాలి.

**ఏకోదరసముద్భూతా ఏకనక్షత్రజాతకాః**
**న భవంతి సమాః శీలే యథా బదరకంటకాః.** 4

రేగు చెట్టు ముళ్ళు సమానంగా ఉండకుండా ఎగుడు, దిగుడుగా ఎలా ఉంటాయో అలాగే ఒకే కడుపున పుట్టిన వారైనా, ఒకే నక్షత్రంలో పుట్టినవారైనా వారి స్వభావాలు ఒకేవిధంగా ఉండవు.

**నిస్పృహో సాధికారీ స్యాన్ నాకామో మండనప్రియః**
**నావిదగ్ధః ప్రియం బ్రూయత్స్పష్టవక్తా న వంచకః.** 5

ఆశ, మోహం లేని అధికారి ఉండడు. శృంగార ప్రియుడు – కామము లేనివాడుగా ఉండడు. పండితుడు కానివాడు ప్రియ భాషణం చేయజాలడు. మోసగాడు సుస్పష్టముగా మాట్లాడలేడు.

**మూర్ఖాణాం పండితా ద్వేష్యా అధనానాం మహాధనాః**
**పరాంగనా కులస్త్రీణాం సుభగానాం చ దుర్భగాః.** 6

మూర్ఖులకు పండితులు, ధనం లేనివారికి ధనవంతులు, వెలయాండ్రకు ఉత్తమ స్త్రీలు, అందములేని పురుషులకు అందమైన పురుషులు శత్రువులు !

**ఆలస్యోపగతా విద్యా పరహస్తగతం ధనం**
**అల్పబీజం హతం క్షేత్రం హతం సైన్యమనాయకమ్.** 7

అలసత్వంతో కూడిన విద్య, పరుల చేతిలోనికి వెళ్ళిన డబ్బు, నాణ్యత లేని విత్తనాలు చల్లిన పొలం, సమర్థుడైన నాయకుడు లేని సైన్యం నశించిపోతాయి.

**అభ్యాసాద్ధార్యతే విద్యా, కులం శీలేన ధార్యతే**
**గుణేన జ్ఞాయతే త్వార్యః కోపో నేత్రేణ గమ్యతే.** 8

సాధనను అనుసరించియే విద్య అలవడుతుంది. శీలాన్ని అనుసరించి కులం రాణిస్తుంది. మంచి గుణములచే పూజ్యుడెవడో తెలుస్తాడు. కళ్ళ ద్వారా కోపం వ్యక్తమౌతుంది.

**విత్తేన రక్ష్యతే ధర్మో, విద్యా యోగేన రక్ష్యతే**
**మృదునా రక్ష్యతే భూపః సత్స్త్రియా రక్ష్యతే గృహమ్.** 9

ధర్మం ధనంతో రక్షింపబడుతుంది. విద్య ధ్యానంతో రక్షింపబడుతుంది. మృదు స్వభావంతో రాజు రక్షింపబడుతాడు. ఇల్లు మంచి ఇల్లాలిచే రక్షింపబడుతుంది.

**అన్యథా వేదశాస్త్రాణి జ్ఞానపాండిత్యమన్యథా**
**అన్యథా తత్పదం శాంతం లోకాః క్లిశ్యంతి చాన్యథా.** 10

వేద శాస్త్రాలను, జ్ఞాన పాండిత్యాన్ని, శాంత గుణాన్ని తక్కువ చేసి మాట్లాడేవారు కష్టాల పాలౌతారేగానీ, వాటి గొప్పతనాన్ని ఏ మాత్రమూ తగ్గించలేరు.

**దారిద్ర్యనాశనం దానం శీలం దుర్గతినాశనం**
**అజ్ఞాననాశినీ ప్రజ్ఞా భావనా భయనాశినీ.** **11**

దానం దారిద్ర్యాన్ని నాశనం చేస్తుంది. సత్ప్రవర్తన దుర్గతిని నశింపజేస్తుంది. బుద్ధి అజ్ఞానాన్ని నాశనం చేస్తుంది. ధ్యానం భయాన్ని నాశనం చేస్తుంది.

**నాస్తి కామసమో వ్యాధిర్నాస్తి మోహనమో రిపుః**
**నాస్తి కోపసమో వహ్నిర్నాస్తి జ్ఞానాత్పరం సుఖమ్.** **12**

కామంతో సమానమైన రోగం లేదు. మోహంతో సమానమైన శత్రువు లేదు. కోపంతో సమానమైన అగ్ని లేదు. జ్ఞానాన్ని మించిన సుఖం లేదు.

**జన్మమృత్యూ హి యాత్యేకో భునక్త్యేకః శుభాశుభం**
**నరకేషు పతత్యేక ఏకో యాతి పరాం గతిమ్.** **13**

మనుష్యుడు తన జన్మ, మృత్యువులను తానొక్కడే అనుభవిస్తాడు. తన శుభాశుభాలను (పాపపుణ్యాలను) తాను మాత్రమే అనుభవిస్తాడు. తన కర్మలనుబట్టి నరకానికో, ఉత్తమ లోకానికో తానే వెడతాడు. మరొకరు తోడు రారు.

**తృణం బ్రహ్మవిదః స్వర్గస్తృణం శూరస్య జీవితం**
**జితాశస్య తృణం నారీ నిః స్పృహస్య తృణం జగత్.** **14**

బ్రహ్మ జ్ఞానము కలవానికి స్వర్గం, వీరునికి జీవితం, ఆశను జయించినవానికి స్త్రీ మోహం, విరాగికి ప్రపంచము తృణప్రాయాలు. (గడ్డిపోచల వంటివి)

**విద్యా మిత్రం ప్రవాసే చ భార్యా మిత్రం గృహేషు చ**
**వ్యాధితస్యౌషధం మిత్రం ధర్మో మిత్రం మృతస్య చ.** **15**

విదేశములో విద్యయే మిత్రునివంటిది. ఇంటిలో భార్యయే స్నేహితురాలు. రోగ పీడితునకు ఔషధమే మిత్రం. చనిపోయినవానికి అతడు చేసిన ధర్మమే మిత్రుని వంటిది.

**వృథా వృష్టిః సముద్రేషు వృథా తృప్తస్య భోజనం**
**వృథా దానం సమర్థస్య వృథా దీపో దివాపి చ.** **16**

సముద్రంలో కురిసిన వర్షం, తృప్తిగా భుజించినవానికి మరల భోజనం పెట్టటం, ధన సామర్థ్యం ఉన్నవానికి దానం చేయటం, పగటిపూట దీపం పెట్టటం వృథా.

**నాస్తి మేఘసమం తోయం నాస్తి చాత్మసమం బలం**
**నాస్తి చక్షుఃసమం తేజో నాస్తి ధాన్యసమం ప్రియమ్.** **17**

మేఘంలో ఉండే నిర్మలమైన నీటితో సమానమైన మంచినీరు లేదు. ఆత్మబలంతో సమానమైన బలం లేదు. కన్నును మించిన తేజస్సు లేదు. ఆహారంతో సమమైన ప్రియవస్తువు లేదు.

**అధనా ధనమిచ్ఛంతి వాచం చైవ చతుష్పదాః**
**మానవాః స్వర్గమిచ్ఛంతి మోక్షమిచ్ఛంతి దేవతాః.** **18**

ధనం లేనివారు ధనాన్ని కోరుతారు. నాల్గు కాళ్ళ జంతువులు మాట్లాడాలని కోరుకుంటాయి. మానవులు స్వర్గ సుఖాలను కాంక్షిస్తారు. దేవతలు మోక్షాన్ని కోరుకుంటారు.

**సత్యేన ధార్యతే పృథ్వీ సత్యేన తపతే రవిః**
**సత్యేన వాతి వాయుశ్చ సర్వం సత్యే ప్రతిష్ఠితమ్.** **19**

సత్యము చేతనే భూమి స్థిరంగా ఉంది. సత్యము చేతనే సూర్యుడు ప్రకాశిస్తున్నాడు. సత్యము చేతనే వాయువు వీస్తోంది. సమస్తమూ సత్యమునందే సుప్రతిష్ఠతమై ఉంది.

**చలా లక్ష్మీశ్చలాః ప్రాణాశ్చలే జీవితమందిరే**
**చలాచలే చ సంసారే ధర్మ ఏకో హి నిశ్చలః.** **20**

సంపదలు చంచలమైనవి, ప్రాణములు నిలకడలేనివి. జీవితము, నివాసములు అశాశ్వతములు. ఈ ప్రపంచములో స్థావరములు, జంగమములు (స్థిరంగా ఉండేవి, కదిలేవి) అశాశ్వతాలు. ధర్మమొక్కటి నిశ్చలమైనది.

**జనితా చోపనేతా చ యస్తు విద్యాం ప్రయచ్ఛతి**
**అన్నదాతా భయత్రాతా పంచైతే పితరః స్మృతాః.** **21**

జన్మనిచ్చినవాడు, ఉపనయనం చేసినవాడు, విద్యనిచ్చినవాడు, అన్నదానం చేసినవాడు, భయం కలిగినపుడు రక్షించినవాడు – ఈ ఐదుగురూ తండ్రులే అని పెద్దల మాట.

**రాజపత్నీ గురోః పత్నీ మిత్రపత్నీ తథైవ చ**
**పత్నీమాతా స్వమాతా చ పంచైతా మాతరః స్మృతాః** 22

రాజుగారి భార్య, గురువు యొక్క భార్య, స్నేహితుని భార్య, తన భార్యయొక్క తల్లి (అత్తగారు), తనకు జన్మనిచ్చిన తల్లి – ఈ ఐదుగురూ తల్లులే అని పెద్దల మాట.

## ఆరవ అధ్యాయము

**శ్రుత్వా ధర్మం విజానాతి శ్రుత్వా త్యజతి దుర్మతిం**
**శ్రుత్వా జ్ఞానమవాప్నోతి శ్రుత్వా మోక్షమవాప్నుయాత్.** 1

మానవుడు వేదశాస్త్రాలను చదివి ధర్మాన్ని తెలుసుకుంటున్నాడు. పెద్దలు చెప్పిన మంచి మాటలను విని దుర్బుద్ధిని వదలుకుంటున్నాడు. శాస్త్ర విషయాలు విని జ్ఞానాన్ని, మోక్షాన్ని కూడా పొందగలుగుతాడు.

**పక్షిణః కాకశ్చండాలః పశూనాం చైవ కుక్కురః**
**మునీనాం పాపశ్చండాలః సర్వచాండాలనిందకః.** 2

పక్షులలో కాకి నీచమైనది. జంతువులలో కుక్క నీచమైనది. మునులలో పాపము చేసినవాడు నీచుడు. పరులను నిందించువాడు అందరికంటే నీచుడు.

**భస్మనా శుద్ధ్యతే కాస్యం తామ్రమమ్లేన శుద్ధ్యతి**
**రజసా శుద్ధ్యతే నారీ నదీ వేగేన శుద్ధ్యతి.** 3

కంచు బూడిదతో శుద్ధి చేయబడుతుంది. రాగి చింతపండుతో పరిశుభ్రమౌతుంది. స్త్రీ రజస్సుచే పరిశుద్ధ అవుతుంది. నది వేగంగా ప్రవహించటం వల్ల పరిశుభ్రమౌతుంది.

**భ్రమస్సంపూజ్యతే రాజా భ్రమస్సంపూజ్యతే ద్విజః**
**భ్రమస్సంపూజ్యతే యోగి స్త్రీ భ్రమంతీ వినశ్యతి.** 4

దేశంలో సంచరించే రాజు గౌరవింపబడుతాడు. దేశ సంచారం చేసే బ్రాహ్మణుడు (పండితుడు) పూజింపబడుతాడు. యోగి దేశ సంచారంతో పూజింపబడుతాడు. నిరంతర సంచారంతో స్త్రీ నశిస్తుంది.

**యస్యార్థాస్తస్య మిత్రాణి యస్యార్థాస్తస్య బాంధవాః**
**యస్యార్థాః స పుమా న్లోకే యస్యార్థాః స చ పండితః.** 5

ధనవంతునికే మిత్రులు ! వానికే బంధువులు ! లోకంలో అతడే ఉత్తమ పురుషుడు! ధనమున్న వాడే పండితుడు !

**తాదృశీ జాయతే బుద్ధిర్వ్యవసాయోఽపితాదృశః**
**సహాయస్తాదృశా ఏవ యాదృశీ భవితవ్యతా.** 6

ఒకని భవిష్యత్తు ఏవిధంగా నిర్ణయింపబడి ఉంటుందో దానికి తగినట్లుగానే అతని బుద్ధి, ప్రయత్నం, అతనికి అందే సహాయం కూడా ఉంటాయి.

**కాలః పచతి భూతాని కాలః సంహరతే ప్రజాః**
**కాలః సుప్తేషు జాగర్తి కాలో హి దురతిక్రమః.** 7

కాలం జీవులను పచనం చేస్తోంది. కాలమే ప్రజలను సంహరిస్తోంది. అందరూ నిద్రపోతున్నా (మరణించినా) అది మేల్కొని ఉంటుంది. కాలాన్ని ఎవరూ అతిక్రమింపజాలరు.

**న పశ్యతి చ జన్మాంధః కామాంధో నైవ పశ్యతి**
**మదోన్మత్తా న పశ్యంతి అర్థీ దోషం న పశ్యతి.** 8

పుట్టు గ్రుడ్డి చూడలేడు. కామాంధుడు మంచి చెడ్డలు చూడలేడు. గర్వంతో ఉన్మత్తుడైనవాడు ఉచితానుచితాలు చూడడు. స్వార్థపరుడు ఏ దోషాన్నీ చూడడు.

**స్వయం కర్మ కరోత్యాత్మా స్వయం తత్ఫలమశ్నుతే**
**స్వయం భ్రమతి సంసారే స్వయం తస్మాద్విముచ్యతే.** 9

జీవుడు స్వయంగా కర్మలను చేస్తూ, వాటి ఫలితాలను తానే అనుభవిస్తాడు. స్వయంగా తానే ఈ సంసారంలో పరిభ్రమిస్తూ, సాధనతో తానే సంసారమునుండి విముక్తిని పొందుతున్నాడు.

**రాజా రాష్ట్రకృతం పాపం, రాజ్ఞః పాపం పురోహితః**
**భర్తా చ స్త్రీకృతం పాపం, శిష్యపాపం గురుస్తథా.** 10

దేశంలో చేయబడిన పాపాన్ని రాజు, రాజు చేసిన పాపాన్ని పురోహితుడు, భార్య చేసిన పాపాన్ని భర్త, శిష్యుడు చేసిన పాపాన్ని గురువు అనుభవిస్తారు.

**ఋణకర్తా పితా శత్రుర్మాతా చ వ్యభిచారిణీ**
**భార్యా రూపవతీ శత్రుః పుత్రః శత్రురపండితః.** 11

అప్పులు చేసిన తండ్రి, వ్యభిచారిణియైన తల్లి, అందంగా ఉండే భార్య, విద్యావంతుడు కాని కుమారుడు శత్రువులు.

**లుబ్ధమర్థేన గృహ్ణీయాత్ స్తబ్ధమంజలికర్మణా**
**మూర్ఖం ఛందోఽనువృత్త్యాచయథార్థత్వేనపండితమ్.** 12

లోభిని – ధనం ఇచ్చి, జడ స్వభావం కలవారిని – నమస్కరించి, మూర్ఖుణ్ణి – వానికి అనుకూలంగా మాట్లాడి, పండితుణ్ణి – సత్యం మాట్లాడి వశపరచుకోవాలి.

**వరం న రాజ్యం న కురాజరాజ్యం**
**వరం న మిత్రం న కుమిత్రమిత్రం**
**వరం న శిష్యో న కుశిష్యశిష్యో**
**వరం న దార న కుదారదారః.** 13

చెడు రాజ్యం ఉండటంకంటే అసలు రాజ్యమే లేకపోవటం మంచిది. చెడ్డ స్నేహితుడు ఉండటం కంటే అసలు స్నేహితులే లేకపోవటం మంచిది. చెడ్డశిష్యుడు ఉండటం కంటే అసలు శిష్యుడు లేకపోవటమే మంచిది. చెడ్డభార్య ఉండటం కంటే అసలు భార్య లేకపోవటమే మంచిది.

**కురాజరాజ్యేన కుతః ప్రజాసుఖం**
**కుమిత్రమిత్రేణ కుతోభినిర్వృతిః**
**కుదారదారైశ్చ కుతో గృహే రతిః**
**కుశిష్యశిష్యమధ్యాపయతః కుతో యశః.** 14

చెడ్డరాజు పాలనలో ప్రజలకు సుఖం ఎందుకు కలుగుతుంది ? చెడ్డ స్నేహితుని వల్ల సుఖం ఎక్కడిది ? దుష్టురాలైన భార్యతో సంసారంలో ఆసక్తి ఏముంటుంది ? చెడ్డ శిష్యునకు బోధించే ఉపాధ్యాయునకు కీర్తి ఎలా వస్తుంది ?

**సింహాదేకం బకాదేకం శిక్షేచ్చత్వారి కుక్కుటాత్**
**వాయసాత్పంచ శిక్షేచ్ఛ షట్శునస్త్రీణి గర్దభాత్.** 15

మనుష్యులు సింహమునుండి ఒక గుణమును, కొంగ నుండి ఒక గుణాన్ని, కోడినుండి నాలుగు గుణాలను, కాకినుండి ఐదు గుణాలను, కుక్కనుండి ఆరు గుణాలను, గాడిదనుండి మూడు గుణాలను నేర్చుకోవాలి.

**ప్రభూతం కార్యమల్పం వా యన్నరః కర్తుమిచ్ఛతి**
**సర్వారంభేణ తత్కార్యం సింహాదేకం ప్రచక్షతే.** 16

మానవుడు గొప్ప పనినైనా, చిన్న పనినైనా చేయాలనుకొన్నప్పుడు దానిని తన శక్తినంతా వినియోగించి ధీరముగా చేయాలనే సంగతిని సింహం నుండి నేర్చుకోవాలి.

**ఇంద్రియాణి చ సంయమ్య బకవత్ పండితో నరః**
**సమదుఃఖసుఖః శాంతః తత్త్వజ్ఞః సాధురుచ్యతే.** 17

బుద్ధిమంతుడు కొంగవలె ఇంద్రియాలను వశపరచుకొని, ధ్యానమగ్నుడై సుఖ దుఃఖములయందు సమభావం శాంత స్వభావం కలిగి, తత్త్వాన్ని గ్రహిస్తే సజ్జనుడనిపించుకుంటాడు.

**ప్రత్యుత్థానం చ యుద్ధం చ సంవిభాగం చ బంధుషు**
**స్వయమాక్రమ్య భుక్తం చ శిక్షేచ్చత్వారి కుక్కుటాత్.** 18

ఎల్లప్పుడు సకాలంలో మేల్కొనుట, యుద్ధానికి సంసిద్ధంగా ఉండుట, ఆహారంలో తన వారికి ఇవ్వదగిన భాగాన్ని ఇచ్చుట, అవసరమైనప్పుడు ఆక్రమించి భుజించుట అనే నాలుగు గుణాలు కోడినుంచి నేర్చుకోవాలి.

**గూఢం చమైథునం దార్ఢ్యం కాలే కాలే చ సంగ్రహం**
**అప్రమత్తమవిశ్వాసం పంచ శిక్షేచ్ఛ వాయసాత్.** 19

రహస్యంగా మైథునం చేయటం, మొండితనం, సమయానుకూలంగా సంపాదించటం, అప్రమత్తంగా ఉండటం, ఎవరి యందూ నమ్మకం లేకపోవటం అనే ఐదు గుణాలు కాకి నుండి నేర్చుకోవాలి.

**బహ్వాశీ స్వల్పసంతుష్టః సనిద్రో లఘుచేతనః**
**స్వామిభక్తశ్చ శూరశ్చ షడేతే శ్వానతో గుణాః.** 20

ఎక్కువగా తినే శక్తి, దొరికిన కొద్దిపాటి ఆహారంతోనే తృప్తి చెందటం, సుఖంగా నిద్రించటం, కొద్దిపాటి అలికిడియైనా మేల్కొనటం, యజమాని పై విశ్వాసం కలిగి ఉండటం, పౌరుషం అనే ఆరు గుణాలు కుక్క నుండి నేర్చుకోవాలి.

**సుశ్రాంతోఽపి వహేద్భారంశీతోష్ణంనచపశ్యతి**
**సంతుష్టశ్చరతే నిత్యం త్రీణి శిక్షేచ్చ గర్ధభాత్.** 21

బాగా అలసిపోయినా బరువును మోయటం, శీతోష్ణాలను లెక్కచేయకపోవటం, ఎల్లప్పుడూ సంతోషంగా ఉండటం అనే మూడు గుణాలను గాడిద నుండి నేర్చుకోవాలి.

**య ఏతాన్వింశతిగుణానాచరిష్యతి మానవః**
**కార్యావస్థాసు సర్వాసు అజేయః స భవిష్యతి.** 22

ఈ ఇరువది గుణాలను ఏ మానవుడు ఆచరిస్తాడో అతడు సర్వ కార్యాలయందు, సర్వావస్థలయందు విజయసాధకుడౌతాడు.

## ఏడవ అధ్యాయము

**అర్థనాశం మనస్తాపం గృహే దుశ్చరితాని చ**
**వంచనం చాపమానం చ మతిమాన్న ప్రకాశయేత్.** 1

ధననష్టాన్ని, మనస్తాపాన్ని, ఇంటిలోనివారి దుష్ప్రవర్తనలను, తనకు జరిగిన మోసాన్ని, తాను పొందిన అవమానాన్ని బుద్ధిమంతుడు బహిరంగంగా చెప్పుకోకూడదు.

**ధనధాన్యప్రయోగేషు విద్యాసంగ్రహణే తథా**
**ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జః సుఖీ భవేత్.** 2

ధన విషయంలోను, ధాన్య క్రయ, విక్రయాదులయందును, విద్యాభ్యాసంలోను, భోజనం చేసే వేళ, లోక వ్యవహారాలలోను సిగ్గు (మొగమాటం) విడిచినవాడు సుఖిస్తాడు.

**సంతోషామృతతృప్తానాం యత్సుఖం శాంతిరేవ చ**
**న చ తద్ధనలుబ్ధానామితశ్చేతశ్చ ధావతామ్.** 3

సంతోషమనే అమృతాన్ని త్రాగి తృప్తి పడి, శాంత మనస్కులైనవారికి లభించే సుఖం - ధన లోభంతో ఇటు, అటు పరుగులెత్తేవారికి లభించదు.

**సంతోషస్త్రిషు కర్తవ్యః స్వదారే భోజనే ధనే**
**త్రిషు చైవ న కర్తవ్యోఽధ్యయనేజదానయోః.** 4

స్వభార్య, భోజనము, సంపద – అనే ఈ మూడు విషయాల్లోనూ సంతృప్తి కలిగి ఉండాలి. దానము, తపస్సు, చదవటం అనే మూడింటియందు మాత్రం సంతృప్తి చెందకూడదు.

**విప్రయోర్విప్రవహ్న్యోశ్చ దంపత్యోః స్వామిభృత్యయోః**
**అంతరేణ న గంతవ్యం హలస్య వృషభస్య చ.** 5

ఇద్దరు బ్రాహ్మణుల మధ్య నుండి, బ్రాహ్మణుడు, అగ్ని మధ్య నుండి, దంపతుల మధ్యనుండి, యజమాని, సేవకుల మధ్యనుండి, నాగలి, ఎద్దుల మధ్యనుండి నడచి వెళ్ళరాదు.

**పాదాభ్యాం న స్పృశేదగ్నిం గురుం బ్రాహ్మణమేవ చ**
**నైవ గాం న కుమారీం చ న వృద్ధం న శిశుం తథా.** 6

అగ్నిని, గురువును, బ్రాహ్మణుని, గోవును, కుమార్తెను, వృద్ధులను, పసిపాపలను కాలితో తన్నకూడదు.

**శకటం పంచహస్తేన దశహస్తేన వాజినం**
**గజం హస్తసహస్రేణ దేశత్యాగేన దుర్జనమ్.** 7

బండిని ఐదు చేతుల దూరంలోనూ, గుఱ్ఱమును పదిచేతుల దూరంలోనూ, ఏనుగును వేయి చేతుల దూరంలోనూ ఉంచాలి. చెడ్డవానిని దేశం నుంచి బహిష్కరించాలి.

**హస్తీ అంకుశమాత్రేణ వాజీ హస్తేన తాడ్యతే**
**శృంగీ లగుడహస్తేన ఖడ్గహస్తేన దుర్జనః.** 8

ఏనుగును అంకుశం చేత, గుఱ్ఱాన్ని చేతితో చరచటం చేత, కొమ్ములు గల జంతువును దుడ్డు కఱ్ఱ చేత, దుర్జనుణ్ణి కత్తి చేత వశపరచుకోవాలి.

**తుష్యంతి భోజనే విప్రా మయూరా ఘనగర్జితే**
**సాధవః పరసంపత్తౌ ఖలాః పరవిపత్తిషు.** 9

బ్రాహ్మణులు భోజనము చేసియు, నెమళ్ళు మేఘ గర్జన చేతను, సజ్జనులు ఇతరుల సంపదలను చూసియు, పాపాత్ములు ఇతరుల కష్టములను చూసియు సంతోషింతురు.

**అనులోమేన బలినం ప్రతిలోమేన దుర్జనం**
**ఆత్మతుల్యబలం శత్రుం వినయేన బలేన వా.** **10**

బలవంతుడైన శత్రువును - అతనికి అనుకూలముగా ప్రవర్తిస్తూ, దుష్టుణ్ణి - అతనికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ, తనతో సమానమైనవానిని వినయంతో గానీ, బలంతో గానీ వశపరచుకోవాలి.

**బాహువీర్యం బలం రాజ్ఞాం బ్రహ్మణో బ్రహ్మవిద్బలీ**
**రూపయౌవనమాధుర్యం స్త్రీణాం బలమనుత్తమమ్.** **11**

రాజులకు వారి బాహుబలమే బలం. బ్రహ్మ జ్ఞానము గల బ్రాహ్మణుడే బలవంతుడు. చక్కని రూపము, యౌవనం, మధుర భాషణం స్త్రీలకు బలం.

**నాత్యంతం సరలైర్భావ్యం గత్వా పశ్య వనస్థలీం**
**ఛిద్యంతే సరలాస్తత్ర కుబ్జాస్తిష్ఠంతి పాదపాః.** **12**

మిక్కిలి సరళ స్వభావము పనికిరాదు. అడవిలోనికి వెళ్ళి చూస్తే, అక్కడ నిటారుగా పెరిగిన చెట్లే కొట్టబడుతున్నాయి గానీ పొట్టిగా, వంకరగా ఉండే చెట్లు నరకబడటం లేదు.

**యత్రోదకం తత్ర వసంతి హంసా**
**స్తథైవ శుష్కం పరివర్జయంతి**
**న హంసతుల్యేన నరేణ భావ్యం**
**పునస్త్యజంతః పునరాశ్రయంతే.** **13**

ఎక్కడ నీరుంటుందో అక్కడ హంసలు నివసిస్తాయి. ఆ నీరు ఎండిపోతే ఆ ప్రదేశాన్ని వదలిపెట్టిపోతాయి. హంసల్లా ప్రవర్తించటం మానవులకు భావ్యం కాదు. అవసరార్థం రావటం, అవసరం తీరాక వెళ్ళిపోవటం అనే ధోరణి మంచిది కాదు.

**ఉపార్జితానాం విత్తానాం త్యాగ ఏవ హి రక్షణం**
**తడాగోదరసంస్థానాం పరీవాహ ఇవాంభసామ్.** **14**

సంపాదించిన ధనానికి త్యాగమే రక్షణ. చెరువులోని నీటిని ఏదో ఒక మార్గాన బయటికి పంపకపోతే ఆ నీటికి రక్షణ ఉండదు. నిలువ నీరు పాడైపోతుంది కదా !

**యస్యార్థాస్తస్య మిత్రాణి యస్యార్థాస్తస్య బాంధవాః**
**యస్యార్థాః స పుమాల్లోకే యస్యార్థాః స చ పండితః.** 15

ధనవంతునికే స్నేహితులు, బంధువులు ఉంటారు. లోకంలో ధనమున్నవాడే గొప్పవాడు, అతడే పండితుడు.

**స్వర్గస్థితానామిహ జీవలోకే**
**చత్వారి చిహ్నాని వసంతి దేహే**
**దానప్రసంగో మధురా చ వాణీ**
**దేవార్చనం బ్రాహ్మణతర్పణం చ.** 16

ఈ లోకములో దైవీయ భావనలు కలవారి దేహములలో దానము చేయుట, మధురముగా మాట్లాడుట, దైవ పూజ, బ్రహ్మనిష్ఠ కలవారిని సంతృప్తి పరచుట అనే నాలుగు లక్షణాలుంటాయి.

**అత్యంత కోపః కటుకా చ వాణీ**
**దరిద్రతా చ స్వజనేషు వైరం**
**నీచప్రసంగః కులహీనసేవా**
**చిహ్నాని దేహే నరకస్థితానామ్.** 17

మిక్కిలి కోపం, పరుషంగా మాట్లాడటం, దారిద్ర్యం, తన వారితో విరోధం, నీచులతో స్నేహం, కులహీనులను సేవించటం అనే లక్షణాలు నిత్య దుఃఖములో ఉండేవారి లక్షణాలు.

**గమ్యతే యది మృగేంద్రమందిరం**
**లభ్యతే కరికపాలమౌక్తికం**
**జంబుకాలయగతే చ ప్రాప్యతే**
**వత్సపుచ్ఛఖరచర్మఖండనమ్.** 18

సింహం వుండే గుహలోనికి ప్రవేశిస్తే ఏనుగు కుంభస్థలంలో ఉండే ముత్యాలు లభిస్తాయి. నక్కలుండే చోటుకు వెడితే ఆవు దూడ తోక, గాడిద చర్మపు ముక్క దొరుకుతాయి.

**శునః పుచ్ఛమివ వ్యర్థం జీవితం విద్యయా వినా**
**న గుహ్యగోపనే శక్తం న చ దంశనివారణే. 19**

విద్యలేని జీవితం కుక్క తోక వంటిది. అది దాని రహస్యాంగాన్ని దాచుకోవటానికీ పనికిరాదు. దోమలు మొదలైనవాటిని తోలుకోవటానికి పనికిరాదు.

**వాచాం శౌచం చ మనసః శౌచమింద్రియనిగ్రహః**
**సర్వభూతదయాశౌచమేతచ్ఛౌచం పరార్థినామ్. 20**

వాక్కు, మనస్సు శుచిగా ఉండుట, ఇంద్రియ నిగ్రహం - పరోపకారులై అన్ని జీవులయందు దయ కలిగి ఉండుట అనేవి పవిత్రతను కలుగజేస్తాయి.

**పుష్పే గంధం తిలే తైలం కాష్ఠేగ్నింపయసిఘృతం**
**ఇక్షౌ గుడం తథా దేహే పశ్యా త్మానం వివేకతః 21**

పుష్పములో సువాసన, నువ్వులలో నూనె, కట్టెలో అగ్ని, పాలలో నెయ్యి, చెరకులో బెల్లము ఉన్నట్టుగా దేహములో ఉన్న ఆత్మను వివేకంతో దర్శించాలి.

## ఎనిమిదవ అధ్యాయము

**అధమా ధనమిచ్ఛంతి ధనమానౌ చ మధ్యమాః**
**ఉత్తమా మానమిచ్ఛంతి మానో హి మహతాం ధనమ్. 1**

అధములు ధనమును మాత్రమే కోరుకుంటారు. మధ్యములు ధనమునూ, గౌరవాన్ని కోరుకుంటారు. ఉత్తములు అభిమానాన్ని కోరుకుంటారు. మహాత్ములకు అభిమానమే ధనము.

**ఇక్షురాపః పయో మూలం తాంబూలం ఫలమౌషధం**
**భక్షయిత్వాపి కర్తవ్యాః స్నానదానాదికాః క్రియాః 2**

చెరకు, నీరు, దుంపలు, తాంబూలం, పండు ఔషధం తిన్నప్పటికీ - స్నాన, దానాది సత్క్రియలు చేయదగినవే.

**దీపో భక్షయతే ధ్వాంతం కజ్జలం చ ప్రసూయతే**
**యదన్నం భక్షయతే నిత్యం జాయతే తాదృశీ ప్రజా. 3**

దీపం చీకటిని తిని కాటుకను కంటుంది. ఏలాంటి అన్నం తింటామో అలాంటి సంతానమే కలుగుతుంది.

**విత్తం దేహి గుణాన్వితేషు మతిమన్నాన్యత్ర దేహి క్వచిత్**
**ప్రాప్తం వారినిధేర్జలం ఘనముఖే మాధుర్యయుక్తం సదా**
**జీవాన్స్థావరజంగమాంశ్చ సకలాన్సంజీవ్య భూమండలం**
**భూయః పశ్య తదేవ కోటిగుణితం గచ్ఛంతమంభోనిధిమ్.** 4

ఓ బుద్ధిమంతుడా ! నీ ధనమును సజ్జనులకే ఇయ్యి. ఇతరులకు ఇవ్వవద్దు. సముద్రం లోని ఉప్పునీరు మేఘాన్ని చేరి తీయనిదౌతుంది. ఆ జలమే భూమండలంలోని సమస్త చరాచరా చరాలను, జీవులను బ్రతికిస్తుంది. మళ్ళీ ఆ నీరే కోటి రెట్లుగా సముద్రాన్ని చేరుతుండి.

**చాండాలానాం సహస్రైశ్చ సూరిభిస్తత్త్వదర్శిభిః**
**ఏకో హి యవనః ప్రోక్తో న నీచో యవనాత్పరః** 5

వేయిమంది చాండాలురకంటె ఒక యవనుడే నీచుడు. యవనుని మించిన అధముడు లేడని తత్త్వం తెలిసిన పండితులచే చెప్పబడింది.

**తైలాభ్యంగే చితాధూమే మైథునే క్షౌరకర్మణి !**
**తావద్భవతి చాండాలో యావత్స్నానం న చాచరేత్.** 6

నూనెతో తలంటుస్నానము చేసిన తరువాత, శవధూమం శరీరానికి తాకిన తరువాత, రతికార్యం జరిపిన తరువాత, క్షౌరం చేయించుకొన్న తరువాత స్నానం చేయకుండా ఎంతసేపు ఉంటే అంతవరకూ వాడు చాండాలుడే.

**అజీర్ణే భేషజం వారి జీర్ణే వారి బలప్రదం**
**భోజనే చామృతం వారి భోజనాంతే విషప్రదమ్.** 7

అజీర్ణానికి నీరే ఔషధం. ఆహారం జీర్ణమైనవానికి నీరు బలాన్నిస్తుంది. భోజనం చేస్తూ త్రాగే నీరు అమృతం వంటిది. భోజనం పూర్తి అయిన తరువాత త్రాగే నీరు విషంతో సమానం.

**హతం జ్ఞానం క్రియాహీనం హతశ్చాజ్ఞానతో నరః**
**హతం నిర్నాయకం సైన్యం స్త్రియో నష్టా హ్యభర్తృకాః.** 8

ఆచరణలేని జ్ఞానం వ్యర్థమౌతుంది. అజ్ఞానంతో మానవుడు నశిస్తాడు. నాయకుడు లేని సైన్యం నశిస్తుంది. భర్త లేని స్త్రీలు నష్టపోతారు.

**వృద్ధకాలే మృతా భార్యా బంధుహస్తగతం ధనం**
**భోజనం చ పరాధీనం తిస్రః పుంసాం విడంబనాః 9**

వార్ధక్యంలో భార్య మరణించటం, తన సొమ్ము బంధువుల చేతిలో ఉండటం, భోజనానికి ఇతరులపై ఆధారపడటం అనే మూడూ మానవులను వ్యధితులను చేస్తాయి.

**నాగ్నిహోత్రం వినా వేదా న చ దానం వినా క్రియా**
**న భావేన వినా సిద్ధిస్తస్మాద్భావో హి కారణమ్. 10**

అగ్నిహోత్రం లేకుండా వేదాలను అధ్యయనం చేయటం వ్యర్థం. దానంలేని యజ్ఞాదులు వ్యర్థం. మంచి భావనలేకుండా ఏ పనిచేసినా సిద్ధించదు. అందువల్ల ఏ పని సఫలం కావటానికైనా సద్భావమే కారణం.

**న దేవో విద్యతే కాష్ఠే న పాషాణే న మృణ్మయే**
**భావే హి విద్యతే దేవస్తస్మాద్భావో హి కారణమ్. 11**

దేవుడు కొయ్యలోనో, రాతిలోనో, మట్టిలోనో ఉండడు. మన భావమునందే ఉంటాడు. అందువల్ల దైవస్థితికి భావమే కారణం.

**కాష్ఠపాషాణధాతూనాం కృత్వా భావేన సేవనం**
**శ్రద్ధయా చ తథా సిద్ధిస్తస్య విష్ణుప్రసాదతః. 12**

ఎవడు కొయ్యయందు, రాతియందు, లోహాది ధాతువులయందు దైవభావనతో శ్రద్ధగా ఆరాధిస్తాడో, అతని భావం విష్ణువుయొక్క ప్రసన్నతతో సిద్ధిస్తుంది.

**గుణైః ఉత్తుంగతాం యాతి నోచ్చైః ఆసన సంస్థితైః**
**ప్రాసాద శిఖరస్థోపి కాకః కిం గరుడాయతే ? 13**

సద్గుణముల చేతనే ఔన్నత్యం వస్తుందిగానీ, ఎత్తైన ఆసనాలమీద కూర్చుంటే రాదు. ఒక ఎత్తైన భవన శిఖరం మీద కూర్చున్నంత మాత్రాన కాకి గరుత్మంతుడు కాదు కదా !

**శాంతితుల్యం తపో నాస్తి న సంతోషాత్పరం సుఖం**
**న తృష్ణాయాః పరో వ్యాధి ర్నచ ధర్మో దయాపరః.** 14

శాంతితో సమానమైన తపస్సు లేదు. సంతోషాన్ని మించిన సుఖం లేదు. ఆశను మించిన రోగం లేదు. దయను మించిన ధర్మం లేదు.

**గుణో భూషయతే రూపం శీలం భూషయతే కులం**
**సిద్ధిర్భూషయతే విద్యాం భోగో భూషయతే ధనమ్.** 15

రూపానికి గుణమే అందాన్నిస్తుంది. మంచి నడవడిక కులానికి అందాన్నిస్తుంది. సద్బుద్ధి సిద్ధించటమే విద్యకు అందాన్నిస్తుంది. భోగాలను అనుభవించటమే ధనానికి అలంకారమౌతుంది.

**నిర్గుణస్య హతం రూపం దుఃశీలస్య హతం కులం**
**అసిద్ధస్య హతా విద్యా హ్యభోగేన హతం ధనమ్.** 16

సద్గుణం లేనివాని రూపం నశిస్తుంది. చెడు నడవడిక గలవాని కులం నశిస్తుంది. సద్బుద్ధి సిద్ధించనివాని విద్య నశిస్తుంది. భోగం అనుభవించనివాని ధనం నశిస్తుంది.

**శుద్ధం భూమిగతం తోయం శుద్ధా నారీ పతివ్రతా**
**శుచిః క్షేమకరో రాజా సంతోషో బ్రాహ్మణః శుచిః.** 17

భూమిలో ఉన్న నీరు శుద్ధమైనది. పతివ్రతయైన స్త్రీ పవిత్రమైనది. ప్రజలకు క్షేమము కలిగించు రాజు పవిత్రుడు. సంతృప్తి చెందిన బ్రాహ్మణుడు పరిశుద్ధుడు.

**అసంతుష్టా ద్విజా నష్టాః సంతుష్టాశ్చ మహీభృతః**
**సలజ్జా గణికా నష్టా నిర్లజ్జాశ్చ కులాంగనా.** 18

సంతుష్టులు కాని బ్రాహ్మణులు నష్టపోతారు. సంతృప్తి చెందిన రాజు నష్టపోతాడు. సిగ్గుపడే వేశ్యలు, సిగ్గుపడని కులస్త్రీలు నష్టపోతారు.

**కిం కులేన విశాలేన విద్యాహీనేన దేహినాం**
**దుష్కులం చాఽపి విదుషో దేవైరపి స పూజ్యతే.** 19

విద్యలేని మానవుడు గొప్ప కులంలో జన్మిస్తే మాత్రం ఏం ప్రయోజనం. తక్కువ కులంలో పుట్టినవాడైనా, వాడు విద్వాంసుడైతే దేవతలచే కూడా పూజింపబడుతాడు.

**విద్వాన్ప్రశస్యతే లోకే విద్వాన్ గచ్ఛతి గౌరవం**
**విద్యయా లభతే సర్వం విద్వాన్ సర్వత్ర పూజ్యతే.** 20

లోకంలో విద్వాంసుడు ప్రశంసింపబడుతాడు. గౌరవింపబడుతాడు. విద్య వలన సమస్తమూ లభిస్తాయి. విద్వాంసుడు అన్నిచోట్ల పూజింపబడుతాడు.

**క్రోధో వైవస్వతో రాజా తృష్ణా వైతరణీనదీ**
**విద్యా కామదుఘా ధేనుః సంతోషో నందనం వనమ్.** 21

కోపం యముని వంటిది. ఆశ వైతరణీ నది. విద్య కోరికలను నెరవేర్చు కామధేనువు. సంతోషమే నందనవనం.

**మాంసభక్ష్యైః సురాపానైర్మూర్ఖైశ్చాక్షరవర్జితైః**
**పశుభిః పురుషాకారైర్భారాక్రాంతా హి మేదినీ** 22

మాంస భక్షణం చేసేవారితోను, సురాపానం చేసేవారితోను, మూర్ఖులతోను, నిరక్షరాస్యులతోను, మానవాకారంలో ఉన్న పశువులతోను ఈ భూమి భారాన్ని మోస్తోంది.

**అన్న హీనో దహేద్రాష్ట్రం మంత్రహీనశ్చ ఋత్విజః**
**యజమానం దానహీనో నాస్తి యజ్ఞసమో రిపుః** 23

అన్నంలేని యజ్ఞం రాష్ట్రాన్ని, మంత్ర హీనమైన యజ్ఞం ఋత్విక్కులను, దాన హీనమైన యజ్ఞం యజమానిని దహించును. యజ్ఞాన్ని మించిన శత్రువు లేదు. (ఏ లోపమూ లేకుండా యజ్ఞాన్ని ఆచరించాలని సూచన)

## తొమ్మిదవ అధ్యాయము

**ముక్తిమిచ్ఛసి చేత్తాత విషయాన్విషవత్త్యజ**
**క్షమార్జవదయాశౌచం సత్యం పీయూషవత్పిబ.** 1

నాయనా ! ముక్తిని కోరే వానివైతే, విషయాలను విషంగా భావించి వదిలిపెట్టు. సహనం, ఋజు ప్రవర్తన, దయ, శుచి, సత్యం అనే గుణాలను అమృతంగా భావించి స్వీకరించు.

**పరస్పరస్యమర్మాణి యే భాషంతే నరాధమాః**
**త ఏవ విలయం యాంతి వల్మీకోదరసర్పవత్** 2

నీచులైన మానవులు ఒకరి రహస్యాలను ఒకరు బయటపెట్టుకుంటూ పుట్టలోని పాములవలె నశించిపోతారు.

**గంధః సువర్ణే ఫలమిక్షుదండే**
**నా ఽకారి పుష్పం ఖలు చందనస్య**
**విద్వాంధనాఢ్యశ్చ నృపశ్చిరాయుః**
**ధాతుః పురా కో ఽపినబుద్ధిదో ఽభూత్** 3

బ్రహ్మదేవుడు బంగారానికి సువాసన, చెరకుకు ఫలాన్ని, మంచి గంధపు చెట్టునకు పువ్వును సృష్టించలేదు. అదేవిధంగా విద్వాంసుణ్ణి గొప్ప ధనవంతునిగాను, రాజును దీర్ఘాయువుగాను సృష్టించలేదు. ఇలాంటి పనులు చేసినందుకు బ్రహ్మకు బుద్ధిచెప్పిన వారెవ్వరు లేరు కదా !

**సర్వౌషధీనామమృతా ప్రధానా**
**సర్వేషు సౌఖ్యేష్వశనం ప్రధానం**
**సర్వేంద్రియాణాం నయనం ప్రధానం**
**సర్వేషు గాత్రేషు శిరః ప్రధానమ్.** 4

ఔషధాలన్నిటిలోను అమృతం (తిప్పతీగ) ప్రధానమైనది. సుఖాలన్నిటిలోను భోజనసుఖం ప్రధానం. అన్ని ఇంద్రియాలలోను కన్ను ప్రధానం. అన్ని అంగాల్లోనూ తల ప్రధానం.

**దూతో న సంచరతి ఖే న చలేచ్చ వార్తా**
**పూర్వం న జల్పితమిదం న చ సంగమో ఽస్తి**
**వ్యోమ్ని స్థితం రవిశాశిగ్రహణం ప్రశస్తం**
**జానాతి యో ద్విజవరః స కథం న విద్వాన్.** 5

ఆకాశంలో దూత సంచరింపలేదు. వార్త తెలిసే అవకాశమూ లేదు, గతంలో ఎవ్వరూ చెప్పనూ లేదు, ఎవరినీ కలిసినదీ లేదు, అయినా ఆకాశంలో ఉన్న సూర్య చంద్రుల గ్రహణాలను గురించి సద్బ్రాహ్మణుడు తెలుసుకుంటున్నాడు. అతడు ఎందువలన పండితుడు కాడు ?

**విద్యార్థీ సేవకః పాంథః క్షుధార్తో భయకాతరః**
**భాండారీ ప్రతిహారీ చ సప్త సుప్తాన్ప్రబోధయేత్** 6

విద్యార్థి, సేవకుడు, బాటసారి, ఆకలిగొన్నవాడు, భయంతో బాధపడేవాడు, ధనం కలవాడు, కావలివాడు అనే ఏడుగురిని నిద్రపోనీయకూడదు.

**అహిం నృపం చ శార్దూలం వృద్ధం చ బాలకం తథా**
**పరశ్వానం చ మూర్ఖం చ సప్త సుప్తాన్న బోధయేత్** 7

పామును, రాజును, పెద్దపులిని, వృద్ధుణ్ణి, పసిపిల్లవానిని, ఇతరుల ఇంటి కుక్కను, మూర్ఖుణ్ణి ఈ ఏడుగురిని నిద్రనుంచి మేల్కొలపకూడదు.

**అర్థా ఽధీతాశ్చయైర్వేదాస్తథాశూద్రాన్నభోజనాః**
**తే ద్విజాః కిం కరిష్యంతి నిర్విషా ఇవ పన్నగాః** 8

ఎవరు ధనం సంపాదించటానికి వేదాలను అభ్యసిస్తారో, ఎవరు అబ్రాహ్మణుని ఇంట భోజనం చేస్తారో, ఆ బ్రాహ్మణులు విషంలేని పాములవలె ఏమి చేయగలరు ?

**యస్మిన్రుష్టే భయం నాస్తి తుష్టే నైవ ధనాగమః**
**నిగ్రహోఽనుగ్రహోనాస్తిసరుష్టఃకింకరిష్యతి** 9

ఎవడు కోపించినా భయపడనక్కరలేదో, ఎవడు సంతోషపడినా డబ్బు ఇవ్వడో, ఎవడు ఆగ్రహానుగ్రహాలలో సమర్థుడు కాడో అలాంటివాడు కోపిస్తే మాత్రం ఏం చేయగలడు?

**నిర్విషేణాపి సర్పేణ కర్తవ్యా మహతీ ఫణా**
**విషమస్తు న చాప్యస్తు ఘటాటోపో భయంకరః** 10

విషం లేకపోయినా పాము తన పడగను విప్పాలి. విషం ఉన్నా, లేకపోయినా దాని పటాటోపం భయంకరంగా ఉంటుంది.

**ప్రాతర్ద్యూతప్రసంగేన మధ్యాహ్నే స్త్రీప్రసంగతః**
**రాత్రౌ చౌరప్రసంగేన కాలో గచ్ఛంతి ధీమతామ్.** 11

బుద్ధిమంతులు ఉదయం జూదంతోను, మధ్యాహ్నం స్త్రీ ప్రసంగంతోను, రాత్రి దొంగతనాన్ని గూర్చిన మాటలతోను కాలం గడుపుతారు.

(ఈ అర్థం విపరీతమనిపిస్తుంది. జూదం అంటే, భారతం. స్త్రీ ప్రసంగమంటే రామాయణం. చోరప్రసంగమంటే భాగవతం. అని అన్వయించుకోవాలి. ఈ శ్లోకంలో "గచ్ఛంత్యధీమతామ్" అనే పాఠం కూడా ఉంది. అప్పుడు అధీమతామ్ అంటే బుద్ధిహీనులకు, జూదం, స్త్రీ ప్రసంగం, చోర ప్రసంగం - సహజమే కదా !)

**స్వహస్తగ్రథితా మాలా స్వహస్తఘృష్టచందనం**
**స్వహస్తలిఖితం స్తోత్రం శక్రస్యాపి శ్రియం హరేత్.** 12

తన చేతితో కూర్చిన పూలదండ, తన చేతితో తీసిన గంధము, తాను వ్రాసిన స్తోత్రము ఇంద్రుని సంపదలనైనా హరిస్తాయి. (పూలదండను ధరించటం ఆనందకరమే అయినా, దానిని కూర్చటం కష్టం. అలాగే గంధాన్ని పూసికోవటం ఆనందమే ఐనా, దానిని అరగదీయటం కష్టం. స్తోత్రాన్ని పఠించటం కంటే దాన్ని రచించటం కష్టం)

**ఇక్షుదండాస్తిలాః క్షుద్రాః కాంతా హేమ చ మేదినీ**
**చందనం దధి తాంబూలం మర్దనం గుణవర్ధనమ్.** 13

చెరకు గడలు, నువ్వులు, బుద్ధిహీనులు, స్త్రీలు, బంగారము, భూమి, గంధము, పెరుగు, తాంబూలము - ఇవి చక్కగా మర్దింపబడితేనే వాటి గుణాలు మరింత వృద్ధి చెందుతాయి.

**దరిద్రతా ధీరతయా విరాజతే**
**కువస్త్రతా శుభ్రతయా విరాజతే**
**కదన్నతా చోష్ణతయా విరాజతే**
**కురూపతా శీలతయా విరాజతే** 14

దారిద్ర్యం ధీరతతో రాణిస్తుంది. చిరిగిన బట్ట పరిశుభ్రతతో రాణిస్తుంది రూపహీనత శీలంతో, సద్గుణంతో రాణిస్తుంది. చల్లారిన భోజనం వేడిగా ఉండటంతో రాణిస్తుంది. చిరిగిన బట్ట పరిశుభ్రతతో రాణిస్తుంది.

## పదవ అధ్యాయము

**ధనహీనో న హీనశ్చ ధనికః స సునిశ్చయః**
**విద్యారత్నేన హీనో యః స హీనః సర్వవస్తుషు.** 1

ధనం లేనివాడు హీనుడు కాడు. అతడు నిశ్చయంగా ధనవంతుడే. ఎవడు విద్య అనే రత్నం లేనివాడో వాడు, ఎన్ని వస్తువులున్నా హీనుడే.

**దృష్టిపూతం న్యసేత్పాదం వస్త్రపూతం పిబేజ్జలం**
**శాస్త్రపూతం వదేద్వాక్యః మనఃపూతం సమాచరేత్.** 2

చక్కగా చూచి మరీ అడుగువేయాలి, బట్టతో వడగట్టిన నీటినే త్రాగాలి, శాస్త్రవిధేయంగా మాట్లాడాలి, ఏ పనినైనా మనఃపూర్వకంగా చేయాలి.

**సుఖార్థీ చేత్త్యజేద్విద్యాం విద్యార్థీ చేత్త్యజేత్సుఖం**
**సుఖార్థినః కుతో విద్యా సుఖం విద్యార్థినః కుతః ?** 3

సుఖం కోరుకుంటే విద్యను వదలాలి. విద్యను కోరుకుంటే సుఖాన్ని వదలుకోవాలి. సుఖాన్ని కాంక్షించేవారికి చదువెక్కడ ? విద్య కావాలనుకొనేవారికి సుఖమెక్కడ ?

**కవయః కిం న పశ్యంతి కిం న భక్షంతి వాయసాః**
**మద్యపాః కిం న జల్పంతి కిం న కుర్వంతి యోషితః** 4

కవులు చూడలేనివేమున్నాయి ? కాకులు తిననివి ఏమున్నాయి ? త్రాగుబోతు చేయని ప్రేలాపన ఏముంటుంది ? స్త్రీలు చేయలేని పనులేముంటాయి ?

**రంకం కరోతి రాజానం రాజానం రంకమేవ చ**
**ధనినం నిర్ధనం చైవ నిర్ధనం ధనినం విధిః.** 5

విధి – రాజును దరిద్రుణ్ణి చేస్తుంది, దరిద్రుణ్ణి రాజును చేస్తుంది. ధనవంతుణ్ణి ధనహీనునిగా చేస్తుంది, ధనంలేని వాణ్ణి ధనవంతునిగా చేస్తుంది.

**లుబ్ధానాం యాచకః శత్రుర్మూర్ఖానాం బోధకో రిపుః**
**జారస్త్రీణాం పతిః శత్రుశ్చోరాణాం చంద్రమా రిపుః** 6

లోభులకు యాచకుడు శత్రువు. మూర్ఖులకు మంచిని బోధించేవా శత్రువు. వ్యభిచారిణులైన స్త్రీలకు భర్తయే శత్రువు. దొంగలకు చంద్రుడు శత్రువు.

**యేషాం న విద్యా న తపో న దానం**
**జ్ఞానం న శీలాం న గుణో న ధర్మః**
**తే మర్త్యలోకే భువి భారభూతా**
**మనుష్యరూపేణ మృగాశ్చరంతి.** 7

ఎవరికి విద్యగాని, తపస్సు గానీ, దానగుణంగానీ, జ్ఞానంగానీ, శీలంగానీ, సద్గుణాలుగానీ, ధర్మవర్తనం గానీ లేవో, వారు భూమికి భారమౌతారు. వారు మనుష్యరూపంలో తిరుగుతున్న మృగాలే.

**అంతఃసారవిహీనానాముపదేశో న జాయతే**
**మలయాచలసంసర్గాన్న వేణుశ్చందనాయతే.** 8

బుద్ధి సామర్థ్యం లేని హీనులకు మంచి ఉపదేశం చేసినా అది ఫలించదు. మలయపర్వతం మీద ఉన్నంత మాత్రాన వెదురుకు సువాసన అబ్బదు కదా !

**యస్య నాస్తి స్వయం ప్రజ్ఞా శాస్త్రం తస్య కరోతి కిం ?**
**లోచనాభ్యాం విహీనస్య దర్పణః కిం కరిష్యతి ?** 9

ఎవనికి స్వీయమైన ప్రజ్ఞ లేదో, వానికి శాస్త్రాల వల్ల ఏం ప్రయోజనం ? కన్నులు లేని వానికి అద్దంతో పనేమిటి ?

**దుర్జనం సజ్జనం కర్తుముపాయో నహి భూతలే**
**అపానం శతధా ధౌతం న శ్రేష్ఠమింద్రియా భవేత్.** 10

భూలోకంలో చెడ్డవాడిని మంచివానిగా చేయటానికి ఉపాయం లేనే లేదు. మలద్వారాన్ని వందసార్లు కడిగినా అది శ్రేష్ఠమైన ఇంద్రియం కాదుకదా.

**ఆప్తద్వేషాద్భవేన్మృత్యుః పరద్వేషాద్ధనక్షయః**
**రాజద్వేషాద్భవేన్నాశో బ్రహ్మద్వేషాత్కులక్షయః.** 11

ఆప్తులను ద్వేషించటం వలన మృత్యువు సంభవిస్తుంది. ఇతరులను ద్వేషించటం వలన ధనం నశిస్తుంది. రాజును ద్వేషించటం వలన నాశనం జరుగుతుంది. బ్రహ్మజ్ఞానం కలవానిని ద్వేషించటం వలన కులం నశిస్తుంది.

**వరం వనం వ్యాఘ్రగజేంద్రసేవితం**
**ద్రుమాలయం పత్రఫలాంబుసేవనం**
**తృణేషు శయ్యా శతజీర్ణవల్కలం**
**న బంధుమధ్యే ధనహీనజీవనమ్** 12

బంధువుల మధ్య ధనహీనునిగా బ్రతకటం కంటే - పులులు, ఏనుగులు ఉండే అడవిలో ఉండటం, చెట్లే నివాసంగా, ఆకులు, పండ్లూ తింటూ, నీటిని త్రాగుతూ, గడ్డిపై పడుకుంటూ, చినిగిన బట్టలు కట్టుకుంటూ బ్రతకటం మేలు.

**విప్రో వృక్షస్తస్య మూలం చ సంధ్యా**
**వేదః శాఖా ధర్మకర్మాణి పత్రం**
**తస్మాన్మూలం యత్నతో రక్షణీయం**
**ఛిన్నే మూలే నైవ శాఖా న పత్రమ్.** **13**

బ్రాహ్మణుడు చెట్టైతే, దానికి మూలం సంధ్యోపాసన. (సంధ్యావార్చటం) వేదాలే కొమ్మలు. ధర్మకార్యాలే ఆకులు. అందువల్ల ఆ చెట్టుయొక్క మూలాన్ని రక్షించాలి. మూలాన్నే ఛేదిస్తే కొమ్మలూ, ఆకులూ ఉండవు.

**మాతా చ కమలా దేవీ పీతా దేవో జనార్దనః**
**బాంధవా విష్ణుభక్తాశ్చ స్వదేశో భువనత్రయమ్.** **14**

లక్ష్మీదేవిని తల్లిగా, విష్ణువును తండ్రిగా, విష్ణు భక్తులను బంధువులుగా భావించువారికి ముల్లోకములు స్వదేశము వంటివే అవుతాయి.

**ఏకవృక్షసమారూఢా నానావర్ణా విహంగమాః**
**ప్రభాతే దిక్షు దశసు యాంతి కా తత్ర వేదనా ?** **15**

రాత్రివేళ ఒకే చెట్టుపై ఉన్న అనేక జాతుల పక్షులు, తెల్లవారగానే తలొక దిక్కునకు ఎగిరిపోతాయి. ఇందులో విచారపడవలసిందేముంది ?

**బుద్ధిర్యస్య బలం తస్య నిర్బుద్ధేశ్చ కుతో బలం**
**వనే సింహో యదోన్మత్తః మశకేన నిపాతితః.** **16**

ఎవనికి బుద్ధిబలం ఉంటుందో వానికి బలం ఉంటుంది. బుద్ధిలేనివానికి బలమెక్కడిది. అడవిలో గర్వంతో మదించిన సింహం కుందేలుచే నేలకూలింది కదా !

**కా చింతా మమ జీవనే యది హరిర్విశ్వంభరో గీయతే**
**నో చేదర్భకజీవనాయ జననీస్తన్యం కథం నిర్మమే**
**ఇత్యాలోచ్య ముహుర్ముహుర్యదుపతే లక్ష్మీపతే కేవలం**
**త్వత్పాదాంబుజసేవనేన సతతం కాలో మయా నీయతే.** **17**

ఈ సమస్త విశ్వమును పోషించే శ్రీహరి ఉండగా, నాకు విచారమెందుకు ? అతడే లేకపోతే, పసికందుకు జీవనాధారమైన తల్లిపాలు ఎలా సృష్టింపబడ్డాయి ? ఓ లక్ష్మీనాథా ! ఈ ఆలోచననే నిరంతరం కొనసాగిస్తూ, నీ పాద సేవలో ఎల్లప్పుడూ కాలం గడుపుతాను.

**గీర్వాణవాణీషు విశిష్టబుద్ధి**
**స్తథాపి భాషాంతరలోలుపోహం**
**యథా సుధాయామరేషు సత్యాం**
**స్వర్గాంగనానామధరాసవే రుచిః** 18

నేను (చాణక్యుడు) దేవభాషయైన సంస్కృతభాషయందు విశేషమైన బుద్ధి కలవాడనైనా, ఇతర భాషలయందు కూడా ఆసక్తితో ఉన్నాను. దేవతలకు అమృతం ఉన్నా, అప్సరాంగనల అధరామృతాన్ని కూడా ఆశిస్తారు కదా !

**అన్నాద్దశగుణం పిష్టం పిష్టాద్దశగుణం పయః**
**పయసోఽష్టగుణంమాంసాం మాంసాద్దశగుణం ఘృతమ్.** 19

అన్నం కంటే పిండిలో పదిరెట్ల గుణాలు, పిండిలో కంటే పాలలో పదిరెట్ల గుణాల, పాలలో కంటే మాంసంలో ఎనిమిదిరెట్ల గుణాలు, మాంసంలో కంటే నెయ్యిలో పదిరెట్ల గుణాలు అధికంగా ఉంటాయి.

## పదకొండవ అధ్యాయము

**దాతృత్వం ప్రియవక్తృత్వం ధీరత్వముచితజ్ఞతా**
**అభ్యాసేన న లభ్యంతే చత్వారః సహజా గుణాః** 1

దాన గుణం, ప్రియంగా మాట్లాడటం, ధైర్యం, ఉచితానుచితాలు గ్రహించటం అనే నాలుగు గుణాలూ సహజంగానే వస్తాయిగానీ, అభ్యాసం వల్ల వచ్చేవి కావు.

**ఆత్మవర్గం పరిత్యజ్య పరవర్గం సమాశ్రయేత్**
**స్వయమేవ లయం యాతి యథా రాజాన్యధర్మతః.** 2

ఒక రాజు అన్య ధర్మాన్ని అవలంబించి నశించినట్టుగా, స్వపక్షాన్ని వదలి ఎవడు ఇతర పక్షాలను ఆశ్రయిస్తాడో అతడు – తనంతట తానే నశించిపోతాడు.

**హస్తీ స్థూలతనుః స చాంకుశ వశః కిం హస్తిమాత్రాఙ్కుశో**
**దీపే ప్రజ్వలితే ప్రణశ్యతి తమః కిం దీపమాత్రం తమః**
**వజ్రేణాపి హతాః పతంతి గిరయః కిం వజ్రమాత్రం నగా -**
**స్తేజో యస్య విరాజతే స బలవాన్స్థూలేషు కః ప్రత్యయః** 3

బలిష్ఠమైన ఏనుగు ఒక అంకుశానికి లొంగుతుంది ! ఏనుగు పరిమాణమెంత ? అంకుశమెంత ? దీపం వెలిగిస్తే చీకటి నశిస్తుంది ! చీకటి ఎంతటిది ? ఒక చిన్న దీపం ఎంతటిది ? వజ్రాయుధంతో పర్వతాలు కొట్టబడి పడిపోతున్నాయి ! పర్వతం ఎంతటిది ? వజ్రాయుధం ఏపాటిది ? ఎవరియందైనా పరాక్రమమే రాణిస్తుందిగానీ, దేహదార్ఢ్యంపై నమ్మకం దేనికి ?

**కలౌ దశసహస్రాణి హరిస్త్యజతి మేదినీం**
**తదర్ధం జాహ్నవీతోయం తదర్ధం గ్రామదేవతాః** 4

కలికాలంలో పదివేల సంవత్సరాల తరువాత శ్రీహరి ఈ భూమిని వదలి వెళ్ళిపోతాడు ఐదువేల సంవత్సరాల తరువాత గంగానది, రెండువేల అయిదు వందల సంవత్సరాల పిదప గ్రామదేవత వదలిపోవుదురు.

**గృహే ఽఽసక్తస్య నో విద్యా నో దయా మాంసభోజినః**
**ద్రవ్యలుబ్ధస్య నో సత్యం స్త్రైణస్య న పవిత్రతా.** 5

గృహవిషయాసక్తుడైనవానికి చదువు అబ్బదు. మాంసం తినేవానికి దయ ఉండదు. డబ్బు విషయంలో లోభికి సత్యం ఉండదు. వ్యభిచారికి పవిత్రత ఉండదు.

**న దుర్జనః సాధుదశాముపైతి**
**బహుప్రకారైరపి శిక్ష్యమాణః**
**ఆమూలసిక్తః పయసా ఘృతేన**
**న నింబవృక్షో మధురత్వమేతి.** 6

అనేకవిధాలుగా శిక్షణ పొందినవాడైనా దుర్జనుడు సాధుత్వాన్ని పొందజాలడు. వేపచెట్టు మొదలును పాలతోను, నెయ్యితోనూ తడిపినా అది తీయదనాన్ని పొందదు.

**అంతర్గతమలో దుష్టస్తీర్థస్నానశతైరపి**
**న శుధ్యతి యథా భాండం సురాయా దాహితం చ సత్.** 7

కల్లు కుండను కాల్చినా శుద్ధి కాని విధంగా, అంతఃకరణంలో దుష్టభావాలు కలవాడు అనేక తీర్థాల్లో వందల స్నానాలు చేసినా శుద్ధుడు కాదు.

**న వేత్తి యో యస్య గుణప్రకర్షం**
**స తం సదా నిందతి నాత్ర చిత్రం**
**యథా కిరాతీ కరికుంభలబ్ధాం**
**ముక్తాం పరిత్యజ్య బిభర్తి గుంజామ్.** 8

బోయ స్త్రీ ఏనుగు కుంభస్థలంలో దొరికే ముత్యాలను వదిలిపెట్టి గురువింద గింజలనే ధరించినట్టుగా, ఒకని సద్గుణాలను గ్రహించక, ఒకడు అతనిని ఎల్లప్పుడు నిందించటం విచిత్రం కాదు.

**యే తు సంవత్సరం పూర్ణం నిత్యం మౌనేన భుంజతే**
**యుగకోటిసహస్రం తైః స్వర్గలోకే మహీయతే.** 9

ఎవరైతే ఒక సంవత్సరంపాటు ప్రతిరోజు మౌనంగా భోజనం చేస్తారో, వారు కొన్ని కోట్ల యుగాలు స్వర్గంలో ఉంటారు. (భోజనసమయంలో భాషణం కూడదని నొక్కి చెప్పటం)

**కామక్రోధౌ తథా లోభం స్వాదుశృంగారకౌతుకే**
**అతినిద్రాతిసేవే చ విద్యార్థీ హ్యష్ట వర్జయేత్.** 10

కామం, క్రోధం, లోభం, రుచులకోసం వెంపరలాడటం, అలంకరణాసక్తి, మనస్సును అలరించే విషయాలపై కుతూహలం, మితిమీరిన నిద్ర, ఒకరిని అతిగా స్తుతించటం అనే ఎనిమిదింటిని విద్యార్థి వదలాలి.

**అకృష్టఫలమూలాని వనవాసరతః సదా**
**కురుతే ऽహరహః శ్రాద్ధమృషిర్విప్రః స ఉచ్యతే.** 11

తాను కృషిచేసి పండించకుండా లభించే పండ్లను, దుంపలనూ తినేవాడు, ఎల్లప్పుడు అడవులలోనే నివసించటానికి ఇష్టపడేవాడు, ప్రతిదినం శ్రద్ధతో కార్యాలు చేసేవాడు అయిన బ్రాహ్మణుడు ఋషి అని చెప్పబడుతున్నాడు.

**ఏకాహారేణ సంతుష్టః షట్కర్మనిరతః సదా**
**ఋతుకాలాభిగామీ చ స విప్రో ద్విజ ఉచ్యతే.** 12

ఒకపూట భోజనంతో సంతృప్తి చెందేవాడు, షట్కర్మలను ఆచరించేవాడు, ఋతుకాలంలో సంగమించేవాడు బ్రాహ్మణుడని చెప్పబడుతాడు. (షట్కర్మలు అంటే, "యజనం యాజనం, దానం బ్రాహ్మణస్యప్రతిగ్రహః, అధ్యాపనం చాధ్యయనం షట్కర్మాణి ద్విజోత్తమా" అని కూర్మపురాణం చెప్పింది. యజ్ఞం చేయటం, చేయించటం, దానమివ్వటం, దానాన్ని స్వీకరించటం, వేదం చెప్పటం, వేదం చదవటం షట్కర్మలు)

**లౌకికే కర్మణి రతః పశూనాం పరిపాలకః**
**వాణిజ్యకృషికర్మా యః స విప్రో వైశ్య ఉచ్యతే.** 13

లౌకిక విషయాసక్తి కలిగి, పశుపోషణం, వ్యాపారం, వ్యవసాయం చేసే బ్రాహ్మణుడు వైశ్యుడని చెప్పబడుతున్నాడు.

**లాక్షాదితైలనీలీనాం కౌసుంభమధుసర్పిషాం**
**విక్రేతా మద్యమాంసానాం స విప్రః శూద్ర ఉచ్యతే.** 14

లక్క, నూనె, నల్లరంగు వస్తువులను, ఎఱ్ఱని వస్తువులను, తేనెను, నేతిని, మద్య మాంసాలను అమ్మే బ్రాహ్మణుడు శూద్రుడని చెప్పబడుతున్నాడు.

**పరకార్యవిహంతా చ దాంభికః స్వార్థసాధకః**
**ఛలీ ద్వేషీ మృదుః క్రూరో విప్రో మార్జార ఉచ్యతే.** 15

ఇతరుల పనులను చెడగొట్టేవాడు, డాంబికుడు, స్వార్థమునే చూసుకొనేవాడు, మోసం చేసేవాడు. ద్వేషగుణం కలవాడు, మెత్తని వానిలా కనిపించే క్రూరుడు అయిన బ్రాహ్మణుడు పిల్లి అని చెప్పబడుతాడు.

**వాపీకూపతడాగానామారామసురవేశ్మనాం**
**ఉచ్ఛేదనే నిరాశంకః స విప్రో మ్లేచ్ఛ ఉచ్యతే.** 16

దిగుడు బావులను, నూతులను, ఉద్యానవనాలను, దేవాలయాలను నిశ్శంకగా పాడుచేసే బ్రాహ్మణుడు మ్లేచ్ఛుడని చెప్పబడుతాడు.

**దేవద్రవ్యం గురుద్రవ్యం పరదారాభిమర్శనం**
**నిర్వాహః సర్వభూతేషు విప్రశ్చాండాల ఉచ్యతే.** 17

దేవుని ధనాన్ని, గురు ధనాన్ని దొంగిలించేవాడు, పరుని భార్యను కూడేవాడు, ప్రాణులన్నింటిని తన జీవనాధారంగా వినియోగించుకొనేవాడు అయిన బ్రాహ్మణుడు చండాలుడని చెప్పబడుతాడు.

**దేయం భోజ్యధనం సదా సుకృతిభిర్నో సంచయస్తస్య వై**
**శ్రీకర్ణస్య బలేశ్చ విక్రమపతేరద్యాపి కీర్తిః స్థితా**
**అస్మాకం మధుదానభోగరహితం నష్టం చిరాత్సంచితం**
**నిర్వాణాదితి నైజపాదయుగలం ధర్షంత్యహో మక్షికాః.** 18

ధనాన్ని సజ్జనులకు దానం చెయ్యటానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంచాలి గానీ, కూడబెట్టకూడదు. కర్ణుడు, బలిచక్రవర్తి, విక్రమాదిత్యుల కీర్తి వారి దాన గుణం వల్లనే నేటికీ స్థిరంగా ఉంది. "మనం ఎంతోకాలంగా కూడబెట్టిన తేనెను ఎవరికీ దానం చేయకుండా, మనం అనుభవించకుండా ఉంచటం వల్ల అది నాశనమైపోయిందే !" అని తేనెటీగలు తమ కాళ్ళూ చేతులూ కొట్టుకుంటున్నాయి ఇది ఎంత ఆశ్చర్యం !

## పన్నెండవ అధ్యాయం

**సానందం సదనం సుతాస్తు సుధియః కాంతా ప్రియాలాపినీ**
**ఇచ్ఛాపూర్తిధనం స్వయోషితి రతిః స్వాజ్ఞాపరాః సేవకాః**
**ఆతిథ్యం శివపూజనం ప్రతిదినం మిష్టాన్నపానం గృహే**
**సాధోః సంగముపాసతే చ సతతం ధన్యో గృహస్థాశ్రమః** 1

ఇల్లు ఆనంద నిలయం, పిల్లలు బుద్ధిమంతులు, భార్య ప్రియభాషిణి, కోరినంత ధనం, స్వభార్యయందే అనురాగం, తన ఆజ్ఞను శిరసావహించే సేవకులు, అనుదినమూ ఇంటిలో అతిథిపూజ, శివార్చన, ఇష్టమైన అన్నపానాలు, సజ్జన సాంగత్యం - ఇవన్నీ అమరిన గృహస్థాశ్రమం ఎంతో ధన్యమైనది కదా :

**ఆర్తేషు విప్రేషు దయాన్వితశ్చ**
**యచ్ఛ్రద్ధయా స్వల్పముపైతి దానం**
**అనంతపారముపైతి రాజన్**
**యద్దీయతే తన్న లభేద్ద్విజేభ్యః.** 2

రాజా బాధలలో ఉన్న బ్రాహ్మణునికి దయగలవాడు శ్రద్ధతో ఏ కొద్దిపాటి దానం చేసినా, దానికి మించిన అపారమైన సంపద ఆ దాతకు లభిస్తుంది.

**దాక్షిణ్యం స్వజనే దయా పరజనే శాఠ్యం సదా దుర్జనే**
**ప్రీతిః సాధుజనే స్మయః ఖలజనే విద్వజ్జనే చార్జవం.**
**శౌర్యం శత్రుజనే క్షమా గురుజనే నారీజనే ధృష్టతా**
**ఇత్థం యే పురుషా కలాసు కుశలాస్తేష్వేవ లోకస్థితిః** 3

తనవారియందు, పరులయందు దయ కలిగి ఉండటం, చెడ్డవారియందు కాపట్యం, సజ్జనులయందు ప్రీతి, దుష్టులయందు ఆధిపత్యం, పండితులయందు ఋజు ప్రవర్తన, శత్రువులయందు పరాక్రమం, పెద్దలయందు ఓర్పు, స్త్రీలయందు దిట్టతనం అనే లక్షణాలున్న వారు నిపుణులు. ఇట్టివారి పైననే లోకస్థితి ఆధారపడి ఉంటుంది.

**హస్తౌ దానవివర్జితౌ శ్రుతిపుటౌ సారస్వతద్రోహిణౌ**
**నేత్రే సాధువిలోకనేన రహితే పాదౌ న తీర్థం గతౌ**
**అన్యాయతార్జితవిత్తపూర్ణముదరం గర్వేణ తుంగం శిరో**
**రే రే జంబుక ముంచ ముంచ సహసా నీచం సునింద్యం వపుః.** 4

చేతులా, ఏనాడునూ దానము చేసి ఎరుగవు ! చెవులా, వేదశాస్త్ర పురాణాదులను వినక ద్రోహము చేసినవి ! నేత్రములా, సజ్జన దర్శనము ఎరుగనివి ! పాదములా, తీర్థ క్షేత్రములలో సంచరించినవి కావు ! పొట్టయా, అన్యాయార్జిత ధనంతో నింపబడినది ! శిరస్సా, గర్వముతో మిడిసి పడుతున్నది ! ఓ దుష్ట జంబుకమా ! ఈ నీచ శరీరాన్ని విడిచిపెట్టు. (ఒక నక్క, ఒక మనిషి శవం యొక్క శరీరాంగాలను తినబోతూ ఉంటే, "అది నీచుని శవం, ఆ శరీరాంగాలేవీ పవిత్రమైనవి కాదు, తినకు, వదిలెయ్యి" అని ఎవరో దానికి చెబుతున్నట్టుగా కూడా ఈ శ్లోకానికి కొన్ని వ్యాఖ్యలున్నాయి. ఇలాంటి దుర్జనుని శవాన్ని నక్కలు కూడా ముట్టుకోవని గ్రహించాలి)

**యేషాం శ్రీమద్యశోదాసుతపదకమలే నాస్తి భక్తిర్నరాణాం**
**యేషామాభీరకన్యాప్రియగుణకథనే నానురక్తా రసజ్ఞా**
**యేషాం శ్రీకృష్ణలీలాలలితరసకథాసాదరౌ నైవ కర్ణౌ**
**ధిక్ తాన్ ధిక్ తాన్ ధిగేతాన్ కథయతి సతతం కీర్తనస్థో మృదంగః** 5

ఏ మానవులకు యశోదా తనయుడైన శ్రీకృష్ణుని పాదపద్మాలయందు భక్తి లేదో, ఎవరికి గోపకన్యాప్రియుని కథల యందు ఆసక్తి లేదో, ఎవరు రసాత్మకాలైన శ్రీకృష్ణుని లీలాకథలను సాదరంగా చెవులతో వినలేదో వారిని ఛీ ఛీ అంటూ తిరస్కరించాలని మృదంగనాదం తెలియజేస్తోంది.

**పత్రం నైవ యదా కరీలవిటపే దోషో వసంతస్య కిం**
**నోలూకో౽ప్యవలోకతేయదిదివాసూర్యస్యకిందూషణం**
**వర్షా నైవ పతంతి చాతకముఖే మేఘస్య కిం దూషణం**
**యత్పూర్వం విధినా లలాటలిఖితం తన్మార్జితుం కః క్షమః** 6

ఇసుక ప్రాంతపు అడవుల్లోని చెట్టుకు ఒక్క ఆకైనా లేకపోతే అది వసంతకాల దోషమా, పగటివేళ గుడ్లగూబ చూడలేకపోతే, సూర్యుణ్ణి నిందించటం ఎందుకు. చాతక పక్షి నోటిలో వాన నీటి చుక్క పడకపోతే మేఘాన్ని తిట్టటం దేనికి. ఏది విధిచేత నుదుట వ్రాయబడిందో దానిని తుడిచివేయటం ఎవని తరం.

**సత్సంగాద్భవతి హి సాధునా ఖలానాం**
**సాధూనాం న హి ఖలసంగతః ఖలత్వం**
**ఆమోదం కుసుమభవం మృదేవ ధత్తే**
**మృద్గంధం నహి కుసుమాని ధారయంతి.** 7

దుష్టునికి సజ్జన సాంగత్యం వల్ల సుజనత్వం వస్తుంది. సజ్జనునికి దుష్ట సాంగత్యం వల్ల దుష్టత్వం వస్తుంది. పూల సువాసన మట్టికి అంటుతుంది. మట్టి వాసన పూలకు రాదు కదా.

**సాధూనాం దర్శనం పుణ్యం తీర్థభూతా హి సాధవః**
**కాలేన ఫలతే తీర్థం సద్యః సాధుసమాగమః.** 8

సాధుజనుల్ని దర్శించటం పుణ్యప్రదం. సాధువులు పవిత్ర తీర్థాలవంటివారు. కాలం అనుకూలిస్తేనే, తీర్థం ఫలాన్ని అందజేస్తుంది. సజ్జన సాంగత్యం మాత్రం తక్షణ ఫలాన్నిస్తుంది.

**విప్రాస్మిన్నగరే మహాన్కథయ కస్తాలద్రుమాణాం గణః**
**కో దాతా రజకో దదాతి వసనం ప్రాతర్గృహీత్వా నిశి**

**కో దక్షః పరవిత్తదారహరణే సర్వోపిదక్షోజనః**
**కస్మాజ్జీవసి హే సఖే విషకృమిన్యాయేన జీవామ్యహమ్.** **9**

ఒక బాటసారి ఒక నగరానికి వెళ్ళి అక్కడ కనిపించిన ఒక బ్రాహ్మణుణ్ణి అడిగిన ప్రశ్నలు, దానికి అతడిచ్చిన సమాధానాలు ఈ శ్లోకంలో ఉన్నాయి –

**బాటసారి :** మీ నగరంలో ఉన్నతులు ఎవరు ?

**బ్రాహ్మణుడు :** తాడిచెట్ల సమూహమే !

**బాటసారి :** మరి గొప్ప దాత ఎవరు ?

**బ్రాహ్మణుడు :** ప్రతిరోజూ ఉదయమే బట్టలు తీసికొని వెళ్ళి, సాయంత్రం ఇచ్చే చాకలియే !

**బాటసారి :** ఇతరుల ధనాన్ని, భార్యలను దొంగిలించటంలో సమర్థులెవరు ?

**బ్రాహ్మణుడు :** నగరంలో ఉన్నవారందరూ సమర్థులే.

**బాటసారి :** మరి ఇలాంటి నగరంలో నువ్వెలా జీవించగలుగుతున్నావు మిత్రమా?

**బ్రాహ్మణుడు :** విషంలోనే పుట్టి విషంలోనే బ్రతికి, చనిపోయే క్రిమిలా బ్రతుకుతున్నాను !

**న విప్రపాదోదకకర్దమాణి**
**న వేదశాస్త్రధ్వనిగర్జితాని**
**స్వాహాస్వధాకారవివర్జితాని**
**శ్మశానతుల్యాని గృహాణి తాని.** **10**

బ్రాహ్మణుల పాదాలను కడగటం వల్ల తడవనివి, వేద, శాస్త్ర ధ్వనులతో మారుమ్రోగనివి, దైవ, పితృ యజ్ఞాలతో "స్వాహా", "స్వధా" అనే మంత్రాలు లేనివి అయిన ఇళ్ళు శ్మశానాలతో సమానమైనవి.

**సత్యం మాతా పితా జ్ఞానం ధర్మో భ్రాతా దయా సఖా**
**శాంతిః పత్నీ క్షమా పుత్రః షడేతే మమ బాంధవాః.** **11**

నా తల్లి సత్యం, తండ్రి – జ్ఞానం, సోదరుడు – ధర్మం, దయ – స్నేహితుడు, శాంతి – భార్య, ఓర్పు – కుమారుడు. ఈ ఆరు గుణాలూ నా బంధువులు.

**అనిత్యాని శరీరాణి విభవో నైవ శాశ్వతః**
**నిత్యం సంనిహితో మృత్యుః కర్తవ్యో ధర్మసంగ్రహః.** 12

శరీరాలు శాశ్వతాలు కావు. సంపదలూ శాశ్వతాలు కావు. నిరంతరం మృత్యువు సమీపిస్తోంది. అందువల్ల ధర్మకార్యాలు చెయ్యాలి.

**అ మంత్రణోత్సవా విప్రా గావో నవతృణోత్సవాః**
**పత్యుత్సాహయుతా భార్యా అహం కృష్ణచరణోత్సవః.** 13

బ్రాహ్మణులు భోజనాహ్వానాలకోసం ఎదురుచూస్తూ ఉంటారు. ఆవులు లేత పచ్చికకోసం ఎదురుచూస్తాయి. భార్యలు భర్తల ఉత్సాహంతో, తామూ ఉత్సాహంగా ఉండాలని ఎదురుచూస్తారు. భక్తుడనైన నేను కృష్ణ పాదాలకోసం ఎదురుచూస్తూ ఉంటాను.

**మాతృవత్సరదారేషు పరద్రవ్యేషు లోష్టవత్**
**ఆత్మవత్సర్వభూతేషు యః పశ్యతి స పండితః** 14

పర స్త్రీలను తల్లులవలె, ఇతరుల ద్రవ్యాన్ని మట్టిగడ్డవలె, సమస్త జీవులను తనవలె ఎవడు చూస్తాడో వాడే పండితుడు.

**ధర్మే తత్పరతా ముఖే మధురతా దానే సముత్సాహతా**
**మిత్రే ఒవంచకతాగురౌవినయతా చిత్తేఒతిమభీరతా**
**అచారే శుచితా గుణే రసికతా శాస్త్రేషు విజ్ఞానతా**
**రూపే సుందరతా శివే భజనతా సత్స్వేవ సంధృశ్యతే.** 15

ధర్మమందు ఆసక్తి, మాట్లాడే మాటలో మాధుర్యం, దానం చేయటంలో ఉత్సాహం, మిత్రులపట్ల మోసబుద్ధి లేకపోవటం, గురుని యందు వినయంగా ఉండటం, మనస్సులో భయం లేకుండా ఉండటం, ఆచారాలయందు శుచిగా ఉండటం, గుణగ్రహణశక్తి కలిగి ఉండటం, శాస్త్రాలయందు విశేష జ్ఞానం కలిగి ఉండటం, అందమైన రూపం, పరమేశ్వర సేవానురక్తి అనే లక్షణాలు సత్పురుషులయందే గోచరిస్తాయి.

**కాష్ఠం కల్పతరుః సుమేరురచలశ్చింతామణిః ప్రస్తరః**
**సూర్యాస్త్రీవ్రకరః శశీ క్షయకరః క్షారో హి వారాం నిధిః**
**కామో నష్టతనుర్బలిర్దితిసుతో నిత్యం పశుః కామగౌ-**
**ర్నైతాంస్తే తులయామి భో రఘుపతే కస్యోపమా దీయతే.** 16

రఘుమహారాజా కల్పతరువు ఒక కట్టె, మేరుపర్వతమా - కదలనిది, చింతామణి - రాయి, సూర్యుడు - తీక్షణ కిరణాలు కలవాడు, చంద్రుడు - క్షయించిపోయేవాడు, మన్మథుడు - దేహమే లేనివాడు, బలి - రాక్షసుడు, కామధేనువు - పశువు./ఈ అందరిలో నీకు సాటి వారెవ్వరని పోలిక చెప్పగలను.

**విద్యా మిత్రం ప్రవాసే చ భార్యా మిత్రం గృహేషు చ ।**
**వ్యాధితస్యౌషధం మిత్రం ధర్మో మిత్రం మృతస్య చ.** 17

విదేశములో విద్యయే మిత్రునివంటిది. ఇంటిలో భార్యయే స్నేహితురాలు. రోగపీడితునకు ఔషధమే మిత్రం. చనిపోయినవానికి - అతడు చేసిన ధర్మమే మిత్రుని వంటిది.

**వినయం రాజపుత్రేభ్యః పండితేభ్యః సుభాషితం**
**అనృతం ద్యూతకారేభ్యః స్త్రీభ్యః శిక్షేత కైతవమ్.** 18

రాజపుత్రులనుండి వినయాన్ని, పండితులనుండి మంచి మాటని, జూదరులనుండి అసత్యాన్ని, స్త్రీలనుండి కాపట్యాన్ని నేర్చుకోవాలి.

**అనాలోక్య వ్యయం కర్తా అనాథః కలహప్రియః**
**ఆతురః సర్వక్షేత్రేషు నరః శీఘ్రం వినశ్యతి.** 19

వెనుక ముందులాలోచించకుండా ధనవ్యయం చేసేవాడు, అనాథ, కలహప్రియుడు, అన్నిటా తొందరపాటు గలవాడు త్వరగా నశించిపోతాడు.

**నాహారం చింతయేత్ప్రాజ్ఞో ధర్మమేకం హి చింతయేత్**
**ఆహారో హి మనుష్యాణాం జన్మనా సహ జాయతే.** 20

ప్రాజ్ఞుడు ఆహారంకోసం చింతించక్కరలేదు. కేవలం ధర్మాన్ని గూర్చి ఆలోచిస్తే చాలు. ఆహారం మనుష్యులకు పుట్టుకతోనే పుట్టి వుంటుంది.

**ధనధాన్యప్రయోగేషు విద్యాసంగ్రహణే తథా**
**ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జః సుఖీ భవేత్.** 21

ధన విషయంలోను, ధాన్య క్రమ, విక్రయాదులయందును, విద్యాభ్యాసంలోను, భోజనం చేసే వేళ, లోక వ్యవహారాలలోను సిగ్గు (మొగమాటం) విడిచినవాడు సుఖిస్తాడు.

**జలబిందునిపాతేన క్రమశః పూర్యతే ఘటః**
**స హేతుః సర్వవిద్యానాం ధర్మస్య చ ధనస్య చ. 22**

నీటిచుక్కలు క్రమంగా ఒక్కొక్కటి పడుతూ ఉంటే కుండ నిండుతుంది. అలాగే అన్ని విద్యలను, ధనాన్ని నెమ్మది నెమ్మదిగా సాధించాలి.

**వయసః పరిణామేఽపియఃఖలఃఖల ఏవసః।**
**సంపక్వమపి మాధుర్యం నోపయాతీంద్రవారుణమ్. 23**

వయస్సు పెరిగినా దుష్టుడు దుష్టుగానే ఉంటాడు. చేదు పుచ్చకాయ పండినా తీయనిది కాదుకదా !

## పదమూడవ అధ్యాయము

**ముహూర్తమపి జీవేచ్ఛ నరః శుక్లేన కర్మణా**
**న కల్పమపి కష్టేన లోకద్వయవిరోధినా. 1**

మానవుడు సత్కర్మలను ఆచరిస్తూ ఒక ముహూర్తకాలం జీవించినా మంచిదే. ఇహ పర లోకాలకు విరోధియై దుష్టకార్యాలు చేసేవాడు ఒక కల్పం జీవించినా ఏమి ప్రయోజనం ?

**గతే శోకో న కర్తవ్యో భవిష్యం నైవ చింతయేత్**
**వర్తమానేన కాలేన వర్తయంతి విచక్షణాః. 2**

గతాన్ని తలచి విచారించకూడదు. భవిష్యత్తును గూర్చి ఆలోచించనక్కరలేదు. బుద్ధిమంతుడు వర్తమానాన్ని అనుసరించి ప్రవర్తిస్తాడు.

**స్వభావేన హి తుష్యంతి దేవాః సత్పురుషాః పితా**
**జ్ఞాతయః స్వన్నపానాభ్యాం వాక్యదానేన పండితాః. 3**

స్వభావంతోనే దేవతలు, సజ్జనులు, కన్నతండ్రి సంతుష్టులౌతారు. అన్న పానాలతో జ్ఞాతులు తృప్తులౌతారు. పండితులు ఒక మంచి మాటలతో సంతోషిస్తారు.

**ఆయుః కర్మ చ విత్తం చ విద్యా నిధనమేవ చ**
**పంచైతాని హి సృజ్యంతే గర్భస్థస్యైవ దేహినః. 4**

ఆయుర్దాయం, కర్మ, ధనం, విద్య, మరణం అనే ఐదూ మాతృగర్భంలో ఉన్నప్పుడే జీవులకు నిర్ణయమై ఉంటాయి.

**అహో బత విచిత్రాణి చరితాని మహాత్మనాం**
**లక్ష్మీం తృణాయ మన్యంతే తద్భారేణ నమంతి చ.** 5

ఆహా మహాత్ముల ప్రవర్తనలు ఎంత విచిత్రంగా ఉంటాయి. సంపదను గడ్డిపరకతో సమానంగా చూస్తారు, సంపదల భారంతో గర్వపడక వినమ్రులై ఉంటారు.

**యస్య స్నేహో భయం తస్య స్నేహో దుఃఖస్య భాజనం**
**స్నేహమూలాని దుఃఖాని తాని త్యక్త్వా వసేత్ సుఖమ్.** 6

ఎవనితో స్నేహం ఉంటుందో, అతనివల్లనే భయంకూడా ఉంటుంది. దుఃఖాలన్నింటికీ స్నేహమే మూలం. ఆ స్నేహాలను వదిలితే సుఖంగా ఉండవచ్చు.

**అనాగతవిధాతా చ ప్రత్యుత్పన్నమతిస్తథా**
**ద్వావేతౌ సుఖమేధేతే యద్భవిష్యో వినశ్యతి.** 7

రాబోయే ఆపదను తప్పించుకొనే మార్గం ముందుగానే ఆలోచించేవాడు (అనాగత విధాత), ఆపద వచ్చి పడితే, అప్పటికప్పుడు తప్పించుకొనే ప్రయత్నం చేసేవాడు (ప్రత్యుత్పన్నమతి) – ఈ ఇద్దరే సుఖంగా ఉంటారు. ఆపద కనిపిస్తున్నా ముందుచూపూ లేక, తప్పించుకొనే ప్రయత్నమూ చేయక ఏది జరగాలో అది జరుగుతుందిలే అనుకొనేవాడు (యద్భవిష్యుడు) నశించిపోతాడు. భారతంలోని మూడు చేపల కథలోని పాత్రలివి.

**రాజ్ఞి ధర్మిణి ధర్మిష్ఠాః పాపే పాపాః సమే సమాః**
**రాజానమనువర్తంతే యథా రాజా తథా ప్రజాః.** 8

రాజు ధర్మాత్ముడైతే, ప్రజలు కూడా ధర్మాత్ములౌతారు. రాజు పాపాత్ముడైతే ప్రజలూ పాపాత్ములౌతారు. రాజు ఉపేక్షించేవాడైతే ప్రజలు కూడా ఉపేక్షకులౌతారు. ప్రజలు రాజునే అనుసరిస్తారు. రాజు ఎట్టివాడో ప్రజలు అట్టివారు.

**జీవంతం మృతవన్మన్యే దేహినం ధర్మవర్జితం**
**మృతో ధర్మేణ సంయుక్తో దీర్ఘజీవీ న సంశయః.** 9

ధర్మాన్ని త్యజించిన వ్యక్తి జీవించి ఉన్నా, మృతునిగా పరిగణింపబడుతాడు. ధర్మాన్ని పాటించినవాడు మృతుడైనా చిరంజీవి అనటంలో సందేహం లేదు.

**ధర్మార్థకామమోక్షాణాం యస్యైకోఽపినవిద్యతే**
**అజాగలస్తనస్యేవ తస్య జన్మ నిరర్థకమ్.** 10

ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే నాల్గింటిలో ఏ ఒక్కదానినైనా తెలియనివాని జన్మ మేకమెడలోని స్తనమువలె నిరర్థకమౌతుంది.

**బంధాయ విషయాసంగో ముక్త్యై నిర్విషయం మనః**
**మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః.** 11

మానవుల బంధనానికి గాని, మోక్షానికి గాని మనస్సే కారణం. ప్రపంచ విషయాసక్తి బంధానికి, విషయాసక్తి లేకపోవటం ముక్తికి కారణాలౌతాయి.

**దేహాభిమానే గలితం జ్ఞానేన పరమాత్మని**
**యత్ర యత్ర మనో యాతి తత్ర తత్ర సమాధయః.** 12

దేహాభిమానం గతించి జ్ఞానంతో తాను పరమాత్మనని గ్రహించిన తరువాత, ఎక్కడెక్కడ మనస్సు సంచరిస్తుందో అక్కడక్కడ సమాధి స్థితి లభిస్తుంది.

**ఈప్సితం మనసః సర్వం కస్య సంపద్యతే సుఖం**
**దైవాయత్తం యతః సర్వం తస్మాత్సంతోషమాశ్రయేత్.** 13

సమస్తమూ దైవాధీనమై ఉండగా, మనస్సు కోరిన సుఖాలన్నీ ఎవరికి లభిస్తాయి. అందువల్ల (కోరిన కోరిక తీరలేదే అనే బాధ లేకుండా) ఎల్లప్పుడూ సంతోషాన్ని ఆశ్రయించాలి.

**యథా ధేనుసహస్రేషు వత్సో గచ్ఛతి మాతరం**
**తథా యచ్చ కృతం కర్మ కర్తారమనుగచ్ఛతి.** 14

కొన్నివేల ఆవులలో వెదకి, తన తల్లిని చేరే ఆవుదూడలా, చేసిన కర్మ ఫలాలు కర్తను అనుసరిస్తాయి.

**అనవస్థితకార్యస్య న జనే న వనే సుఖం**
**జనో దహతి సంసర్గాద్వనం సంగవివర్జనాత్.** 16

నిలకడలేని పనులు చేసేవాడికి - జనులతో సంబంధం ఉండదు కనుక, జనం మధ్య ఉన్నా సుఖం ఉండదు. అడవిలో ఒంటరిగా ఉంటాడు కాబట్టి అడవిలోనూ సుఖం ఉండదు.

**ఖనిత్వా హి ఖనిత్రేణ భూతలే వారి విందతి**
**తథా గురుగతాం విద్యాం శుశ్రూషురధిగచ్ఛతి.** 17

భూమిని గడ్డపారతో త్రవ్వి నీటిని పొందేవిధంగా, గురువును సేవించి, వాని వద్ద ఉన్న విద్యను గ్రహించాలి.

**కర్మాయత్తం ఫలం పుంసాం బుద్ధిః కర్మానుసారిణీ**
**తథాఽపి సుధియశ్చార్యా సువిచార్యైవ కుర్వతే.** 18

కర్మను బట్టి ఫలం ఉంటుంది. మానవుల బుద్ధి కర్మను అనుసరించి ఉంటుంది. ఐనా, పండితులు నీ పనినైనా చక్కగా ఆలోచించి చేస్తారు.

**సంతోషస్త్రిషు కర్తవ్యః స్వదారే భోజనే ధనే**
**త్రిషు చైవ న కర్తవ్యోఽధ్యయనేజపదానయోః** 19

స్వభార్య, భోజనం, సంపద - అనే ఈ మూడు విషయాల్లోనూ సంతృప్తి కలిగి ఉండాలి. దానం, తపస్సు, పాఠనం అనే మూడింటియందు మాత్రం సంతృప్తి చెందకూడదు.

**ఏకాక్షరప్రదాతారం యో గురుం నాభివందతే**
**శ్వానయోనిశతం గత్వా చాండాలేష్వభిజాయతే.** 20

ఒకే ఒక అక్షరాన్ని నేర్పినా, గురువును పూజించనివాడు వందసార్లు కుక్కగా పుట్టి, తరువాత చాండాలురలో జన్మిస్తాడు. ("ఓమిత్యేకాక్షరం బ్రహ్మ" అని అర్థం చెప్పుకుంటే అది ఆధ్యాత్మిక గురువుకు అన్వయిస్తుంది)

**యుగాంతే ప్రచలేన్మేరుః కల్పాంతే సప్త సాగరాః**
**సాధవః ప్రతిపన్నార్థాన్న చలంతి కదాచన.** 21

యుగాంతంలో మేరుపర్వతం చలించవచ్చుగాక, కల్పాంతంలో సప్తసముద్రాలూ మేర మీరుగాక, సజ్జనులు మాత్రం తాము సంకల్పించిన పనినుండి ఎన్నడునూ తొలగిపోరు.

## పదునాల్గవ అధ్యాయము

**పృథివ్యాం త్రీణి రత్నాని జలమన్నం సుభాషితం**
**మూఢైః పాషాణఖండేషు రత్నసంజ్ఞా విధీయతే. 1**

ఈ లోకంలో బలం, అన్నం, సుభాషితం - అనే మూడు మాత్రమే నిజమైన రత్నాలు. కానీ మూర్ఖులు మాత్రం కేవలం రాళ్ళనే రత్నాలని వ్యవహరిస్తారు.

**ఆత్మాపరాధవృక్షస్య ఫలాన్యేతాని దేహినాం**
**దారిద్ర్యదుఃఖరోగాణి బంధనవ్యసనాని చ 2**

జీవులయొక్క "స్వయం కృతాపరాధం" అనే వృక్షానికి - దారిద్ర్యం, దుఃఖం, రోగాలు, బంధన ప్రాప్తి, వ్యసనాలు అనేవి ఫలాలు.

**పునర్విత్తం పునర్మిత్రం పునర్భార్యా పునర్మహీ**
**ఏతత్సర్వం పునర్లభ్యం న శరీరం పునః పునః 3**

ధనాన్ని, స్నేహితులను, భార్యను, భూమిని పోగొట్టుకుంటే మళ్ళీ సంపాదించుకోవచ్చు. శరీరం మాత్రం మళ్ళీ మళ్ళీ లభించదు.

**బహూనాం చైవ సత్త్వానాం సమవాయో రిపుంజయః**
**వర్షాధారాధరో మేఘస్తృణైరపి నివార్యతే 4**

గడ్డిపరకల సముదాయం పూరిపాకల్లో వర్షం పడకుండా ఆపినట్టుగా, మానవ సమూహ బలం శత్రువుల్ని జయిస్తుంది.

**జలే తైలం ఖలే గుహ్యం పాత్రే దానం మనాగపి**
**ప్రాజ్ఞే శాస్త్రం స్వయం యాతి విస్తారం వస్తుశక్తితః 5**

నీటిలో నూనె, దుష్టునికి చెప్పిన రహస్యం, అర్హునికిచ్చిన దానం, బుద్ధిమంతునికి చెప్పిన శాస్త్రం, కొంచెమే అయినా - వాటి సహజగుణం వల్ల ఎక్కువగా వ్యాపిస్తాయి.

**ధర్మాఖ్యానే శ్మశానే చ రోగిణాం యా మతిర్భవేత్**
**సా సర్వదైవ తిష్ఠేచ్చేత్కో న ముచ్యేత బంధనాత్ ? 6**

ధర్మ సంబంధాలైన కథలను విన్నప్పుడు, శ్మశానంలో శవ దహనం చూసినప్పుడు, రోగగ్రస్తుడైనప్పుడు మానవునకు ఎలాంటి బుద్ధి కలుగుతుందో - ఆ బుద్ధి ఎల్లవేళలా ఉంటే, ఎవడు సంసారబంధవిముక్తుడు కాడు?

**ఉత్పన్నపశ్చాత్తాపస్య బుద్ధిర్భవతి యాదృశీ**
**తాదృశీ యది పూర్వం స్యాత్కస్య న స్యాన్మహోదయః** 7

కొందరు చేయరాని చెడు పని చేసేసి ఇది ఎందుకు చేశానా ? అని పశ్చాత్తాప పడతారు. ఆ బుద్ధి ఆ చెడుపని చేయకముందే ఉంటే ఎవడు మహాత్ముడు కాడు ?

**దానే తపసి శౌర్యే వా విజ్ఞానే వినయే నయే**
**విస్మయో నహి కర్తవ్యో బహురత్నా వసుంధరా** 8

దానము, తపస్సు, పరాక్రమము, విజ్ఞానము, వినయము, నీతి - కలిగి ఉన్నందువల్ల ఏమాత్రమూ గర్వపడకూడదు. ఈ సద్గుణాలున్నవారు ఈ లోకంలో మరెందరో ఉంటారు.

**దూరస్థోపినదూరస్థోయోయస్యమనసిస్థితః**
**యోయస్య హృదయే నాస్తి సమీపస్థోపిదూరతః** 9

ఎవడు మన మనస్సులో ఉంటాడో వాడు భౌతికంగా దూరంగా ఉన్నా దూరస్థుడు కాడు. ఎవడు మన మనస్సులో లేడో వాడు మనకు సమీపంలో ఉన్నా దూరస్థుడే.

**యస్మాఽచ్చా ప్రియమిచ్ఛేతు తస్య బ్రూయాత్సదా ప్రియం**
**వ్యాధో మృగవధం కర్తుం గీతం గాయతి సుస్వరమ్** 10

ఎవనికి కీడు చేయదలచుకుంటే వానితో ఎప్పుడూ ప్రియ భాషణమే చెయ్యాలి. బోయవాడు లేడిని పట్టి, చంపాలనుకున్నప్పుడు తీయని స్వరంతో పాడుతాడు. (ఆ పాటను విని లేడి రాగానే దాన్ని బంధిస్తాడు)

**అత్యాసన్నా వినాశాయ దూరస్థా న ఫలప్రదా**
**సేవ్యతాం మధ్యభావేన రాజా వహ్నిర్గురుః స్త్రియః** 11

రాజుకు, అగ్నికి, గురువుకు, స్త్రీలకు మరీ దగ్గరగానూ ఉండకూడదు, మరీ దూరంగానూ ఉండకూడదు. వారికి మరీ దగ్గరైతే వినాశనమే. దూరంగా ఉంటే, ఆశించినది సిద్ధించదు.

**అగ్నిరాపః స్త్రియో మూర్ఖాః సర్పా రాజకులాని చ**
**నిత్యం యత్నేన సేవ్యాని సద్యః ప్రాణహరాణి షట్** 12

అగ్ని, నీరు, స్త్రీలు, మూర్ఖులు, పాములు, రాజబంధువులు - ఈ ఆరుగురినీ ప్రయత్నపూర్వకంగా శ్రద్ధతో సేవించాలి, లేదా ఇవి తక్షణం ప్రాణాలను హరిస్తాయి.

**స జీవతి గుణా యస్య యస్య ధర్మః స జీవతి**
**గుణధర్మవిహీనస్య జీవితం నిష్ప్రయోజనమ్** 13

ఎవడు సద్గుణాలతో జీవిస్తున్నాడో వాడే జీవిస్తున్నాడు. ఎవడు ధర్మంగా ఉన్నాడో వాడే జీవిస్తున్నాడు. సద్గుణం, ధర్మంలేని వాని జీవితం నిష్ప్రయోజనం

**యదీచ్ఛసి వశీకర్తుం జగదేకేన కర్మణా**
**పరాపవాద స్సేభ్యో గాం చరన్తీం నివారయ** 14

ఒకే ఒక్క పనితో లోకాన్ని వశపరచుకోవాలనుకుంటే, పరులను నిందించటం అనే పొలంలో నీ పంటను తింటున్న ఆవు వంటి నాలుకను మరల్చుకోవాలి. (పరనిందకు అలవాటుపడిన నాలుకను అదుపులో పెట్టుకోవాలి)

**ప్రస్తావసదృశం వాక్యం ప్రభావసదృశం ప్రియం**
**ఆత్మశక్తిసమం కోపం యో జానాతి స పండితః** 15

సందర్భానికి తగిన సంభాషణం, తన స్వభావానికి తగిన పని, తన శక్తికి తగిన కోపం ఏవియో బాగుగా గ్రహించినవాడే పండితుడు.

**ఏక ఏవ పదార్థస్తు త్రిధా భవతి వీక్షితః**
**కుణపం కామినీ మాంసం యోగిభిః కామిభిః శ్వభిః** 16

వస్తువు ఒకటే అయినా చూసే చూపును బట్టి అది మూడు విధాలుగా కనిపిస్తుంది. స్త్రీ శరీరం – యోగులకు ఒక దుర్గంధపూరితమైన శవంలా, కాముకులకు కాముకురాలిగా, కుక్కకు మాంసపు ముద్దలా కనిపిస్తుంది.

**సుసిద్ధమౌషధం ధర్మం గృహచ్ఛిద్రం చ మైథునం**
**కుభుక్తం కుశ్రుతం చైవ మతిమాన్న ప్రకాశయేత్** 17

బుద్ధిమంతుడు చక్కగా సిద్ధం చేసిన ఔషధాన్ని, తాను చేసిన ధర్మకార్యాలను, తన ఇంటి దోషాలను, సంభోగాన్ని, తాను తిన్న చెడు తిండిని, విన్న చెడు మాటలను బహిర్గతం చేయకూడదు.

**తావన్మౌనేన నీయంతే కోకిలైశ్చైవ వాసరాః**
**యావత్సర్వజనానందదాయినీ వాక్ప్రవర్తతే** 18

తన స్వరం జనులకు ఆనందదాయకంగా మారే వరకూ కోకిల మౌనంగానే ఉంటుంది. (వసంతకాలంలోనే కోయిల కూస్తుంది. మిగిలినరోజుల్లో కూయదు. సజ్జనుడు తగిన సమయంలోనే మాట్లాడుతాడు)

**ధర్మం ధనం చ ధాన్యం చ గురోర్వచనమౌషధం**
**సుగృహీతం చ కర్తవ్యమన్యథా తు న జీవతి** 19

ధర్మం, ధనం, ధాన్యం, గురువాక్యం, ఔషధం చక్కగా గ్రహించి వెంటనే సద్వినియోగం చేసుకోవాలి. లేకపోతే జీవించలేం.

**త్యజ దుర్జనసంసర్గం భజ సాధుసమాగమం**
**కురు పుణ్యమహోరాత్రం స్మర నిత్యమనిత్యతః** 20

చెడ్డవారితో సాంగత్యం వదలాలి. సజ్జనులతో స్నేహాన్ని కాంక్షించాలి. రాత్రింబవళ్ళు పుణ్యకార్యాలు చేయాలి. అనునిత్యమూ అనిత్యతను గుర్తుచేసుకోవాలి.

## పదిహేనవ అధ్యాయం

**యస్య చిత్తం ద్రవీభూతం కృపయా సర్వజంతుషు**
**తస్య జ్ఞానేన మోక్షేణ కిం జటాభస్మలేపనైః** 1

ఎవని హృదయం సమస్త జీవులయందు దయతో ద్రవించిపోతుందో - వానికి జ్ఞాన, మోక్షాలతో, జటలతో, బూడిద పూతలతో పని ఏముంది ?"

**ఏకమప్యక్షరం యస్తు గురుః శిష్యం ప్రబోధయేత్**
**పృథివ్యాం నాస్తి తద్ద్రవ్యం యద్దత్వా సోనృణీభవేత్** 2

గురువు తన శిష్యునికి ఒక్క అక్షరం నేర్పినా, ఆ గురు ఋణం తీర్చగల వస్తువు భూమిలో లేదు. ఏమిచ్చినా శిష్యుడు గురు ఋణం తీర్చుకోలేదు.

**ఖలానాం కంటకానాం చ ద్వివిధైవ ప్రతిక్రియా**
**ఉపానన్ముఖభంగో వా దూరతో వా విసర్జనమ్** 3

దుర్మార్గులకు, ముళ్ళకు రెండేరెండు ప్రతిక్రియలు. చెప్పుతో ముఖం మీద కొట్టటం, లేదా దూరంగా వదిలెయ్యటం !

**కుచేలినం దంతమలోపధారిణం**
**బహ్వాశినం నిష్ఠురభాషిణం చ**
**సూర్యోదయే చాస్తమితే శయానం**
**విముంచతి శ్రీర్యది చక్రపాణిః** 4

మాసిన బట్టలు ధరించేవానిని, అశుభ్ర దంతాలు కలవానిని, తిండిపోతును, కఠినభాషణం చేసేవానిని, సూర్యోదయాస్తమయాల్లో నిద్రపోయేవాడిని – అతడు విష్ణువే అగుగాక, లక్ష్మీదేవి వదలిపెట్టేస్తుంది.

**త్యజంతి మిత్రాణి ధనైర్విహీనం**
**పుత్రాశ్చ దారాశ్చ సుహృజ్జనాశ్చ ।**
**తమర్థవంతం పునరాశ్రయంతి**
**అర్థో హి లోకే మనుష్యస్య బంధుః** 5

ధనంలేనివానిని మిత్రులు, పుత్రులు, భార్య, ఇతర స్త్రీలు, బంధువులు వదలిపెట్టేస్తారు. అతడే ధనవంతుడైతే మళ్ళీ అందరూ అతనిని ఆశ్రయిస్తారు. లోకులకు ధనమే బంధువు.

**అన్యాయోపార్జితం ద్రవ్యం దశ వర్షాణి తిష్ఠతి**
**ప్రాప్తే చైకాదశే వర్షే సమూలం తద్వినశ్యతి** 6

అన్యాయంగా సంపాదించిన ద్రవ్యం మహా ఉంటే పది సంవత్సరాలుంటుంది. పదకొండవ సంవత్సరం రాగానే అదీ సమూలంగా నశించిపోతుంది.

**అయుక్తం స్వామినో యుక్తం యుక్తం నీచస్య దూషణం ।**
**అమృతం రాహవే మృత్యుర్విషం శంకరభూషణమ్.** 7

అయోగ్యమైన వస్తువైనా సామర్థ్యం కలవానికి తగినదే అవుతుంది. నీచునకు యోగ్యమైనదైనా తగనిదే అవుతుంది. విషం శంకరునికి అలంకారమయింది. అమృతమైనా రాహువుకు మృత్యువయింది.

**తద్భోజనం యద్ద్విజభుక్తశేషం**
**తత్సౌహృదం యత్క్రియతే పరస్మిన్**
**సా ప్రాజ్ఞతా యా న కరోతి పాపం**
**దంభం వినా యః క్రియతే స ధర్మః.** 8

ఏది బ్రాహ్మణుడు తినగా మిగిలిందో అదే భోజనం. ఏది పరులకోసం చేయబడుతుందో అదే స్నేహం. ఎవడు పాపం చేయడో వాదే ప్రాజ్ఞత. ఆడంబరం లేకుండా చేసేదే ధర్మం.

**మణిర్లుఠతి పాదాగ్రే కాచః శిరసి ధార్యతే**
**క్రయవిక్రయవేలాయాం కాచః కాచో మణిర్మణిః.** 9

విలువైన మణి పాదాభరణంగా, సామాన్యమైన గాజుపూస శిరోభూషణంగా ధరింపబడినా కొనటం, అమ్మటం దగ్గరకు వచ్చేసరికి గాజుపూస గాజుపూసయే - మణి మణియే !

**అనంతశాస్త్రం బహులాశ్చ విద్యాః**
**స్వల్పశ్చ కాలో బహువిఘ్నతా చ**
**యత్సారభూతం తదుపాసనీయం**
**హంసో యథా క్షీరమివాంబుమధ్యాత్.** 10

శాస్త్రాలు అనంతం, విద్యలు బహుళం, కాలమూ, స్వల్పం, విఘ్నాలూ ఎక్కువే. అందువల్ల నీటిని వదలి పాలను మాత్రమే గ్రహించే హంసలా వీటిలో సారభూతమైన విషయాలనే గ్రహించాలి.

**దూరాగతం పథి శ్రాంతం వృథా చ గృహమాగతం**
**అనర్చయిత్వా యో భుంక్తే స వై చాండాల ఉచ్యతే.** 11

దూరం నుండి అలసిపోయి, ఏమీ ఆశించక ఇంటికి వచ్చిన బాటసారి పూజించి, భోజనం పెట్టకుండా, తాను మాత్రం భోజనం చేసేవాడు చాండాలుడని చెప్పబడుతాడు.

**పఠంతి చతురో వేదాంధర్మశాస్త్రాణ్యనేకశః**
**ఆత్మానం నైవ జానంతి దర్వీ పాకరసం యథా.** 12

చతుర్వేదాలు, అనేక ధర్మశాస్త్రాలు చదివినా ఆత్మజ్ఞానం తెలియనివాడు - రుచిగల వంటల్లోని గరిటెవంటివాడు. (ఆ రుచిని,సారాన్ని గరిటె ఆస్వాదించలేదుకదా)

**ధన్యా ద్విజమయీ నౌకా విపరీతా భవార్ణవే !**
**తరంత్యధోగతాః సర్వే ఉపరిష్ఠాః పతంత్యధః.** 13

సంసార సాగరంలో బ్రాహ్మణ రూపంలో ఉండే నౌక విచిత్రమైనది. దానికి క్రింద వున్నవారు సంసారాన్ని తరిస్తారు. పైన ఉన్నవారు అధఃపతితులౌతారు. (అంటే - బ్రాహ్మణుని పట్ల వినయం ఉన్నవారు తరిస్తారు. అహంకరించినవారు పతనమౌతారు)

**అయమమృతవిధానం నాయకోఽప్యోషధీనాం**
**అమృతమయశరీరః కాంతియుక్తోఽపిచంద్రః**
**భవతివిగతరశ్మిర్మండలం ప్రాప్య భానోః**
**పరసదననివిష్టః కో లఘుత్వం న యాతిః.** 14

చంద్రుడు అమృతానికి నిధి, ఓషధులకు నాయకుడు కూడా. అతని శరీరం అమృతమయం. అతని శరీరం కాంతితో కూడినది. కానీ ఇతడు (పగటివేళ) సూర్య మండలంలోకి వెళ్ళి, కాంతిని కోల్పోయి, కనిపించకుండా పోతున్నాడు. ఇతరుల ఇళ్ళలో ప్రవేశిస్తే, ఎవడు తేలికైపోడు?

**అలిరయం నలినీదలమధ్యగః**
**కమలినీమకరందమదాలసః**
**విధివశాత్పరదేశముపాగతః**
**కుటజపుష్పరసం బహు మన్యతే.** 15

ఈ తుమ్మెద తామర రేకుల మధ్యకు వెళ్ళి, పద్మమందున్న మకరందాన్ని త్రాగి మదించి, మైమరచి, విధివశాత్తు వేరొక ప్రదేశానికి వెళ్ళి కొండమల్లె పూవు రసమే గొప్పదనుకుంటోంది. (ఆ పువ్వులో రసం ఉండదు)

**పీతః క్రుద్ధేన తాతశ్చరణతలహతో వల్లభో యేన రోషా**
**దాబాల్యాద్విప్రవర్యైః స్వవదనవివరే ధార్యతే వైరిణీ మే**

**గేహం మే ఛేదయంతి ప్రతిదివసముమాకాంతపూజానిమిత్తం**
**తస్మాత్ఖిన్నా సదాహం ద్విజకులనిలయం నాథ యుక్తం త్యజామి** 16

లక్ష్మీదేవి విష్ణువుతో అంటున్న మాట ఇది –"నాథా ! ఒక బ్రాహ్మణుడు (అగస్త్యుడు) కోపంతో నా తండ్రియైన సముద్రుణ్ణి త్రాగేశాడు. మరొక బ్రాహ్మణుడు (భృగుమహర్షి) నా భర్తయైన విష్ణుమూర్తిని తన కాలితో తన్నాడు. నా శత్రువైన సరస్వతి – బాల్యం నుండి బ్రాహ్మణులకు నోటియందే ఉంటోంది. ప్రతిదినము శివపూజకై బ్రాహ్మణులు నా నివాసాలైన పద్మాలను కోసేస్తున్నారు. ఇందువల్ల ఖిన్నురాలనైన నేను ఆ బ్రాహ్మణ గృహాలను వదిలేస్తున్నాను" (బ్రాహ్మణులు ఎక్కువమంది ధనహీనులుగా ఉండటానికిగల కారణాన్ని కవి చమత్కారంగా చెప్పాడు)

**బంధనాని ఖలు సంతి బహూని**
**ప్రేమరజ్జుకృతబంధనమన్యత్**
**దారుభేదనిపుణోఽపిషడంఘ్రి**
**ర్నిష్క్రియో భవతి పంకజకోశే.** 17

లోకంలో బంధనాలు అనేకం ఉంటాయి. వాటిలో ప్రేమ అనే త్రాళ్ళతో కట్టబడిన బంధనం ఒకటి. కొయ్యను ఛేదించగల నేర్పు, శక్తిగల తుమ్మెద – ప్రేమతో తామరపువ్వులో బంధించబడినా ఏమీ చేయలేకపోతోంది కదా.

## పదహారవ అధ్యాయం

న ధ్యాతం పదమీశ్వరస్య విధివత్సంసారవిచ్ఛిత్తయే
స్వర్గద్వారకపాటపాటనపటుర్ధర్మోఽపినోపార్జితః
నారీపీనపయోధరోరుయుగలా స్వప్నేఽపినాలింగితం
మాతుః కేవలమేవ యౌవనవనచ్ఛేదే కుఠారా వయమ్. 1

అంతిమక్షణాల్లో ఒక వృద్ధుని అంతరంగం ఈ శ్లోకంలో ఆవిష్కరింపబడింది. ఈ సంసార బంధాలను త్రెంచుకోవటానికి మేము ఏనాడూ విధిపూర్వకంగా ఈశ్వరుని పాదాలను ధ్యానించలేదు. స్వర్గలోక ద్వారాలను తెరిచే సామర్థ్యం గల ధర్మాన్నీ సంపాదించ లేదు. కలలోనైనా స్త్రీల పెద్ద పెద్ద స్తనాలను కౌగిలించుకోలేదు. మేము కేవలం తల్లియొక్క యౌవనాన్ని ఛేదించటానికి పుట్టిన గొడ్డళ్ళం.

**జల్పంతి సార్ధమన్యేన పశ్యంత్యన్యం సవిభ్రమాః**
**హృదయే చింతయంత్యన్యం న స్త్రీణామేకతో రతిః.** 2

జార స్త్రీలు ఇతరులతో మాట్లాడుతూ, మరొకడిని విలాసంగా చూస్తూ ఉంటారు. మనస్సులో ఒకడిని ధ్యానిస్తారు. వాళ్ళకు ఒకచోట ప్రీతి ఉండదు.

**యో మోహాన్మన్యతే మూఢో రక్తేయం మయి కామినీ**
**స తస్యా వశగో భూత్వా నృత్యేత్ క్రీడాశకుంతవత్.** 3

ఎవడు మోహంతో ఈ స్త్రీ నాయందు అనురాగం కలిగి ఉంది అనుకుంటాడో, వాడు ఆ వేశ్యకు వశుడై క్రీడాపక్షిలా ఆడుతూ ఉంటాడు. (ఆ వేశ్య చేతిలో కీలుబొమ్మ అవుతాడు)

**కోర్థాఽన్ప్రాప్యనగర్వితోవిషయిణఃకస్యాపదోస్తంగతాః**
**స్త్రీభిః కస్య న ఖండితం భువి మనః కో నామ రాజప్రియః**
**కః కాలస్య స గోచరత్వమగమత్ కోర్థీఽగతోగౌరవం**
**కో వా దుర్జనదుర్గమేషు పతితః క్షేమేణ యాతః పథి.** 4

ఎవడు సంపదలను పొంది గర్వితుడు కాలేదు. సంసారవిషయ ల్లో చిక్కి ఆపదలు పొందని వాడెవడు. ఈ లోకంలో ఎవని మనస్సు స్త్రీలచే ఖండింపబడలేదు. రాజుకు ప్రియమైన వాడెవ్వడు. కాలం దృష్టిలో పడని వాడెవ్వడు. ఏ యాచకుడు లోకంలో గౌరవింపబడ్డాడు. ఎవడు దుర్జనుని చేతిలో పడి, క్షేమంగా ప్రయాణించాడు.

న నిర్మితో న చైవ న దృష్టపూర్వో
న శ్రూయతే హేమమయః కురంగః ।
**తథాఽపితృష్ణారఘునందనస్య**
**వినాశకాలే విపరీతబుద్ధిః.** 5

బంగారులేడి పూర్వం ఎప్పుడూ సృష్టింపబడలేదు, ఎవరూ దానిని చూడలేదు, దాన్ని గూర్చి వినలేదు. అయినా రామునికి దానిపై ఆశ కలిగింది. చేటుకాలం వస్తే విపరీతబుద్ధి పుడుతుంది.

**గుణైరుత్తమతాం యాతి నోచ్చైరాసనసంస్థితాః**
**ప్రాసాదశిఖరస్థోఽపికాకఃకింగరుడాయతే.** 6

సద్గుణముల చేతనే ఔన్నత్యం వస్తుందిగానీ, ఎత్తైన ఆసనాలమీద కూర్చుంటే రాదు. ఒక ఎత్తైన భవన శిఖరం మీద కూర్చున్నంత మాత్రాన కాకి గరుత్మంతుడు కాదుకదా!

**గుణాః సర్వత్ర పూజ్యంతే న మహత్యోఽపిసంపదః**
**పూర్ణేందుః కిం తథా వంద్యో నిష్కలంకో యథా కృశః.** 7

గొప్ప సంపదలున్నా సద్గుణాలే అంతటా పూజింపబడుతాయి. కృశించి ఉన్నా, నిష్కళంకుడైన విదియనాటి చంద్రుడే పూజింపబడుతాడు గానీ, గొప్ప వెలుగున్నా, మచ్చగల పూర్ణ చంద్రుడు పూజింపబడడు.

**పరైరుక్తగుణో యస్తు నిర్గుణోఽపిగుణీభవేత్**
**ఇంద్రో పిలఘుతాంయాతిస్వయంప్రఖ్యాపితైర్గుణైః.** 8

ఇతరులు ఒకనిని – "వీడు మంచి గుణములున్నవాడు" అంటే, వాడు నిర్గుణుడైనా గుణవంతుడే అవుతాడు. ఎవడు తన గుణాలను తానే పొగడుకుంటాడో వాడు ఇంద్రునిలా చుల్కనైపోతాడు.

**వివేకినమనుప్రాప్తా గుణా యాంతి మనోజ్ఞతాం**
**సుతరాం రత్నమాభాతి చామీకరనియోజితమ్.** 9

గుణాలు వివేకిని చేరి, మరింత మనోహరాలౌతాయి. బంగారంలో పొదగబడి రత్నం మరింత శోభిస్తుంది కదా.

**గుణైః సర్వజ్ఞతుల్యోఽపిసీదత్యేకోనిరాశ్రయః**
**అనర్ఘ్యమపి మాణిక్యం హేమాశ్రయమపేక్షతే.** 10

గుణాలచేత శివునితో సమానుడైనా, ఆశ్రయం లేనివాడు దుఃఖితుడౌతాడు. ఎంతో విలువగల మాణిక్యం కూడా బంగారంలో పొదగబడితేనే గానీ శోభించదు కదా.

**అతిక్లేశేన యద్ద్రవ్యమతిలోభేన యత్సుఖం**
**శత్రూణాం ప్రణిపాతేన తే హ్యర్థా మా భవంతు మే.** 11

శక్తికి మించిన కష్టంతో వచ్చే ధనం, లోభం వల్ల కలిగే సుఖం, శత్రువు ముందు సాగిలపడి తెచ్చుకొనే సంపదలు నాకు లభించకుండుగాక!

**కిం తయా క్రియతే లక్ష్మ్యా యా వధూరివ కేవలా**
**యా తు వేశ్యేవ సామాన్యా పథికైరపి భుజ్యతే.** 12

ఇల్లాలివలె ఒకరిచేతనే అనుభవింపబడే భార్యలా, కేవలం ఒక్కరికే చెందే లక్ష్మి (సంపద) వల్ల ఏం ప్రయోజనం ? అది వేశ్యవలె బాటసారులందరూ కూడా అనుభవించేదిగా ఉంటేనే ప్రయోజనం

**ధనేషు జీవితవ్యేషు స్త్రీషు చాహారకర్మసు**
**అతృప్తాః ప్రాణినః సర్వే యాతా యాస్యంతి యాంతి చ.** 13

ధనమునందు, ఆయుర్ధాయమునందు, స్త్రీలయందు, తినుటయందు తృప్తిలేని ప్రాణులు వెళ్ళిపోయారు, వెడతారు. వెడుతున్నారు కూడా. (ఏ కాలంలోనైనా ప్రాణులకు పైవిషయాలలో తృప్తి ఉండదు)

**ప్రియవాక్యప్రదానేన సర్వే తుష్యంతి జంతవః**
**తస్మాత్తదేవ వక్తవ్యం వచనే కా దరిద్రతా?** 14

ఒక్క ప్రియమైనమాట మాట్లాడితే జీవులందరూ సంతోషిస్తారు. అందువల్ల అలాంటి మాటలే మాట్లాడాలి. మాటలకు దారిద్ర్యం ఏముంది ?

**క్షీయంతే సర్వదానాని యజ్ఞహోమబలిక్రియా**
**న క్షీయతే పాత్రదానమభయం సర్వదేహినామ్.** 15

చేసిన దానాలు, యజ్ఞాలు, హోమాలు అన్నీ నశించిపోతాయి గానీ – అర్హునికిచ్చిన దానం, అన్ని ప్రాణులకూ ఇచ్చిన అభయదానం మాత్రం నశింపవు.

**తృణం లఘు తృణాత్తూలం తూలాదపి చ యాచక**
**వాయునా కిం న నీతో ఒసౌమామయంయాచయిష్యతి.** 16

గడ్డిపరక తేలిక. దానికంటే దూది తేలిక. దూదికంటే యాచకుడు తేలిక. మరి ఇంత తేలికయైన యాచకుణ్ణి గాలి ఎందుకు ఎగురగొట్టి తీసుకుపోవటంలేదు. "ఈ యాచకుడు నన్ను కూడా యాచిస్తాడేమో" అనే భయంతో!

**వరం ప్రాణపరిత్యాగో మానభంగేన జీవనాత్**
**ప్రాణత్యాగే క్షణం దుఃఖం మానభంగే దినే దినే.** 17

గౌరవాన్ని పోగొట్టుకొని జీవించటం కంటే, ప్రాణాన్ని విడవటం మంచిది. ప్రాణ త్యాగంవల్ల కలిగే దుఃఖం క్షణికం. గౌరవం పోగొట్టుకుంటే ప్రతిదినమూ దుఃఖమే.

**సంసారవిషవృక్షస్య ద్వే ఫలేఽమృతోపమే**
**సుభాషితం చ సుస్వాదు సంగతిః సజ్జనే జనే.** 18

సుభాషిత మాధుర్యాన్ని ఆస్వాదించటం, జనులలో సజ్జన సాంగత్యం అనేవి రెండూ సంసారమనే విషవృక్షానికి రెండే రెండు ఫలాలు అమృతంతో సమానమైనవి.

**జన్మ జన్మ యదభ్యస్తం దానమధ్యయనం తపః**
**తేనైవాభ్యాసయోగేన దేహీ చాఽభ్యస్యతే పునః.** 19

దేహి - ప్రతి జన్మలోను ఏ దానం, ఏ విద్య, ఏ తపస్సు అభ్యాసం చేశాడో - వాటినే, అనంతర జన్మలో కూడా యోగసాధనతో మళ్ళీ అభ్యసిస్తాడు.

**పుస్తకస్థా తు యా విద్యా పరహస్తగతం ధనం**
**కార్యకాలే సముత్పన్నే న సా విద్యా న తద్ధనమ్.** 20

పుస్తకంలో ఉన్న విద్య, ఇతరుల చేతిలో ఉన్న డబ్బు అవసరానికి పనికి రాకపోతే, అది విద్యా, అది ధనమూ కాదు.

## పదిహేడవ అధ్యాయము

**పుస్తకప్రత్యయాధీతం నాధీతం గురుసన్నిధౌ**
**సభామధ్యే న శోభంతే జారగర్భా ఇవ స్త్రియః.** 1

ఒకడు ప్రత్యక్షంగా గురుసన్నిధిలో చదువకుండా, పుస్తకాల్లో చూసి విద్యను నేర్చాడు. ఇలాంటి పుస్తక విద్య నేర్చినవారు వ్యభిచారంతో గర్భవతులైన స్త్రీలవలె సభలలో రాణించరు.

**కృతే ప్రతికృతం కుర్యాద్ధింసనే ప్రతిహింసనం**
**తత్ర దోషో న పతతి దుష్టే దుష్టం సమాచరేత్.** 2

ఉపకారం చేసినవారికి ప్రత్యుపకారం చేయాలి. హింసించేవారిని హింసించాలి. దుష్టుని యందు దుష్టత్వమే చూపటంలో దోషం లేదు.

**యద్దూరం యద్దురారాధ్యం యచ్చ దూరే వ్యవస్థితం**
**తత్సర్వం తపసా సాధ్యం తపో హి దురతిక్రమమ్.** 3

ఏది దూరమో, ఏది ఆరాధించటానికి కష్టసాధ్యమో, ఏది అందరానిదిగా ఉందో అవన్నీ తపస్సుచే సాధ్యమౌతాయి. తపోశక్తి అతిక్రమింపరానిది.

**లోభశ్చేదగుణేన కిం పిశునతా యద్యస్తి కిం పాతకైః**
**సత్యం చేత్తపసా చ కిం శుచి మనో యద్యస్తి తీర్థేన కిం**
**సౌజన్యం యది కిం గుణైః సుమహిమా యద్యస్తి కిం మండనైః**
**సద్విద్యా యది కిం ధనైరపయశో యద్యస్తి కిం మృత్యునా.** 4

లోభగుణం ఉంటే వేరే దుర్గుణం ఎందుకు ? చాడీలు చెప్పే లక్షణం ఉంటే వేరే పాపాలెందుకు ? సత్యవ్రతం ఉంటే తపస్సు చేయటమెందుకు ? మనస్సు శుచిగా ఉంటే తీర్థాలతో పనేమిటి ? సుజనత్వం ఉంటే వేరే గుణాలు దేనికి ? కీర్తి ఉంటే అలంకారాలతో ఏమి ప్రయోజనం ? చక్కని విద్య ఉంటే డబ్బుతో పని ఏమిటి ? అపకీర్తి వస్తే, ఇక మృత్యువు ఎందుకు ?

**పితా రత్నాకరో యస్య లక్ష్మీర్యస్య సహోదరా**
**శంఖో భిక్షాటనం కుర్యాన్న దత్తముపతిష్ఠతే.** 5

శంఖానికి తండ్రి - సముద్రుడు. సోదరి లక్ష్మీదేవి. అయినా భిక్షాటనకే వినియోగపడుతోంది. అది ఏ దానమూ చేయలేదు కనుక ఆ స్థితి వచ్చింది.

**అశక్తస్తు భవేత్సాధుర్బ్రహ్మచారీ వా నిర్ధనః**
**వ్యాధితో దేవభక్తశ్చ వృద్ధా నారీ పతివ్రతా.** 6

శక్తిలేనివాడు సాధుజనుడౌతాడు ! ధనం లేనివాడు బ్రహ్మచారి అవుతాడు ! రోగపీడితుడు దైవభక్తుడౌతాడు ! వృద్ధ స్త్రీ పతివ్రత అవుతుంది !

**నాన్నోదకసమం దానం న తిథిర్ద్వాదశీ సమా**
**న గాయత్ర్యాః పరో మంత్రో న మాతుర్దైవతం పరమ్.** 7

అన్నోదకాలు ఇవ్వటాన్ని మించిన గొప్ప దానం లేదు. ద్వాదశిని మించిన తిథిలేదు. గాయత్రిని మించిన మంత్రం లేదు. తల్లిని మించిన దైవం లేదు.

**తక్షకస్య విషం దంతే మక్షికాయాస్తు మస్తకే**
**వృశ్చికస్య విషం పుచ్ఛే సర్వాంగే దుర్జనే విషమ్.** 8

సర్పానికి విషం కోరలలో ఉంటుంది. ఈగకు తలలో ఉంటుంది. తేలుకు తోకలో ఉంటుంది. దుష్టునికి మాత్రం సర్వాంగాలలోనూ విషం ఉంటుంది.

**పత్యురాజ్ఞాం వినా నారీ హ్యుపోష్య వ్రతచారిణీ**
**ఆయుష్యం హరతే భర్తుః సా నారీ నరకం వ్రజేత్.** 9

భర్త అనుమతి లేకుండా ఉపవాస వ్రతం చేసే స్త్రీ తన భర్త ఆయుర్దాయాన్ని హరిస్తుంది. తాను నరకాన్ని పొందుతుంది.

**న దానైః శుధ్యతే నారీ నోపవాసశతైరపి**
**న తీర్థసేవయా తద్వద్భర్తుః పదోదకైర్యథా.** 10

భర్తయొక్క పాదోదకంతోనే స్త్రీ పరిశుద్ధరాలౌతుందిగానీ, దానాలు చేయటంవల్లగానీ, ఎన్నో ఉపవాసాలవల్లగానీ, తీర్థాలను సేవించటం వల్లగానీ స్త్రీ పవిత్రురాలు కాదు.

**దానేన పాణిర్న తు కంకణేన**
**స్నానేన శుద్ధిర్న తు చందనేన ।**
**మానేన తృప్తిర్న తు భోజనేన**
**జ్ఞానేన ముక్తిర్న తు ముండనేన.** 11

చేయి దానం చేయటంతో శోభిస్తుంది గానీ, కంకణం ధరించటం వల్ల కాదు. శరీరం స్నానంతోనే శుద్ధి ఔతుంది గానీ, కేవలం మంచిగంధం పూసుకోవటం వల్ల కాదు. గౌరవాభిమానాలతో తృప్తి కలుగుతుంది గానీ భోజనంతో కాదు. జ్ఞానంతోనే ముక్తి లభిస్తుంది గానీ, తలవెంట్రుకలు గొరిగించుకొన్నంత మాత్రాన రాదు.

**నాపితస్య గృహే క్షౌరం పాషాణే గంధలేపనం**
**ఆత్మరూపం జలే పశ్యన్ శక్రస్యాపి శ్రియం హరేత్.** 12

మంగలివాని ఇంటిలో క్షౌరం చేయించుకోవటం, రాతికి గంధం పూయటం, తన ప్రతిబింబాన్ని నీటిలో చూసుకోవటం ఇంద్రుని సంపదలనైనా హరిస్తాయి.

**సద్యః ప్రజ్ఞాహరా తుండీ సద్యః ప్రజ్ఞాకరీ వచా**
**సద్యః శక్తిహరా నారీ సద్యః శక్తికరం పయః.** 13

దొండకాయ (తుండికేరి) వెంటనే బుద్ధిని హరిస్తుంది. సరస్వతీ పత్రం వెంటనే ప్రజ్ఞను పెంచుతుంది. స్త్రీ వెంటనే శక్తిని హరిస్తుంది. పాలు వెంటనే శక్తినిస్తాయి.

**పరోపకరణం యేషాం జాగర్తి హృదయే సతాం**
**నశ్యంతి విపదస్తేషాం సంపదః స్యుః పదే పదే.** 14

సజ్జనుల హృదయంలో పరోపకార బుద్ధి జాగృతమై ఉంటుంది. అందువల్ల వారి ఆపదలు నశిస్తాయి. అడుగడుగునా సంపదలు కలుగుతాయి.

**యది రామా యది చ రమా**
**యది తనయో వినయగుణోపేతః**
**తనయే తనయోత్పత్తిః**
**సురవరనగరే కిమాధిక్యమ్.** 15

అందమైన భార్య ఉంటే, కావలసినంత సంపద ఉంటే, కొడుకు బుద్ధిమంతుడైతే, వానికి కొడుకు పుడితే – అంతకంటే స్వర్గంలో మాత్రం ఏమి ఎక్కువ ఉంటుంది ?

**ఆహారనిద్రాభయమైథునాని**
**సమాని చైతాని నృణాం పశూనాం**
**జ్ఞానం నరాణామధికో విశేషో**
**జ్ఞానేన హీనాః పశుభిః సమానాః.** 16

తిండి తినటం, నిద్రపోవటం, భయపడటం, సంతానాన్ని కనటం – అనేవి మానవులకు, పశువులకు సమానమే. మానవులకు మాత్రం జ్ఞానం విశేషంగా ఉంది. జ్ఞానం లేనివారు పశువులతో సమానులు.

**దానార్థినో మధుకరా యది కర్ణతాలైర్దూరీకృతాః**
**దూరీకృతాః కరివరేణ మదాంధబుద్ధ్యా**
**తస్యైవ గండయుగ్మమండనహానిరేషా**
**భృంగాః పునర్వికచపద్మవనే వసంతి.** 17

తన చెక్కిళ్ళపై ఉన్న మదాన్ని కోరి వచ్చి వ్రాలిన తుమ్మెదలను ఏనుగు తన చెవులతో దూరంగా విసరి కొట్టింది. దానివల్ల ఏనుగుయొక్క గండశోభ నశించిందేగానీ తుమ్మెదలు మాత్రం విరిసిన పద్మవనంలో నివసిస్తున్నాయి.

**రాజా వేశ్యా యమశ్చాఽగ్నిస్తస్కరో బాలయాచకౌ**
**పరదుఃఖం న జానంతి అష్టమో గ్రామకంటకః.** 18

రాజు, వేశ్య, యముడు, అగ్ని, దొంగ, బాలుడు, యాచకుడు, గ్రామ పీడకుడు పరుల దుఃఖాన్ని తెలుసుకోరు.

**అధః పశ్యసి కిం బాలే పతితం తవ కిం భువి**
**రే రే మూర్ఖ న జానాసి గతం తారుణ్యమౌక్తికమ్.** 19

ఒక అల్లరి బాలుడు – వంగి నడుస్తున్న ఒక ముసలి అవ్వను చూసి, హేళనగా "ఓ బాలికా ! క్రిందకు చూస్తూ నడుస్తున్నావేమిటి ? నీ వస్తువేదైనా నేలమీద పడి పోయిందా" అని అడిగాడు. అప్పుడామె వానితో – "ఓరి మూర్ఖుడా ! నా యౌవనమనే ముత్యం పోయిందిరా! నువ్వెరుగుదువా ?" అంది.

**వ్యాలాశ్రయాఽపి విఫలాపి సకంటకాఽపి**
**వక్రాఽపి పంకిలభవాపి దురాసదాఽపి**
**గంధేన బంధురసి కేతకి సర్వజంతో**
**రేకో గుణః ఖలు నిహంతి సమస్తదోషాన్.** 20

ఓ మొగలీ నువ్వు పాములకు ఆశ్రయమైనదానివైనా, ఫలాలను ఇవ్వని దానివైనా, నీకు ముళ్ళున్నా, నువ్వు ఎగుడుదిగుడుగా ఉన్నా, బురదలో ఉన్నా, తేలికగా అందరానిదానివైనా కేవలం నీ సువాసన వల్ల అందరికీ బంధువువు అవుతున్నావు. ఒక్క సద్గుణం సమస్త దోషాలనూ పోగొడుతుంది కదా !

❖ ❖ ❖